తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ | సోమవారం 15-04-2024 | పేజీల్-12

# ముస్లిం మైనార్టీల్లో మార్పు

## కాంగ్రెస్‌కు అనుకూలంగా నిర్ణయాలు
## మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో బహిర్గతం

హైదరాబాద్,ఏప్రిల్14: ఆయా రాం గయా రాంల వ్యవహారాలను పక్కనపెడితే తెలంగాణలో మరో కీలక పరిణామం చోటుచేసుకుంటోంది. అదే ముస్లింల వైఖరిలో వస్తున్న మార్పు. రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి ముస్లింలు కేసీఆర్‌కు అండగా ఉంటూ వచ్చారు. మజ్లిస్ అధినేత అసదుద్దీన్ ఒవైసీకి ప్రగతి భవన్ తలుపులు ఎల్లవేళలా తెరిచే ఉండేవి. అయితే ఇప్పుడు ముస్లింల వైఖరిలో మార్పు కొట్టొచ్చినట్టు కనిపిస్తోంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఇది స్పష్టంగా కనిపించింది. ఇందుకు ప్రధాన కారణం

మిగతా 2లో..



# వరంగల్ లోక్‌సభలో రసవత్తర పోటీ

## రంగంలో ముగ్గురూ బిఆర్ఎస్ పాతకాపులే

## కాంగ్రెస్, బిజెపిలలో బిఆర్ఎస్ జంపింగ్‌లు

## పూర్తిగా చీలనున్న బిఆర్ఎస్ ఓట్ బ్యాంక్

వరంగల్,ఏప్రిల్14: ప్రస్తుతం హనుమకొండ జిల్లా పరిషత్తు చైర్మన్‌గా ఆయన కొనసాగుతున్నారు. 2001 నుంచి తెలంగాణ ఉద్యమకారుడిగా, పార్టీకి విధేయుడిగా, అధినేతతో కలిసి పనిచేస్తున్న సుధీర్‌కుమార్ సరైన అభ్యర్థిగా ఉమ్మడి వరంగల్ జిల్లా పార్టీ ముఖ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ మేరకు అందరితో చర్చించి వారి సలహాలు, సూచనల మేరకు అధినేత కేసీఆర్ సుధీర్‌కుమార్ అభ్యర్థిత్వాన్ని ప్రకటించారు. అంతకుముందు వరంగల్ లోక్‌సభ పరిధిలోని పార్టీ ఎమ్మెల్సీలు, మాజీ ఎమ్మెల్యేలు, పార్టీ ముఖ్యనేతలతో కేసీఆర్ ప్రత్యేకంగా భేటీ అయ్యారు. వరంగల్ లోక్‌సభ నియోజకవర్గ అభ్యర్థి కోసం బీఆర్ఎస్ అన్వేషణ సాగిస్తోంది. కాంగ్రెస్, బీజేపీలక దీటుగా నిలబడే బలమైన అభ్యర్థి కావాలంటూ అధిష్ఠానం ఆశావహుల జాబితాను వడపోసింది. బీఆర్ఎస్ అభ్యర్థిగా తొలుత కడియం కావ్య పేరును అధిష్ఠానం ఖరారు చేసినా.. అనూహ్యంగా ఆమె బీఆర్ఎ కు రాజీనామా చేసి కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో దిగటంతో గులాబీ శ్రేణులు జీర్ణించుకోలేకపోతున్నాయి. దీంతో వరంగల్ ఓటర్లలో గట్టి పట్టున్న నేతను బరిలో దించాలని ఆ పార్టీ సుధీర్ వైపు మొగ్గు చూపింది. ఇప్పుడు ముగ్గురూ బిఆర్ఎస్ మూలాలున్న అబ్యర్థులు కావడంతో బిఆర్ఎస్ ఓట్లు చీలుతాయన్న బెంగ ఉంది. అలాగే పార్టీని అంటిపెట్టుకుని ఉన్నవవారికి టిక్కెట్ ఇవ్వలేదని కాంగ్రెస్, బిజెపిల్లో చర్చ నడుస్తోంది. తమకు అన్యాయం చేసి ఇతర మిగతా 2లో..

వరంగల్ లోక్‌సభకు ఎవరెవరు పోటీ చేస్తారన్న స్పష్టత వచ్చింది. వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ స్థానం నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా డాక్టర్ మారేపల్లి సుధీర్‌కుమార్‌ను పార్టీ అధినేత కేసీఆర్ ప్రకటించారు. మొత్తంగా మూడు పార్టీలు తమ అభ్యర్థులను ప్రకటించాయి. అయితే పోటీ చేస్తున్న ముగ్గురూ బిఆర్ఎస్‌కు చ ఎందిన వారే కావడం గమనార్హం. కడియం కావ్య తొలుత బిఆర్ఎస్ అభ్యర్థిగా ఎంపికయ్యారు. ఆమె పార్టీని వీడడంతో వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యా ఆరూరు రమేశ్‌ను ఎంపిక చేయాలని బిఆర్ఎస్ భావించింది. ఆయన కూడా బిఆర్ఎస్‌ను వీడి బిజెపి టిక్కెట్‌తో బరిలోకి దిగారు. ఈ క్రమంలో హనుమకొండ జిల్లా వాసి, మాదిగ సామాజిక వర్గానికి చెందిన డాక్టర్ సుధీర్‌కుమార్‌ను కెసిఆర్ ఎంపిక చేశారు.

# రాష్ట్రవ్యాప్తంగా అత్యధిక ఉష్ణోగ్రతలు

## పెరుగుతున్న విద్యుత్తు వినియోగం

**వేసవిలో భానుడి వేడి మాత్రమే కాదు.. దాంతోపాటు విద్యుత్తు వినియోగం కూడా పెరుగుతుంది. వేసవి తాపం నుంచి ఉపశమనం కోసం వినియోగించే ఎయిర్ కండిషనర్(%ూజ%)లు మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో రావడంతో ఈ డిమాండ్ నానాటికీ పెరుగుతూ పోతోంది. ఈ ఏడాది ఫిబ్రవరి నుంచే దక్షిణాది రాష్ట్రాల్లో ఎండ వేడి పెరిగిపోగా.. ఈ సీజన్లో సాధారణం కంటే అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతాయని భారత వాతావరణ శాఖ (%Xవీణ%) సైతం హెచ్చరించింది. ఈ పరిస్థితుల్లో ఏప్రిల్, మే, జూన్ నెలల్లో విద్యుత్ డిమాండ్ కూడా ఆ మేరకు పెరుగుతుందని కేంద్ర ప్రభుత్వం అంచనా వేస్తోంది. ఆ డిమాండ్‌ను ఎదుర్కొనేందుకు చర్యలు చేపట్టింది. ఆ క్రమంలో కేంద్ర ప్రభుత్వం 'విద్యుత్ చట్టం %-% 2003'లోని సెక్షన్ 11ను ప్రయోగించింది.**

ప్రత్యేక %–% అత్యవసర పరిస్థితుల్లో విద్యుత్తును ఉత్పత్తి చేసే సంస్థలను నియంత్రించే అధికారాన్ని ఈ సెక్షన్ కేంద్ర ప్రభుత్వానికి కట్టబెడుతోంది. ఆ మేరకు ఏ విద్యుత్తు సంస్థ తమ గరిష్ట సామర్థ్యానికి లోబడి ఎంత మెంత్తంలో విద్యుత్తు ఉత్పత్తి చేయాలన్నది కేంద్ర ప్రభుత్వం నిర్ణయిస్తుంది. ఇప్పుడు దేశంలో పెరిగిన విద్యుత్ డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకుని కేంద్రం సెక్షన్ 11ను ప్రయోగిస్తోంది. పెరిగిన విద్యుత్ డిమాండ్‌ను తీర్చడం కోసం గ్యాస్ ఆధారిత విద్యుత్ ప్లాంట్‌ల నుంచి విద్యుత్తు ఉత్పత్తి చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు విద్యుత్ చట్టం 2003లోని సెక్షన్ 11 ప్రకారం అన్ని గ్యాస్ ఆధారిత పవర్ ప్లాంట్లకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ప్రస్తుతం దేశంలో మిగతా 2లో..



# వరంగల్ లోక్‌సభలో రసవత్తర పోటీ

మొదటిపేజీ తరువాయి..

పార్టీల అభ్యర్థలను తెచ్చుకున్నారన్న విమర్శలు కూడా రెండు పార్టీల్లో ఉన్నాయి. ఈ క్రమంలో కడియం కావ్య గెలుపు కోసం కాంగ్రెస్ శ్రేణులు ఏమాత్రం కృషి చేస్తాయన్నది చూడాలి. అలాగే ఆరూరికి కూడా బిజెపి శ్రేణులు సహకరిస్తాయా అన్న చర్చ కూడా సాగుతోంది. వరంగల్ రాజకీయాలు చూస్తే అవుననే అనిపిస్తున్నాయి. కడియం శ్రీహరి కూతురు కడియం కావ్యకు వరంగల్ పార్లమెంట్ టికెట్ ఇవ్వడాన్ని ఆ పార్టీ శ్రేణులు, ఆశావహులు ఇప్పటికీ జీర్ణించుకోలేక పోతున్నారు. కడియం శ్రీహరి తన కూతురు విజయం కోసం విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. కాంగ్రెస్ నేతలు శ్రేణులు కావ్య బరిలో ఉండడాన్ని అంగీకరించడం లేదు. కడియం శ్రీహరి ఆయన కూతురు కాంగ్రెస్ లో చేరడంతో పాటు టికెట్ కేటాయించడంపై ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ లో అసంతృప్తి కొనసాగుతూనే ఉంది. జిల్లాలోని కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, ముఖ్య నేతలు కడియం శ్రీహరిని మనస్ఫూర్తి గా అంగీకరించడంలేదన్న విమర్శలు ఉన్నాయి. కడియం కావ్య విజయం కోసం కృషి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, అధిష్టాన పెద్దలు చెబుతున్నారు. పార్టీ నిర్ణయానికి కట్టుబడి ఉండాని, విజయం సాధిస్తేనే మనుగడ ఉంటుందని హెచ్చరిస్తున్నారు. అలాగే బిజెపి కూడా ఇలాంటి సందేశాన్నే పంపుతోంది.

ఇకపోతే కడియం కావ్య అభ్యర్థిత్వం ఖరారైన నాటి నుండి ఆశావాహులు పార్టీ కార్యకలాపాలకు దూరంగా ఉంటున్నారన్న విమర్శలు కూడా ఉన్నాయి. వరంగల్ పార్లమెంటు టికెట్ కోసం పదుల సంఖ్యలో పోటీ పడ్డ ప్రధానంగా ఐదుగురు పేర్లు వినిపించాయి. ఎప్పుడైతే కడియం కావ్యకు టికెట్ ఖరారు కావడంతో ఆశావాహులంతా ఒక్కసారి అసంతృప్తి గురై పార్టీకి దూరంగా ఉంటున్నారు. పార్టీ కోసం పనిచేసిన వారిని కాదని రెండు రోజుల ముందు వచ్చిన వారికి టిక్కెట్ ఇవ్వడం ఏమిటని ముఖ్య నేతల వద్ద ఆవేదనను వెళ్లగక్కారు. మరోవైపు కడియం శ్రీహరి తన కూతుర్ని వెంటవేసుకొని మండల, నియోజకవర్గ కార్యకర్తల సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఈ సమావేశాల్లో కార్యకర్తల, ద్వితీయ శ్రేణి నేతల అసంతృప్తి బయట పడుతూనే ఉంది. జిల్లాలోని ప్రజా ప్రతినిధులు, ముఖ్య నేతలు కడియం చేరికపై అసంతృప్తితో ఉన్నా అధిష్టానం నిర్ణయం కావడంతో తప్పని పరిస్థితిలో కలసి నడుస్తున్నారు. అంతేకాకుండా బీజేపీ, బీఆర్ఎస్ లకు కడియం శ్రీహరి టార్గెట్ గా మారారు. ఎందుకంటే బిజెపి నుండి పోటీ చేస్తున్న అభ్యర్థి ఆరూరి రమేష్ కడియం శ్రీహరి వల్లనే నాకు బిఆర్ఎస్ లో అన్యాయం జరిగిందని కోపంతో ఉన్నారు. మరోవైపు బీఆర్ఎస్ కు మోసం చేసి కడియం పార్టీ నుండి వెళ్లిపోయారని బీఆర్ఎస్ సైతం కడియంను టార్గెట్ చేసింది. రెండు పార్టీలకు కడియం ఓటమి లక్ష్యంగా మారింది. ఈ క్రమంలో రానున్న ఎన్నికల్లో ఈ మూడు పార్టీల్లో ఎవరు ఎవరిని వెన్నుపోటు పొడుస్తారన్న చర్చ సాగుతోంది.

## ముస్లిం మైనార్టీల్లో మార్పు

మొదటిపేజీ తరువాయి..

బీజేపీని వ్యతిరేకించడమే. కర్ణాటకలోని ముస్లింలు అంతా ఏకతాటిపైకి వచ్చాక కాంగ్రెస్ పార్టీ వైపు నిలబడ్డారు. ఫలితంగా జేడీఎస్‌కు పరాభవం ఎదురైంది. మిగతా రాష్ట్రాలలో మాదిరి కర్ణాటకలో కూడా ముస్లింల ఓట్ల ఆధారంగా పోటీ చేయాలనుకున్న మజ్లిస్ అధినేత ఒవైసీని కర్ణాటకలోని ముస్లిం మత పెద్దలు ప్రతిఘటించారు. ముస్లిం ఓట్లను చీల్చి బీజేపీకి లబ్ధి చేకూర్చే ప్రయత్నాలను సహించబోమని తేల్చి చెప్పారు. దీంతో కర్ణాటక ఎన్నికల్లో మజ్లిస్ పార్టీ పోటీ చేయకుండా ఉండిపోవాల్సి వచ్చింది. ఈ పరిణామాలను గమనించిన తెలంగాణలోని ముస్లింలు కూడా జాతీయ స్థాయిలోగానీ, రాష్ట్ర స్థాయిలోగానీ కాంగ్రెస్‌కు అండగా నిలవాలన్న అభిప్రాయానికి వచ్చినట్టు వివిధ పరిశీలనల్లో వెల్లడైంది. దీనికితోడు బీజేపీతో భారతరాష్ట్ర సమితి లోపాయికారీ అవగాహన కుదుర్చుకుందన్న అభిప్రాయం బలపడుతుండటం తో ముస్లిం మైనారిటీలు కాంగ్రెస్‌కు అనుకూల నిర్ణయం తీసుకున్నారు. ముస్లిం మైనారిటీల్లో వస్తున్న ఈ మార్పును బీఆర్ఎస్ ముఖ్య నాయకులు కూడా గమనిస్తున్నారు. తమ సర్వేలలో కూడా ఈ విషయం స్పష్టమవుతోందని వారు అంగీకరిస్తున్నారు. భారతీయ జనతా పార్టీతో లోపాయికారీ ఒప్పందం కుదిరిందన్న ప్రచారం తమ కొంప ముంచచిందని ఆందోళన చెందుతున్నారు. ముస్లింలలో వస్తున్న ఈ మార్పు అక్కడితో ఆగకుండా క్రైస్తవులకు కూడా విస్తరిస్తుందని బీఆర్ఎస్ ముఖ్యులు భయపడుతున్నారు. 2014, 2018 ఎన్నికల్లో తమకు అండగా ఉన్న ఈ రెండు వర్గాలూ దూరం కావడం వల్లనే అధికారం కోల్పోయామని అంగీకరించారు. ఈ పరిణామాలన్నీ కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా మారుతున్నాయి.

ప్రస్తుతానికి ఊపు మీద ఉన్న కాంగ్రెస్ పార్టీని అదను చూసి దెబ్బకొట్టాలని ముఖ్యమంత్రి కేసీఆర్ కొన్ని అస్త్రాలను సిద్ధం చేసుకున్నారు. క్షేత్రస్థాయిలో ప్రజల్లో వస్తున్న మార్పును గమనిస్తున్న అధికార పార్టీ ఎమ్మెల్యేలు మాత్రం భరోసాగా ఉన్నారు. గ్రామాల్లో తమ పార్టీ బలంగా ఉందని ఇప్పటిదాకా భావించామని, ఇప్పుడు తాము చేయించుకుంటున్న సర్వేలలో ఆ పరిస్థితి లేదని, గ్రామాలలో కూడా వ్యతిరేకత పెరుగుతున్నట్టు స్పష్టమవుతోందని బిఆర్ఎస్ నేతలు చెబుతున్నారు. కారణాలు ఏమైనా కేసీఆర్ పట్ల ప్రజల్లో వ్యతిరేకత నెలకొన్నదన్న మాట నిజం. రాజకీయ వాతావరణం అనుకూలంగా ఉన్నప్పటికీ రాష్ట్ర కాంగ్రెస్‌లో గొడవలు ఏర్పడకుండా కాంగ్రెస్ కూడా కఠినంగానే ఉంటోంది. సోనియాగాంధీ ప్రత్యేకంగా దృష్టి సారించడంతోపాటు రాహుల్ గాంధీ,ప్రియాంకా గాంధీలకు తగిన సూచనలు చేస్తున్నారు. తెలంగాణలో పరిస్థితులు కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా మారుతున్నందున అందరితో సమన్వయం చేసుకుంటూ ముందుకు తీసుకు వెళ్లగలిగితే పార్లమెంట్ ఎన్నికల్లోనూ విజయం సాధించగలమని భావిస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో విజయం తరవాత కాంగ్రెస్ పార్టీ మరింత పుంజుకొంటున్నది. ఈ నేపథ్యంలో ఢిల్లీ పెద్దల వ్యూహాలు ఏ విధంగా ఉండబోతున్నాయో చూడాలి. సీమాంధ్రులు, ముఖ్యంగా కమ్మ సామాజిక వర్గానికి చెందిన వారు మొన్నటి ఎన్నికల్లో బిఆర్ఎస్ వెంట నడిచారు. ఇప్పుడు ఫోన్ ట్యాపింగ్, భూ దందాలు బయటపడుతున్నాయి. ఈ క్రమంలో పలు స్థానాలలో గెలుపోటములను ప్రభావితం చేయగలరు. ఈ నేపథ్యంలో రానున్న ఎన్నికల్లో ఆ వర్గం ఏ వైఖరి తీసుకుంటుందన్నది ఆసక్తికరంగా మారింది. కమ్యూనిస్టులు కూడా కాంగ్రెస్ వెంటే ఉండడంతో విజయం సునాయాసం అవుతుందని కాంగ్రెస్ భావిస్తోంది. అయితే బిజెపి ఎలా ఢీకొంటారన్నదే ముఖ్యం.

## ప్రపంచ మేధావుల్లో అగ్రగణ్యుడు 'అంబేద్కర్'

–కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్

మౌలాలి, ఏప్రిల్ 14, (ప్రజాజ్యోతి): ప్రపంచ మేధావుల్లో అగ్రగణ్యుడు భారతరత్న డాక్టర్ బాబా సాహేబ్ అంబేద్కర్ అని మౌలాలి డివిజన్ కార్పొరేటర్ గున్నాల సునీత శేఖ ర్ యాదవ్ కొనియాడా రు. ఆదివారం డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 133వ జయంతిని పుర స్కరించుకుని మౌలాలి కస్తూరీబానగర్ చౌరస్తా లోని అంబేద్కర్ విగ్రహా నికి ఆమె పూలమాల వేసి ఘనంగా నివాళులర్పిం చారు. అనంతరం కార్పొ రేటర్ మాట్లాడుతూ... భారత దేశ రాజ్యాంగం రచించిన మేధావి డాక్టర్ బాబా సాహేబ్ అంబేద్కర్ అన్నారు. మన దేశంలో సమ సమాజం స్థాపన కోసం పరితపించి దేశ రాజకీయ, ప్రజాస్వామ్య, సాంఘిక వ్యవస్థలకు దిక్సూచి ఆయన రచించి న రాజ్యాంగమన్నారు. బీఆర్ అంబేద్కర్ ఆశ యాలను కొనసాగించా ల్సిన బాధ్యత మన అంద రి పైన ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మల్కాజిగిరి సీనియర్ నాయకుడు గున్నాల చంద్రశేఖర్ యాదవ్, మౌలాలి డివిజన్ అధ్య క్షుడు అనిపెద్ది సాయి బాబు, నాయకులు అనిల్ కుమార్, శివగౌడ్, నట రాజ్, అఖిల్, సాయి, శివ, రాము, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రవ్యాప్తంగా అత్యధిక ఉష్ణోగ్రతలు

మొదటిపేజీ తరువాయి..

గ్యాస్ ఆధారిత విద్యుత్తు ఉత్పత్తి కేంద్రాలు ఉపయోగంలో లేవు. డిమాండ్ పెరిగినప్పుడు మాత్రమే వీటి నుంచి విద్యుత్తు ఉత్పత్తి చేసి కొరత లేకుండా చూస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన సెక్షన్ 11 ఉత్తర్వులు 2024 మే 1 నుంచి జూన్ 30 వరకు విద్యుత్ ఉత్పత్తి, పంపిణీ అంశాల్లో అమల్లో ఉంటాయి. దిగుమతి చేసుకున్న బొగ్గు ఆధారిత విద్యుత్ ప్లాంట్లకు సమానంగా గ్యాస్ ఆధారిత విద్యుత్ ప్లాంట్ల నుంచి విద్యుత్తును ఉత్పత్తి చేయాలని నిర్ణయించింది. దిగుమతి చేసుకున్న బొగ్గు ఆధారిత విద్యుత్తు, గ్యాస్ ఆధారిత విద్యుత్తు రెండూ కూడా ఇతర విధానాల ద్వారా ఉత్పత్తయ్యే విద్యుత్తు కంటే ఖరీదు ఎక్కువ. కొరత ఏర్పడే పరిస్థితులు ఉన్నప్పుడు మాత్రమే ప్రభుత్వం ఈ రెండు రకాల విద్యుత్తును ఉత్పత్తి చేయించి వినియోగదారులకు అందుబాటులోకి తెస్తోంది. దేశీయ విద్యుత్తు అవసరాలు, ఉత్పత్తి సామర్థ్యాన్ని ఎప్పటికప్పుడు లెక్కలు వేసే గ్రిడ్–ఇండియా సంస్థ ఈ విషయంలో నోడల్ ఏజెన్సీగా వ్యవహరిస్తుంది. సెక్షన్ 11 ప్రకారం గ్యాస్ బేస్డ్ పవర్ ప్లాంట్లు ఎంత మేర విద్యుత్తు ఉత్పత్తి చేయాలన్నది గ్రిడ్–ఇండియా నిర్ణయిస్తుంది. ఆ సంస్థ నుంచి వచ్చే ఆదేశాల మేరకు గ్యాస్ ఆధారిత విద్యుత్ కేంద్రాలు విద్యుదుత్పత్తి చేయాల్సి ఉంటుంది. ఈ విద్యుత్ ప్లాంట్లలో ఉత్పత్తయిన విద్యుత్తును పంపిణీ లైసెన్సులతో పాటు పవర్ పర్చేజ్ అగ్రిమెంట్ (పీపీఏ)లు కుదుర్చుకున్న సంస్థలు తీసుకుంటాయి. అదనపు విద్యుత్తును విద్యుత్ మార్కెట్లో అందుబాటులో ఉంచుతారు. తద్వారా ఒప్పందాలు కుదుర్చుకోని సంస్థలు సైతం గ్యాస్ ఆధారిత విద్యుత్ కేంద్రాల నుంచి ఉత్పత్తయిన విద్యుత్తును వినియోగించుకోగల్గుతాయి. వేసవి విద్యుత్ డిమాండ్ దృష్ట్యా కేంద్ర ప్రభుత్వం చేపట్టిన చర్యలు అమలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం 'సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ' చైర్మన్ అధ్యక్షతన ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసింది. కేవలం గ్యాస్ ఆధారిత విద్యుత్ ప్లాంట్ల ద్వారా మాత్రమే కాకుండా ఇతర ప్రత్యామ్నాయ చర్యల ద్వారా కూడా విద్యుత్ డిమాండ్‌ను తీర్చాలని ప్రభుత్వం నిర్ణయించి, కొన్న చర్యలు చేపట్టింది. ఆ ప్రకారం వేసవిలో జరిగాల్సిన పవర్ ప్లాంట్ల మెయింటెన్సును వర్షాకాలానికి మార్చాలని, తద్వారా మెయింటెనెన్స్ సమయంలో నిలిచిపోయే విద్యుత్తు సమస్యను అధిగమించాలని నిర్ణయించింది. అలాగే ఇప్పటికే ఉన్న వివిధ రకాల విద్యుత్ ప్లాంట్లలో అదనపు సామర్థ్యాన్ని జోడించే పనులు వేగవంతం చేయడం ద్వారా కూడా అధిక డిమాండును అందుకోవచ్చని భావిస్తోంది. మరోవైపు థర్మల్ పవర్ ప్లాంట్లలో తలెత్తే పాక్షిక అంతరాయాలను తగ్గించడం ద్వారా నిరంతర సరఫరాకు వీలు కల్పిస్తోంది. క్యాప్టివ్ జనరేటింగ్ పవర్ స్టేషన్‌ల నుంచి మిగులు విద్యుత్‌ను ఉపయోగించాలని కేంద్రం నిర్ణయించింది. అలాగే పవర్ ఎక్స్‌చేంజ్‌లో మిగులు విద్యుత్తును అమ్మకానికి అందుబాటులో ఉంచడం ద్వారా అవసరమైన రాష్ట్రాలు, విద్యుత్ పంపిణీ సంస్థలు తమ అవసరాల మేరకు కొనుగోలు చేయడానికి వీలుంటుంది. మరోవైపు పూర్తి సామర్థ్యంతో ఉత్పత్తిని అందించడానికి దిగుమతి చేసుకున్న బొగ్గు ఆధారిత విద్యుత్ ప్లాంట్లపై సెక్షన్ 11 అమలు చేస్తోంది. జల విద్యుత్ ఉత్పత్తిని పీక్ అవర్స్‌కి మార్చడం, బొగ్గు లభ్యతను నిర్ధారించడానికి సంబంధిత సంస్థలతో ఎప్పటికప్పుడు చర్చలు జరపడం వంటివి కూడా కేంద్ర ప్రభుత్వం తీసుకున్న చర్యల్లో భాగమే. పెరుగుతున్న జనాభా, పెరుగుతున్న అవసరాలకు తగ్గట్టు ప్రతి ఏటా విద్యుత్ అవసరాలు పెరగడం సహజమే అయినప్పటికీ.. భారత్ ఆర్థిక వృద్ధి కూడా విద్యుత్ డిమాండ్‌ను ఒక్కసారిగా పెంచేసింది. దేశాభివృద్ధితో పాటు విద్యుత్ గృహోపకరణాల అమ్మకాలు, వినియోగం కూడా నానాటికీ పెరుగుతూ పోతోంది. వేసవి కాలంలో ఏసీలు, కూలర్లు, ఫ్యాన్ల వినియోగం పెరుగుతుంది. అందుకే కేంద్ర ప్రభుత్వం డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని విద్యుత్తు ఉత్పత్తికి ప్రణాళికలు సిద్ధం చేస్తోంది.



## గొప్ప మానవతావాది... డాక్టర్ బీఆర్ అంబేద్కర్

పోతుల వినోద్ యాదవ్

మౌలాలి, ఏప్రిల్ 14

(ప్రజాజ్యోతి) : రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గొప్ప మానవతా వాది అని కాంగ్రెస్ పార్టీ మౌలాలి





డివిజన్ అధ్యక్షుడు పోతుల వినోద్ యాదవ్ అన్నారు. ఆదివారం ఆయన, మాజీ కౌన్సిలర్, కాంగ్రెస్ సీనియర్ నేత పూలపల్లి రాము యాదవ్ తో కలిసి మౌలాలి డివిజన్ పరిధిలోని హనుమాన్ నగర్,భరత్ నగర్, మౌలాలి చౌరస్తాలలోని అంబేద్కర్ చిత్ర పటానికి, విగ్రహాలకి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పిం చారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ... నాడు దేశంలో బహుజనులు సామాజిక సమాన త్వాన్ని పొందేందుకు అంబేద్కర్ ఎంతో కృషి చేశారని తెలిపారు.భారత రాజ్యాంగాన్ని రచించి బహుజనులు సమాజం లో సముచిత స్థానాన్ని పొందేందుకు చేసిన సేవ లు అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు అలీజాన్ , ఫరూక్, ఎం. సత్యనారాయణ,మంద భాస్కర్,మొహముదా బేగం, షేక్ జాన్ బీ, భాగ్యరాణి,పాండురంగాచారి, ఉస్మాన్, షకీల్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం..

**బిఆర్ఎస్ యువజన విభాగం మండల అధ్యక్షులు కడల శ్రీశైలం.**

**బిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు పాండు ఆధ్వర్యంలో జయంతి ఉత్సవాలు.**

కొత్తూరు ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి)

అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని బిఆర్ఎస్ యువజన





విభాగం మండల అధ్యక్షులు కడల శ్రీశైలం అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆదివారం ఎస్బి పల్లి లో బిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు పాండు ఆధ్వర్యంలో జరిగిన జయంతి ఉత్సవాలలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎమ్మె నరసింహ, పిఎసిఎస్ డైరెక్టర్ ఎమ్మె అజయ్, అంబటి కృష్ణయ్య, జామకాయల కృష్ణయ్య, దండు తిరుపతి, ఐలేష్, రాజు, శివ, మహేందర్, కృష్ణయ్య, కోటి తదితరులు పాల్గొన్నారు.

# సచివాలయానికి బాబాసాహెబ్ అంబేద్కర్ పేరు పెట్టిన ఘనత కేసీఆర్‌దే

అచ్చంపేట నియోజకవర్గ పార్లమెంటు ఎన్నికల ఇంచార్జ్ ఎన్. నవీన్ కుమార్ రెడ్డి

నాగర్ కర్నూల్ ఎంపీ అభ్యర్థి ఆర్ ప్రవీణ్ కుమార్, మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజ్ తో కలిసి అంబేద్కర్ కు నివాళి

కొత్తూరు ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి)

తెలంగాణ రాష్ట్ర సచివాలయానికి బాబాసాహెబ్ అంబేద్కర్ పేరు పెట్టిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు దక్కుతుందని నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎన్నికల



అచ్చంపేట అసెంబ్లీ ఇంచార్జ్ ఎన్. నవీన్ కుమార్ రెడ్డి అన్నారు. అచ్చంపేటలో నాగర్ కర్నూల్ పార్లమెంట్ టిఆర్ఎస్ అభ్యర్థి ఆర్ ప్రవీణ్ కుమార్ అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజ్ తదితరులతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుక కార్యక్రమం ఘనంగా జరిగిందనీ నవీన్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా నవీన్ రెడ్డి మాట్లాడుతూ.. అంబేద్కర్ ఆశయాల ఆలోచనల మేరకు పది సంవత్సరాలు బీఆర్ఎస్ ప్రభుత్వం పనిచేసిందని, ప్రపంచంలోనే అతి పెద్దదైన 125 అడుగుల



బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేశామన్నారు. తాము ఏర్పాటు చేసింది విగ్రహం కాదు.. విప్లవం అనే మాటను మాజీ సీఎం కేసీఆర్ చెప్పారని, సచివాలయానికి బాబాసాహెబ్ అంబేద్కర్ పేరు పెట్టడం కేసిఆర్‌కే సాధ్యమైందని నవీన్ అన్నారు. బడుగు బలహీన, దళిత గిరిజన వర్గాల కోసం ఏ కార్యక్రమం ఏర్పాటు చేసినా అవన్నీ అంబేద్కర్ ఆలోచన నుంచి వచ్చినవేనని అన్నారు. కొలంబియా యూనివర్సిటీలో ఆయనకు ఇచ్చిన ఘనమైన నివాళి మనమందరం గుర్తు తెచ్చుకోవాలన్నారు. సమాజంలో సమానత్వం రావాలి అంటే రాజ్యాంగ స్ఫూర్తి కొనసాగించాల్సిన అవసరం ఉందన్నారు. రాజ్యాంగం ప్రమాదంలో పడకూడదు అంటే కొన్ని పార్టీల కుట్రలను ప్రజలు అర్థం చేసుకోవాలని, ప్రజలంతా కలిసి అంబేద్కర్ ఆలోచనల కోసం ఆయన ఆశయాల కోసం కలిసి పని చేయాల్సిన అవసరం ఉందని నవీన్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

# ప్రపంచ మేధావి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్

ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా మాజీ ఉపాధ్యక్షులు రాయిని శ్యామ్ రాజ్

కందవాడ గ్రామంలో ఘనంగా అంబేద్కర్ 133 వ జయంతి వేడుకలు

**చేవెళ్ల ఏప్రిల్ 14(ప్రజా జ్యోతి):**

ప్రపంచ మేధావి భారత రత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా మాజీ ఉపాధ్యక్షులు రాయిని శ్యామ్ రాజ్ అన్నారు. ఆదివారం కందవాడ గ్రామంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకలు గ్రామ ప్రజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్యామ్ రాజ్ మాట్లాడుతూ..భారత రాజ్యాంగ శిల్పి విద్యావేత్త మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రి దళిత బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన మహానేత అంబేద్కర్ అని అన్నారు. అంటరానితనం వివక్షతపై అలుపెరుగని పోరాటం చేసిన మహనీయుడు భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి అన్నారు.ఈ కార్యక్రమంలో సాయి రెడ్డి, మల్లారెడ్డి, మాజీ ఎంపిటిసి రవీందర్, గౌండ్ల కృష్ణ గౌడ్, గిరిగల్ల మాణిక్యం, రాయిని పెంటయ్య, కురువ మల్లేష్, మోసిన్ ఖాన్, మాణిక్యం, శేఖర్ , రంగా, కన్నా , సంజీవ, అరుణ్ కుమార్, నర్సింలు, మధు కుమార్, అంబేద్కర్ సంఘం నాయకులు గ్రామ పెద్దలు గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.



# అంబేడ్కర్ జీవితం మనందరికీ స్ఫూర్తిదాయకం

## కాంగ్రెస్ నాయకులు కాట శ్రీనివాస్ గౌడ్

**ప్రజాజ్యోతి/పటాన్ చెరు**

రాజ్యాంగ నిర్మాతభారతరత్న, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా పటాన్ చెరు మండలం ముత్తంగి గ్రామంలోని అంబేద్కర్ గారి విగ్రహానికి పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్ పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ బాబాసాహెబ్ అంబేద్కర్ 133వ జయంతి శుభాకాంక్షలు తెలుపుతూ భారతదేశ నిర్మాత,భారత సమాజాన్ని



సమూలంగా ప్రజాస్వామికరించిన ఏకైక గొప్ప సాంఘిక విప్లవకారుడు,విద్యావేత్త, మేధావి,మన దేశ రాజ్యాంగ రూపకర్త,బహుముఖ ప్రజ్ఞాశాలి డాక్టర్.బి.ఆర్.అంబేద్కర్ సేవలను స్మరించుకోవాలన్నారు. బడుగు, బలహీన వర్గాలు, మహిళల సాధికారతకు పాటుపడిన మహనీయుడు అంబేడ్కర్ అని కొనియాడారు. దేశ భవిష్యత్తును ముందుగానే ఊహించి దార్శనికతతో రాజ్యాంగాన్ని రూపొందించిన అంబేద్కర్ భావితరాలకు స్ఫూర్తిగా నిలిచారని అన్నారు. ప్రజల హక్కుల కోసం పోరాడి ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిన అంబేడ్కర్ ఆశయ సాధనకు అందరూ కట్టుబడి ఉండాలని, ఆయన రూపొందించిన రాజ్యాంగమే తెలంగాణ రాష్ట్రానికి జీవం పోసిందని గుర్తు చేసుకున్నారు. ఆయన స్ఫూర్తితోనే ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీలు, వెనుకబడిన వర్గాల అభ్యున్న తికి పాటు పడుతుందని అన్నారు. దళితుల అభ్యున్నతిలో తెలంగాణ దేశానికే ఆదర్శంగా ఉండేలా ప్రభుత్వం చర్యలు చేపడుతుందని తెలిపారు.

## బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి 'అంబేద్కర్'

–మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు

మౌలాలి, ఏప్రిల్ 14, (ప్రజాజ్యోతి): భారత రత్న, డాక్టర్ బాబా సాహె బ్ అంబేద్కర్ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి అహర్నిశలు శ్రమించిన పోరాట యోధుడని మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనం పల్లి హన్మంతరావు అన్నా



రు. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆదివారం వినాయక్ నగర్ డివిజన్ పరిధిలోని అంబేద్కర్ నగర్ చౌరస్తాలో గల అంబేద్కర్ విగ్రహానికి ఆయన పూల మాలవేసి ఘనంగా నివాళులర్పిం చారు. అనంతరం ఆయ న మాట్లాడుతూ..అంబే ద్కర్ ఆశించిన విధంగా పేదరిక నిర్మూలన, కుల రహిత, అవినీతి రహిత సమాజం సాకారం కావా లంటే పూర్తి అక్షరాస్యత సాధించటమే మార్గమ న్నారు.అంబేద్కర్ రచిం చిన రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరూ చదివి అందు లోని చట్టాలను, హక్కుల ను తెలుసుకొని, సమ సమాజ స్థాపన కోసం కృషి చేయాలని,అదే ఆ మహనీయు నికి మనం ఇచ్చే నిజమైన నివాళి అన్నారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పిట్టల శ్రీని వాస్, పిట్టల నాగరాజు, రొట్టెల ధరణి కుమార్, బాలరాజుయాదవ్,పంజా శ్రీనివాస్ యాదవ్, సత్య నారాయణ, ధర్మేశ్ యాద వ్, సూర్య ప్రతాప్,గోపి కృష్ణ ,పంజా శ్రీను, కపిల్, షకిల్, సతీష్ తదితరులు పాల్గొన్నారు

## బిఆర్ అంబేద్కర్ సేవలు

చిరస్మరణీయం–ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

మల్కాజిగిరి, ఏప్రిల్ 14, (ప్రజాజ్యోతి): భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చేసిన సేవలు చిరస్మరణీయమ ని మల్కాజిగిరి శాసన సభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు.ఆదివారం బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని పురస్కరించు కొని గౌతంనగర్ డివిజన్ పరిధిలోని జయగిరి లక్ష్మీ నరసింహస్వామి నగర్, ఇందిరా నెహ్రూనగర్ లలో ఏర్పాటు చేసిన ఉత్సవా లలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని అంబే ద్కర్ విగ్రహాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... నేటి యువత అంబేద్కర్ అడు గు జాడల్లో నడవా లని







సూచించారు. అంబేద్కర్ ఆశయాలను కొనసాగిం చాలని, అదే మనం ఆ మహనుభావుడికి ఇచ్చే ఘన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంబీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ నందికంటి శ్రీధర్, గౌతం నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్, స్థానిక నాయ కులు, కార్యకర్తలు, దళిత సంఘం నాయకులు పాల్గొన్నారు

# దళిత జనోద్ధారకుడు అంబేద్కర్ : కార్పొరేటర్ శ్రవణ్

అంబేద్కర్ జయంతి నిర్వహణలో నిర్లక్ష్యంపై మండిపడ్డ కార్పొరేటర్

**మల్కాజిగిరి, ఏప్రిల్ 14, (ప్రజాజ్యోతి):** భారత రత్న, డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ దళిత జనోద్ధారకుడు అని మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ శ్రవణ్ కుమా ర్ అన్నారు. ఆదివారం అంబేద్కర్ 133వ జయం తి సందర్భంగా మల్కాజి గిరి డివిజన్ పరిధిలోని ఆనంద్ బాగ్ లోని అంబే ద్కర్ విగ్రహానికి ఆయన పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.



ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ... అంబేద్క ర్ జయంతి ఏర్పాట్లు సక్ర మంగా లేవని మండి పడ్డా రు. ప్రతి సంవత్సరం మాదిరిగా అంబేద్కర్ విగ్రహల వద్ద టెంట్, వాట ర్, పూల మాలలు తది తరమైనవి ఏర్పాటు చేయ లేదని ఈ సంద ర్భంగా ఆయన అధికా రుల నిర్లక్ష్యాన్ని ఎండక ట్టారు. అంబేద్కర్ జయం తి ఉత్సవాలకు తగిన ఏర్పాట్లు చేయాలని కోరు తూ గతంలోనే తాను ప్రెస్ మీట్ పెట్టి అధికా రులను కోరినట్లు చెప్పారు. వారి ని కలిసి వినతి పత్రం కూడా సమర్పించి నప్ప టికి ఫలితం లేదని వాపో యారు. ఎన్నికల కోడ్ పేరుతో అధికారులు అంబేద్కర్ విగ్రహాల వద్ద సరైన వసతులు కల్పిం చడం లేదని, డివిజన్ లో ఎలాంటి పనులు చేయ డం లేదని విమర్శించా రు. అంబేద్కర్ వంటి మహనీయుని జయంతి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించడం పట్ల ఆయన అసంతృప్తి వ్యక్తం చేసారు. ఎస్సీ పరిరక్షణ సమితి నాయకుడు శ్రీని వాస్ మాట్లాడుతూ... భారత రత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల నిర్వహణ పట్ల ఇంత నిర్లక్ష్యం ఎలా అని ప్రశ్నించారు. దీనికి కార కులైన సంబంధిత అధి కారులపై తగిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు, ఎస్సీమోర్చా నాయకులు శివ, రవి, మహేందర్, లక్ష్మణ్, సోమ శ్రీనివాస్, అనంత్, కరుణాకర్, బలరాం తదితరులు పాల్గొన్నారు.

# 'అంబేద్కర్' అందరికీ ఆదర్శ ప్రాయుడు

–మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు

మల్కాజిగిరి, ఏప్రిల్ 14, (ప్రజాజ్యోతి): డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అందరికీ ఆదర్శ ప్రాయు డని మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు అన్నారు.



ఆదివారం అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన ఆనంద్ బాగ్ చౌరస్థాలోని అంబేద్కర్ విగ్రహానికి, అలాగే గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని జేఎల్ఎస్ నగర్ లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మైనంపల్లి హన్మంతరావు మాట్లాడు తూ..అంబేద్కర్ దళితుల సంక్షేమానికి ఎనలేని కృషి చేశారని చెప్పారు. సమ సమాజ నిర్మాణం కోసం అహర్నిశలు తపించారని తెలిపారు. ఆయన ఆశ యాలను స్ఫూర్తిగా తీసు కుని ముందుకు నడవా లని సూచించారు. భారత దేశానికి రాజ్యాంగం రచిం చిన మేధావి అని కొని యాడారు. హరిజన గిరి జన, బడుగు, బలహీన, అణగారిన వర్గాలకు హక్కుల సాధన కోసం ఎంతో కృషి చేశారని, వారికి స్వేచ్ఛ స్వాతం త్ర్యం కల్పించిన గొప్ప నేత అంబేద్కర్ అని కొనియాడారు. ఈ కార్య క్రమంలో కార్పొరేటర్ ప్రేమ్ కుమార్, కాంగ్రెస్ బి బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, నాయకులు సతీష్ కుమార్, పిట్ల శ్రీని వాస్,ఎస్ ఆర్ ప్రసాద్, డివిజన్ ల అధ్యక్షులు వైనాల ప్రవీణ్, వినోద్ యాదవ్,పంజా శ్రీనివాస్ యాదవ్, సంతోష్ రాందా స్, ఫరీద్, ఫారూక్,వెంకు, సత్యమూర్తి, బాబు, సత్య నారాయణ,కొండ గౌడ్, నరేందర్



గౌడ్,నాగేష్ గౌడ్, లక్ష్మణ్ రావు,సనాది శం కర్,కన్నే మల్ల నాగరాజు, సుమలత యాదవ్, పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

**సమ సమాజ స్థాపనకు అంబేద్కర్ కృషి: కార్పొరేటర్ ప్రేమ్ కుమార్**

సమ సమాజ స్థాపనకుఅంబేద్కర్ ఎనలేని కృషి చేశారని ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ కార్పొరేటర్ ప్రేమ్ కుమార్ అన్నారు. ఆదివారం ఆయన ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని ఆనంద్ బాగ్ చౌరస్తా, మౌలాలిలోని అంబేద్కర్ విగ్రహాల వద్ద నిర్వహించి న అంబేద్కర్ జయంతి కార్యక్రమంలో పాల్గొని, విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళుల ర్పించారు. ఈ కార్యక్రమం లో నాయకులు సత్య మూర్తి, బాబు, సత్య నారాయణ,సంపత్ రావు, బ్రమ్మయ్య, కిషోర్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ సేవలు అందరికీ ఆదర్శంగా నిలిచాయి: ఎమ్మెల్యే ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

**మౌలాలి, ఏప్రిల్ 14, (ప్రజాజ్యోతి):** భారతరత్న, సంఘసంస్కర్త ,డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అందచేసిన సేవలు మనం దరికీ ఆదర్శంగా నిలిచా యని మల్కాజిగిరి ఎమ్మె ల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు.ఆదివారం మౌలాలి అంబేద్కర్ మిషన్ కమిటీ ప్రెసిడెంట్ మద్దూరి దుర్గేష్ ఆధ్వర్యం లో మౌలాలి కస్తూరి బానగర్ లో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 133 వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హజరైన ఎమ్మెల్యే, అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళుల ర్పించారు.అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ..అంబేద్కర్ దేశానికి చేసిన కృషి, సాధించిన విజయాలు ఎంతో అమూల్యమైనవ న్నారు. భావి తరాలు ఆయన ఆదర్శాలను స్ఫూర్తిగా తీసుకోవాల న్నారు.అంబేద్కర్ కీర్తి ప్రతిష్టలు భావి తరాలకు తెలిసేలా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో నగరంలో గత ఏడాది 125 అడు గుల భారీ విగ్రహాన్ని ఏర్పాటు చేశారని తెలిపారు. ఈ కార్యక్ర మంలో ఎంబీసీ కార్పొరే షన్ మాజీ చైర్మన్ నంది కంటి శ్రీధర్, మౌలాలి డివిజన్ కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్,



ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ కార్పొరేటర్ ప్రేమ్ కుమార్, మాజీ కార్పొరేటర్ ఎన్.జగదీష్ గౌడ్, బీజేపీ రాష్ట్ర కార్య వర్గ సభ్యులు వీకే మహేష్, గున్నాల లక్ష్మణ్ గౌడ్, బీఆర్ఎస్ నాయ కులు మహ్మద్ ఉస్మాన్, భాగ్యానంద్ రావు, ఆది నారాయణ ముదిరాజ్, ఉషశ్రీ, ఇబ్రహీం, వంశీ ముదిరాజ్,బుద్ధి నర్సింగ్ రావు , గఫూర్ ,నవాబ్, అలీమ్ అంబేద్కర్ సంఘం ప్రధా న కార్యదర్శి సిలుముల కిరణ్ కుమార్, అన్నదాన నిర్వాహకులు సిలుముల వెంకటేష్, సిలుముల సాయి కిరణ్, సిలుముల కృష్ణ, ఎం. సత్యనారా యణ, జె. స్వామి, ఏ. నరేందర్, సంజీవ, మదన్ మూర్తి, బి.స్వామి, జి.జం గయ్య, బాలస్వామి, బి. భిక్షపతి, ఏ.జంగయ్య, ఏ.నాగేందర్, ఏ.అనిల్,ఏ. హరి నాథ్, కమిటీ సభ్య లు పాల్గొన్నారు.

## ట్రాన్స్ఫార్మర్ పడిపోయినా పట్టించుకోని విద్యుత్ అధికారులు

మొయినాబాద్, ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి):
అసలే వేసవి కాలం, ఉక్కబోత ఉబ్బరింపుతో ప్రజలు ఎంతో ఇబ్బంది పడుతుంటే దానికి తోడుగా కరెంటు పోతుంటే ఇక పరిస్థితి ఏమిటి..? ఇంకా లో ఓల్టాజ్ ఉంటే మరింత




నరకంగా ఉంటుంది. మొయినాబాద్ మండల పరిధిలోని యెన్కెపల్లి గ్రామంలో విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం కనిపిస్తోంది. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా గత కొన్ని రోజులుగా ట్రాన్స్ఫార్మర్ కింద పడిపోయిన పట్టించుకోవడం లేదు. ఈ ప్రాంతంలో లో వోల్టాజ్ వస్తున్నా పట్టించుకోవడం లేదు. ప్రజలు చాలా సార్లు ఫిర్యాదు చేసినా విద్యుత్ అధికారులు లెక్క చేయడం లేదని గ్రామస్థులు ఆందోళన చెందుతున్నారు. లో వోల్టాజ్ కారణంగా ఇండ్లలో విద్యుత్ పరికరాలు కాలిపోతున్నా విద్యుత్ అధికారులకు పట్టడం లేదు. చాలా రోజుల నుంచి ఎన్నోసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోని అధికారులపై గ్రామస్తులు మండిపడుతున్నారు. ఆందోళన తీవ్రం చేస్తామని హెచ్చరిస్తున్నారు.

## వెల్జాల్ గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133 వ జయంతి వేడుకలు

**(ప్రజా జ్యోతి ఏప్రిల్14/ తలకొండపల్లి)**
ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారతదేశ రాజ్యాంగ నిర్మాత, సామాజిక, రాజకీయ, ఆర్థిక విధానాల నిర్ణేత,ప్రజాస్వామ్య పరిరక్షకుడు, ప్రపంచ మేధావి, అణగారిన వర్గాల ఆరాధ్య దైవం భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గారి 133వ జయంతి సందర్భంగా తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జాల్ గ్రామంలో జయంతి ఉత్సవాలు ఘనంగా



నిర్వహించారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు మాజీ ఎంపిపి సిఎల్ శ్రీనివాస్ యాదవ్,జడ్పి కోఆప్షన్ మెంబర్ ముజుబుర్ రెహమాన్‌లు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా సిఎల్ శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ అట్టడుగు స్థాయి నుండి గొప్ప నేత గా ఎదిగిన డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అందరికీ ఆదర్శం అని అన్నారు.బడుగు బలహీన వర్గాల ప్రజల హక్కుల కోసం పోరాడి ప్రపంచానికి ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. రాజ్యాంగ నిర్మాతగా దేశ భవిష్యత్తును ముందుగానే ఊహించి భావి తరాలకు స్ఫూర్తిగా నిలిచిన గొప్ప దార్శనికుడు డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ అని అన్నారు. డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ భారత దేశానికి దిక్సూచి అని అన్నారు.ఆయన అడుగు జాడల్లో నడిచేందుకు అందరూ కృషి చేయాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా పరిషత్ కో ఆప్షన్ మూజీబూర్ రహేమాన్,మాజీ ఉప్ప సర్పంచ్ అజీజ్,మాజీ వార్డు సభ్యుడు యాదయ్య, నాయకులు వెంకట్ రెడ్డి,రాజు,దుల్ల శ్రీశైలం,బాల చెన్నయ్య ,పులిజాల విష్ణు,వద్దే సాయి,బచ్చల కూర శీను, ఎల్ రామకృష్ణ అరుణ్, రమేష్, వేణు ,ప్రసాద్ ,యాదగిరి ,రమేష్ ,రామచంద్రయ్య ,నర్సింహ,రాములు, చెన్నయ్య ,మాసయ్య ,జంగయ్య,తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అంటేనే కరువు

### -10 ఏళ్ళు బీజేపీ చేసింది ఏమి లేదు
### -పనిమంతుడు వెంకట్రామరెడ్డి కి పట్టం కట్టాలి: ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు

**ప్రజా జ్యోతి /పటాన్ చెరు**
కాంగ్రెస్ పార్టీ అంటేనే కరువు తాండవిస్తుందని గర్జన 15 నెలల్లో రాష్ట్రం సుభిక్షంగా ఉంటే ఇప్పుడు కరువుతో రైతులు ఫస్ట్ కష్టాలు పాలవుతున్నారని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు, కాంగ్రెస్ పార్టీ నమ్మి ఓట్లు వేస్తూ నమ్మి ఓట్లేస్తే నట్టేట





ముంచిందన్నారు, పటాన్ చెరు శివారులో ఉన్న జిఎంఆర్ ఫంక్షన్ హాల్ లో జరిగిన నియోజకవర్గ స్థాయి కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, ఎంపీ అభ్యర్థి వెంకట్ రాం రెడ్డి తో కలిసి పాల్గొన్నారు అనంతరం ఆయన మాట్లాడారు..
పటాన్ చెరు ప్రాంతంలో ఉమ్మడి రాష్ట్రంలో త్రాగునీరు కనేక ఇబ్బందులు ఉండవని తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కేసీఆర్ సారథ్యంలో ఆ సమస్యలన్నీటికి పరిష్కారం చూపామని మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి నల్ల నీళ్లు ఇచ్చామని,ఇప్పుడు తెలంగాణ లో ఉన్న కోటి నలుపై రెండు లక్షల మంది మహిళలకు .మహాలక్ష్మి పథకం లో నెలకు 2,500 ఇస్తామని మోసం చేసిందని,ఇప్పుడు ఓట్లకు వొస్తే అడుగడుగునా నిలదీయాలన్నారు..
రైతులకు, మహిళలకు, నిరుద్యోగులకు, అన్ని వర్గాలు వారికి మోసం చేశారన్నారు..రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ మాటను కూడా అపహాస్యం చేశారన్నారు..4వేల పించిన్ ఇస్తామని 44 లక్షల మందికి డోఖా చేశారన్నారు.. అడబిడ్డలకు స్కూటీ లు ఇస్తామని రేవంత్ రెడ్డి మోసం చేస్తే, ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి 400 మందికి ఉచితంగా స్కూటీ లు ఇవ్వడం జరిగిందన్నారు..డిసెంబర్ 9 తర్వాత 2 లక్షల ఋణమాపీ చేస్తామని, రైతు భరోసా ద్వారా 15,000, రూపాయలు కూలీలకు 12,000 రూపాయలు, ఎన్నికల సమయంలో హామీ ఇచ్చారని ఈ పథకాలన్నీ 100 రోజుల్లో అమలు చేస్తామని చెప్పి నాలుగు నెలలు గడుస్తున్నా ఏ ఒక్క పథకాన్ని అమలు చేయలేదని అన్నారు, విదేశాల లో నల్లధనం తీసుకువొచ్చి పేదలకు పంచుతామని కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం మోసం చేసిందన్నారు..అబద్దాలు, మోసం మాటలు మాట్లాడిన రఘునందన్ కు దుబ్బాకలో బుద్ధి చెప్పారన్నారు..దుబ్బాకలో చెల్లని రూపాయి మెదక్ లో ఎలా చెల్లుతుందన్నారు, వెంకట్ రాం రెడ్డి ని నాన్ లోకల్ అంటున్న రఘునందన్ రావు గతంలో పటాన్ చెరు లో జడ్పీటిసి గా పోటీ చేయలేదా అని ప్రశ్నించారు.. తెల్లాపూర్ లో నివాసం ఉంటున్న లోకల్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామరెడ్డి కి ఘన విజయం అందించాలన్నారు.. నాడు కేసీఆర్ గారు రంజాన్ తోపాతో పాటు ఇమామ్, మొజాం లకు జీత భత్యాలు ఇవ్వడం జరిగిందని, నేడు కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని కూడా రద్దు చేశారని,ఈ విషయాలు మైనారిటీ లు గుర్తు ఉంచుకోవాలని తెలిపారు.

**పటాన్ చెరు నుండి లక్ష మెజారిటీ అందిస్తాం**
**గూడెం మహిపాల్ రెడ్డి**

విద్యావంతుడుగా, జిల్లా కలెక్టర్ గా పెరు గాంచిన మెదక్ ఎంపీ అభ్యర్థి వెంకట్ రాం రెడ్డి కి లక్ష ఓట్ల మెజారిటీ అందిస్తామన్నారు..తెలంగాణ వచ్చిన తర్వాతే అభివృద్ధి, సంక్షేమం జోరందుకుందన్నారు..నాడు సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్ రావు ల సహకారంతో గడిచిన9 ఏళ్లలో 9 వేల కోట్లతో అభివృద్ధి చేయడం జరిగిందన్నారు..మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మించుకోవడం జరిగిందన్నారు..స్వంత



నిధులతో 150 కోట్లతో నియోజకవర్గ వ్యాప్తంగా అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు..మొన్న ఎన్నికల్లో భారీ మెజారిటీ వస్తుంది అని ఆశించాము తక్కువ మెజారిటీ వచ్చిందని నిరాశ చెందవద్దన్నారు..ఎంపీ ఎన్నికల్లో లక్ష ఓట్ల మెజారిటీ అందిస్తామన్నారు..

**నేను లోకల్ లే**
**నన్ను పెద్ద మనసుతో ఆశీర్వదించండి**
**-ఎంపీ అభ్యర్థి వెంకట్ రాం రెడ్డి**

ఒక్క నెలరోజులు నా వెంట ఉండాలని, 5 ఏళ్ళు మీ వెంట పనిచేస్తానని మెదక్ ఎంపీ అభ్యర్థి , మాజీ కలెక్టర్, ఎమ్మెల్సీ వెంకట్ రాం రెడ్డి హామీ ఇచ్చారు..2002 లో డ్వామా పీడీ గా నేను పనిచేస్తున్నప్పుడు నేటి ఎమ్మెల్యే, నాటి ఎంపీపీ గూడెం మహిపాల్ రెడ్డి గారు సార్ మీరు ఎప్పుడైనా ఎమ్మెల్యే అవుతారని చెప్పారని గుర్తు చేశారు. ప్రజా సేవ చేయాలనే రాజకీయాల్లోకి రావడం జరిగిందన్నారు.. ట్రస్టు ద్వారా యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు,ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షుడు, సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, సీనియర్ నాయకులు ఎర్రోళ్ల శ్రీనివాస్, సపాన్ దేవ్, జడ్పీ వైస్ చైర్మన్ ప్రభాకర్, కార్పొరేటర్ లు మెట్టు కుమార్ యాదవ్, సింధు ఆదర్శ్ రెడ్డి, పుష్ప నగేష్ యాదవ్, మున్సిపాలిటీ చైర్మన్ లు పాండురంగారెడ్డి, రోజా బాల్ రెడ్డి, లలిత సోమి రెడ్డి, ఎంపీపీలు దేవానంద్, ప్రవీణ విజయ భాస్కర్ రెడ్డి, జడ్పీటిసిలు సుధాకర్ రెడ్డి, కుమార్ గౌడ్, సుప్రజ వెంక రెడ్డి, తదితరులు పాల్గొన్నారు...

## ప్రపంచ వారసత్వ దినోత్సవ వారోత్సవాలు ప్రారంభం

### డెక్కన్ హెరిటేజ్ ఆధ్వర్యంలో 'హెరిటేజ్ వాక్'

**హైదరాబాద్, ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి) :**
ప్రపంచ వారసత్వ దినోత్సవ వారోత్సవాల ప్రారంభాన్ని పురస్కరించుకుని తెలంగాణ పర్యాటక శాఖ ఆధ్వర్యంలో ఆదివారం చార్మినార్ నుండి చౌమహల్లా ప్యాలెస్ వరకు హెరిటేజ్ వాక్ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని హైదరాబాద్ సర్కిల్‌లోని ఆర్కియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా(ఏఎస్ఐ) డిప్యూటీ సూపరింటెండింగ్ ఆర్కియాలజిస్ట్ డాక్టర్ రోహిణి ప్రారంభించారు. దక్కన్ హెరిటేజ్ అకాడమీ ట్రస్ట్(డిహెఏటీ) సహకారంతో, జెబిఆర్ ఆర్కిటెక్చర్ కాలేజ్(జెబిఆర్ఎసి), వొక్సన్ స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ అండ్ ప్లానింగ్(డబ్ల్యూఎస్ ఎపి) సహకారంతో ఇంటర్నేషనల్ కౌన్సిల్ ఆన్ మాన్యుమెంట్స్ అండ్ సైట్స్, ఇండియా(ఐకామోస్ ఇండియా) సౌత్ జోన్



సభ్యులు, తెలంగాణ శిల్పులు, కళాకారుల సంఘం(టీఎస్ ఏఏ), అశోక స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ అండ్ ప్లానింగ్(ఎఎస్ ఏపీ), సాలార్జంగ్ మ్యూజియం, దక్కన్ హెరిటేజ్ అకాడమీ ట్రస్ట్(డిహెచ్ ఎటీ) మణికొండ వేదకుమార్, ఐకామోస్ ఇండియా సెక్రటరీ నితిన్ సిన్హా, ఐకామోస్ ఇండియా సౌత్ జోన్ ప్రతినిధి జివిస్వి సూర్యనారాయణ మూర్తి హాజరయ్యారు. ఈనెల 18న అంతర్జాతీయ స్మారక చిహ్నాలు, సైట్‌ల దినోత్సవం(ఐడిఎంఎస్-2024) వారం రోజుల వేడుకలను ప్రారంభించేందుకు ఈ వాక్ నిర్వహించారు. జివిస్వి సూర్యనారాయణ మూర్తి ఈ థీమ్ వెనిస్ చార్టర్ యొక్క 60వ వార్షికోత్సవం మే 31, భారత దేశంలో నిర్మించిన వారసత్వ పరిరక్షణకు దాని ఔచిత్యాన్ని గుర్తు చేశారు. మణికొండ వేదకుమార్ ఐకామోస్ ఇండియా, జిహెచ్ఎంసి, టీఎస్ టీడీసీ, క్యూక్యూఎస్ యూడిఎ, పర్యాటక శాఖ సహకారంతో డిహెచ్ఎటీ యొక్క మునుపటి కార్యక్రమాలను వివరించారు. ఐకామోస్ ఇండియా సౌత్ జోన్ సభ్యులు ఎఆర్.మధు వోటేరి నేతృత్వంలో టూర్, హెరిటేజ్ వాక్, తెలంగాణ పర్యాటక శాఖ వారు గైడ్‌లను ఏర్పాటు చేశారు. తెలంగాణ పర్యాటక శాఖ గైడ్‌లు సూర్యకాంత్, ఆనంద్, శ్రీనివాస్ ఈ హెరిటేజ్ వాక్ లో పాల్గొన్నారు. బ్యాడ్జ్ ప్రోగ్రామ్‌ని ఐకామోస్ ఇండియా సభ్యులు డాక్టర్ వసంత శోభ, కె.ఇందిరా, బిందు చందన సమన్వయం చేశారు.

# బిఆర్ఎస్ చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ను భారీ మెజారిటీతో గెలిపించాలి

## రంగారెడ్డి జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు తలారి మల్లేష్ ముదిరాజ్

**మొయినాబాద్, ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి):** చేవెళ్ల బిఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని యెన్కెపల్లి ముదిరాజ్ సంఘం లో ఖానాపూర్ కి చెందిన రంగారెడ్డి జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు తలారి మల్లేష్ ముదిరాజ్, చిలుకూరు ముదిరాజ్



సంఘం నాయకుడు శ్రీరాములు ముదిరాజ్ యెన్కెపల్లి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ముదిరాజ్ సంఘంలో జరిగిన సమావేశానికి వచ్చిన వారు మాట్లాడుతూ చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని యెన్కెపల్లి సంఘం సభ్యులకు సూచించారు. యెన్కెపల్లి ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు కుమార్ ముదిరాజ్ తదితరులు ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ కావలి రమేష్ ముదిరాజ్. తలారి బిక్షపతి ముదిరాజ్. ఈదులకంటి మల్లేష్ ముదిరాజ్. శ్రీశైలం ముదిరాజ్. రవి ముదిరాజ్. కావలి జంగయ్య ముదిరాజ్. మహేష్ బాబు ముదిరాజ్. నవీన్ ముదిరాజ్. గణేష్ ముదిరాజ్. మల్లేష్ ముదిరాజ్. రాజు ముదిరాజ్. తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ యానాల ప్రభాకర్ రెడ్డికి ఉగాది పురస్కారం

## ఉత్తమ సేవా అవార్డ్-2024ను జస్టిస్ శ్రీసుధా పెరుగు

**హైదారాబాద్, ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి) :** విశ్వగురు వరల్డ్ రికార్డ్స్ వారు హైదారాబాద్ లోని హొటల్ ప్లాజాలో ఉగాది పురస్కారాలు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మమత ఎడ్యుకేషనల్ సొసైటీ వ్యవస్థాపకులు, గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ, గాంధీ జ్ఞాన్ ప్రతిష్టాన్ సంస్థల వైస్ చైర్మన్ డాక్టర్ యానాల ప్రభాకర్ రెడ్డికి ఉత్తమ సేవా అవార్డ్ 2024ను కార్యక్రమ ముఖ్య అతిధులు జస్టిస్ శ్రీసుధా పెరుగు తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి, పొన్నూరు మదన్ మోహన్ జాయింట్ డైరెక్టర్(సేవలు) డైరెక్టరెట్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషల్ తెలంగాణ వారి చేతులు మీదుగా విశ్వ గురు వరల్డ్ రికార్డ్స్ ఫౌండర్ సీఈఓ, ఫౌండర్ సద్గురు ద స్కూల్ ఆఫ్ ఆర్ట్స్ సత్యవోలు రాంబాబు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ యానాల ప్రభాకర్ రెడ్డి విద్యారంగంలో సామాజిక సేవా రంగంలో గాంధీజీ సంస్థల ఆధ్వర్యంలో గాంధీ సిద్ధాంతాలను నేటి తరానికి మార్గదర్శకంగా పరిచయం చేస్తున్న ఆయన సేవలు అభినందనీయం అన్నారు. శాలువాతో సత్కరించి జ్ఞాపిక(అవార్డు)ను అందజేయడం జరిగింది. ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ తన సేవలను గుర్తించి అవార్డుకు ఎంపిక చేసిన విశ్వ గురు వరల్డ్ రికార్డ్స్ జ్యూరి కమిటీకి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ అవార్డ్ తనపై మరింత సామాజిక బాధ్యతను పెంచింది అన్నారు. ఈ కార్ర్యమంలో గుమ్మి రాంరెడ్డి, రవిచరన్ తదితరులు పాల్గొన్నారు.



# ఆదర్శమూర్తి భారతరత్న బాబాసాహెబ్ అంబేద్కర్

## బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేసిన మహనీయులు

## డా.బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలలో పాల్గొన్న బిజెపి నాయకులు

**చేవెళ్ల ఏప్రిల్ 14(ప్రజా జ్యోతి):** భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న బాబాసాహెబ్ అంబేద్కర్ ఆదర్శమూర్తి అని బిజెపి మండల ప్రధాన కార్యదర్శి అత్తెలి అనంతరెడ్డి అన్నారు. డా బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా చేవెళ్ల మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద ఎస్సీ మోర్చా అధ్యక్షులు అశోక్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా మండల ప్రధాన కార్యదర్శి అనంత్ రెడ్డి మాట్లాడుతూ...డా బిఆర్ అంబేద్కర్ గొప్ప మానవతా వాది, ప్రపంచ మేధావి, న్యాయ కోవిదుడు, మొట్టమొదటి న్యాయ శాఖ మంత్రి ఆర్థిక వేత్తగా పేరొందన్నారు. చట్టసభలలో బడుగు, బలహీన వర్గాలకు రిజర్వేషన్లును కల్పించారన్నారు. కుల వివక్ష, అంటరానితనం నిర్మూలనకు విశేష కృషి చేశారన్నారు.డా బి ఆర్ అంబేద్కర్ అడుగు జాడల్లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నడుస్తున్నారని,బడుగు,బలహీన వర్గాలకు అన్ని రంగాలలో పెద్దపీట వేశారన్నారు.నియోజకవర్గ పరిధిలో పేదలు, బడుగు, బలహీన వర్గాలకు, అండగా బిజెపి పార్టీ పోరాటం చేస్తుందన్నారు.అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి అని అన్నారు.విద్యార్థులు,యువత మహనీయుల జీవన చరిత్రలును తెలుసుకుని వారి అడుగుజాడల్లో నడవాలన్నారు. పేదలు, బడుగు, బలహీన,అల్పసంఖ్యాక వర్గాల ప్రజల అర్హులందరికీ సంక్షేమ, అభివృద్ధి పథకాలను కేంద్ర ప్రభుత్వం అందిస్తోందన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎండోమెంట్ సెల్ సభ్యుడు కేశపల్లి వెంకట్ రాంరెడ్డి, యువనేత వైభవ్ రెడ్డి, సీనియర్ నాయకులు ఆంజనేయులు గౌడ్, అద్దెట్ల శ్రీను, అసెంబ్లీ కన్వీనర్ అల్లాడ శ్రీనివాస్ రెడ్డి, బీజేవైఎం జిల్లా కార్యవర్గ సభ్యులు మధుసూదన్ రెడ్డి, ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి ప్రకాష్, బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి మధు రెడ్డి,



బీజేవైఎం ఉపాధ్యక్షుడు అధ్యక్షులు చేగూరు ప్రవీణ్, ఓ బి సి కార్యవర్గ సభ్యులు వడ్డే గణేష్, నాయకులు ఒగ్గు నవీన్ సామ కృష్ణారెడ్డి, కర్కె శ్రీనివాస్, భార్గవ్ రెడ్డి ప్రీతం రెడ్డి, తదితరులు నాయకులు పాల్గొన్నారు

# నవయువ వైతాళికుడు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి

## ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బేగరి రాజు

**మొయినాబాద్, ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి):** నవయువ వైతాళికుడు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధనకు మనమంతా కృషి చేయాలని ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉ



పాధ్యక్షుడు బేగరి రాజు అన్నారు. మొయినాబాద్ మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 133వ జయంతి ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం మొయినాబాద్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు బేగరిరాజు పాల్గొని ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి జరుపుకోవడం అంటే అదృష్టంగా భావించాలన్నారు. బోధించు.. పోరాడు.. సమీకరించు.. అనే డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ నినాదంతో ముందుకెళ్లాలని పేర్కొన్నారు. మహారాష్ట్రలోని రత్నగిరి జిల్లా అంబ వాడేకర్ గ్రామంలో 1891లో భీమ్రావు రాంజీ అంబేద్కర్ కు 14వ సంతానంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జన్మించారని తెలిపారు. అంబేద్కర్ అనే పేరును తనకు చదువు నేర్పిన గురువే తనకు నామకరణము చేశారని అన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అసమానతల నివారణ కోసం అనేక



పోరాటాలు చేశారని గుర్తు చేశారు. అంటరానితనం నిర్మూలన కోసం పోరాటం చేసినటువంటి మహనీయుడు, గొప్ప మేధావి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అసైన్ భూముల సమితి రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పరి శ్రీనివాస్, ఉత్సవాల కమిటీ వైస్ చైర్మన్ కుమ్మరి రామచందర్, మొయినాబాద్ మండల సీనియర్ ఎమ్మార్పీఎస్ నాయకులు బంటు శివ, ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం అధ్యక్షులు పానగారి యాదగిరి, ఎత్తుబారుపల్లి మాజీ ఉప సర్పంచ్ మేకగూడెం బిక్షపతి, మాజీ మేడిపల్లి మాజీ ఎంపీటీసీ వెంకటేష్, మహనీయుల ఉత్సవాల కమిటీ వైస్ చైర్మన్ షాబాద్ ప్రవీణ్, జిల్లా నాయకులు గొర్రెల భాస్కర్, డబ్బు ప్రశాంత్ , కమ్మరి శ్రీనివాస్ చారి, చాకలి శ్రీనివాస్, నరేందర్, తోల్కట్ట బిక్షపతి, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కొండిగాళ్ల మహేందర్, మనోహర్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# పాలమూరు యూనివర్సిటీకి జైపాల్ రెడ్డి పేరును పెట్టాలి

## టీఎఫ్ డబ్ల్యూజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సగరపు ప్రసాద్

**హైదరాబాద్, ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి) :** కేంద్ర మాజీ మంత్రి ఉత్తమ పార్లమెంటేరియన్ అవార్డు గ్రహీత, విశిష్ట విలువలతో అలుపెరుగక జీవితాంతం, ప్రజాసేవకే అంకితమైన దివంగత మహానేత ఎస్.జైపాల్ రెడ్డి జీవితం తెరిచిన పుస్తకం అని తెలంగాణ ఫెడరేషన్ వర్కింగ్ జర్నలిస్ట్(టీఎఫ్ డబ్ల్యూజే) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రసాద్ సగరపు అన్నారు. ఎస్.జైపాల్ రెడ్డి జీవితం అందరికీ మార్గదర్శం, రేపటి తరానికి ఆదర్శప్రాయం అన్నారు. విలువల రాజకీయాలను నిలబద్ధం ప్రజాస్వామి పాలన పత్రికను రాజానీతజ్ఞుడు సమకాలిన రాజకీయాల్లో మహా వక్తగా దేశం కీర్తించిన గొప్ప పార్లమెంటేరియన్ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కీలక భూమిక పోషించిన భూమి పుత్రుడు నమ్మిన సిద్ధాంతాల కోసం యుక్త వయసు నుండి జీవిత చరమకం వరకు కట్టుబడిన మహా నాయకుడు మహనీయుడు అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రజా పాలన కొనసాగిసిన సందర్భంలో పాలమూరు యూనివర్సిటీకి ఎస్.జైపాల్ రెడ్డి పేరు నామకరణ చేయాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బహిరంగ లేఖ రాసారు. ఈ లేఖ విడుదల చేసిన వారిలో బి.శ్రీనివాస్ రెడ్డి, ద్వారకేష్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రచారాన్ని హెూరెత్తిస్తున్న కొండా సంగీతా రెడ్డి

శేరిలింగంపల్లి,ఏప్రిల్ 14(ప్రజాజ్యోతి): చేవెళ్ల బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి సతీమణి సంగీతారెడ్డి ప్రచారాన్ని హెూరెత్తిస్తున్నారు. ఆదివారం ఆమె శేర్లింగంపల్లి లోని గచ్చిబౌలిలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. అపర్ణ సైబర్ గేటెడ్ కమ్యూనిటీ, జయాన్ కమ్యూనిటీ వాసులతో కొండ సంగీతా



రెడ్డి సమావేశమయ్యారు. మే 13 నాడు ప్రతి ఒక్కరు తరలి వచ్చి పోలింగ్లో పాల్గొన్నారు. చదువుకున్నవారు రాజకీయాల పట్ల శ్రద్ధ చూపించారు, ఓటు వేయడానికి ముందుకు రారా నా అపవాదులు చెరిపి వేయాలని ఆమె పిలుపునిచ్చారు. దేశ అభివృద్ధి కోసం, సమగ్రత కోసం నిరంతరం పాటుపడుతున్న నరేంద్ర మోడీని మరోసారి ప్రధానిని చేయాలని కొండా సంగీతా రెడ్డి కోరారు. తన భర్త కొండా విశ్వేశ్వర్ రెడ్డి గారికి ప్రజా సమస్యలపై పూర్తి అవగాహన ఉందని అలాంటి వ్యక్తిని ఎందుకంటే అభివృద్ధి సాధ్యమని ఆమె తెలిపారు. ఈ సమావేశంలో శేర్లింగంపల్లి నియోజకవర్గ బిజెపి నాయకులు, కార్యకర్తలు, కమ్యూనిటీ సభ్యులు పాల్గొన్నారు.

## దేశానికి దిక్సూచి బాబాసాహెబ్ అంబేద్కర్

పామేన మాజీ సర్పంచ్ ధావల్ గారి గోపాల్ రెడ్డి

చేవెళ్ల ఏప్రిల్ 14(ప్రజా జ్యోతి):

ప్రపంచ మేధావి భారతరత్న బాబాసాహెబ్ అంబేద్కర్ దేశానికి నిజమైన మార్గదర్శి దిక్సూచి అని పామేన మాజీ సర్పంచ్ ధావల్ గారి గోపాల్ రెడ్డి అన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా చేవెళ్ల మండలం పామేన గ్రామంలో మాజీ సర్పంచ్ ధావల్ గారి గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో జయంతి



వేడుకలను గ్రామస్తులతో కలిసి ఘనంగా నిర్వహించారు. బాబాసాహెబ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అంబేద్కర్ దేశానికి దిక్సూచి అని అంబేద్కర్ మార్గమే యావత్ దేశానికి అనుసరణీయమని తెలిపారు. అంబేద్కర్ కొన్ని దళిత వర్గాలకు మాత్రమే నాయకుడు కాదని అన్ని వర్గాలకు ఆదర్శమూర్తి అని అన్నారు. అంబేద్కర్ జయంతి రోజున ఆయన విగ్రహానికి దండలు వేయడం కాదని ప్రతి ఒక్కరూ ఆయన ఆలోచన విధానాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలి అన్నారు. ప్రతి ఒక్కరు ఆయన ఆశ సాధన కోసం కృషి చేయాలి అన్నారు. బాబాసాహెబ్ స్ఫూర్తితోనే తెలంగాణ ప్రభుత్వం సంబంధ వర్గాలకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ రాములు, మాజీ సర్పంచ్ మల్లరెడ్డి, ఉపసర్పంచ్ సరళ విజయ్ కుమార్, ఎర్ర గోపాల్ యాదయ్య, గౌడ్ కృష్ణ, మల్లేష్, యోగేష్, శంకర్, వినోద్, బాలరాజ్ కొమురయ్య, గూడూరు రమేష్, రవి కుమార్, ఈశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

## శబరిమలలో అయ్యప్ప స్వామిని దర్శించుకున్న కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు చింత సాయి తేజేశ్వర్

**కొత్తూరు ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి)**

అయ్యప్ప స్వామి పుట్టినరోజు సందర్భంగా కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు చింత సాయి తేజేశ్వర్ శబరిమలలో అయ్యప్ప స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. షాద్ నగర్ అభివృద్ధి కేవలం కాంగ్రెస్ పార్టీతోనే అలాగే మన ప్రియతమ నేత ఎమ్మెల్యే శంకరన్నతోనే అభివృద్ధి సాధ్యమని అన్నారు.



# రాజ్యాంగ హక్కులు కల్పించిన మహనీయుడు అంబేద్కర్

– ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి – ఘనంగా అంబేద్కర్ 133వ జయంతి వేడుకలు

**యాచారం, ఏప్రిల్ 14 (ప్రజాజ్యోతి):**

భారతావనిన ఉదయించిన అందరివాడు మన అంబేద్కర్ అని ఎమ్మెల్యే మల్రెడ్డి



రంగారెడ్డి అన్నారు. మండల వ్యాప్తంగా ఆదివారం అన్ని గ్రామాల్లో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకల్ని ఘనంగా నిర్వహించారు అందుకో దండాలు బాబా అంబేద్కరా అంటూ ఊరూరా పండుగ వాతావరణం తలపించగా జై భీమ్ నినాదాలతో అంబేద్కర్ జయంతి ఉత్సవాలు కనుల పండుగగా నిర్వహించారు. యాచారం, గున్గల్లో నిర్వహించిన అంబేద్కర్ జయంతి ఉత్సవాల్లో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి పాల్గొని నాయకులతో కలిసి అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ రాజ్యాంగ స్ఫూర్తితో ఆయన ఆలోచన విధానం మేరకు అన్ని వర్గాల అభివృద్ధి ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. అంబేద్కర్ ప్రధానంగా సమానత్వం, సామాజిక న్యాయం, అంటరానితనం వంటి దళితుల హక్కుల కోసం పోరాడిన మహోన్నతుడు



అంబేద్కర్ అన్నారు. అన్ని వర్గాల వారికి రాజ్యాంగ బద్ధంగా హక్కులు కల్పించిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. ఉత్సవాల్లో ఆదిభట్ల మున్సిపల్ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి, మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు, మాజీ వైస్ ఎంపీపీ గజ్జి రామకృష్ణ యాదవ్, మండల అధ్యక్షులు మస్కు నరసింహ, ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్, పిఎసిఎస్ చైర్మన్ రాజేందర్ రెడ్డి, జడ్పిటిసి మహిపాల్, జిల్లా నాయకులు గులాం అక్బర్, ముచ్చర్ల సంపత్, జిల్లా అధికార ప్రతినిధి వరికుప్పల సుధాకర్, సీనియర్ నాయకులు ఈసీ శేఖర్ గౌడ్, మహిళా నాయకురాలు అమృత సాగర్, మాజీ ఎంపిటిసి గడల మల్లేష్, నాయకులు మచ్చ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ సేవలు చిరస్మరణీయం

## టిపిసిసి క్యాంపెయిన్ కమిటీ జాయింట్ కన్వీనర్ సున్నపు వసంతం

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ 133 వ జయంతి వేడుకలు

**చేవెళ్ల ఏప్రిల్ 14(ప్రజా జ్యోతి):**

భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేవలు చిరస్మరణీయమని టిపిసిసి క్యాంపెయిన్ కమిటీ జాయింట్ కన్వీనర్ సున్నపు వసంతం అన్నారు. ఆదివారం అంబేద్కర్ జయంతి సందర్భంగా చేవెళ్ల మండల



కేంద్రంలోని అంబేద్కర్ నిలువెత్తు విగ్రహానికి చేవెళ్ల మాజీ సర్పంచ్ బండారు శైలజ ఆగిరెడ్డి చేవెళ్ల సొసైటీ చైర్మన్ దేవర వెంకటరెడ్డి, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సమతా వెంకట్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆలంపల్లి వీరేందర్ రెడ్డి , చేవెళ్ల మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఎంపీటీసీ సభ్యుడు గుండాల రాములు ,పి సిసి సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్ , డిసిసి ప్రధాన కార్యదర్శి గడ్డమీద పెంటయ్య గౌడ్,డిసిసి ఉపాధ్యక్షులు పడాల రాములు, ముడిమ్యాల మాజీ సర్పంచ్ పడాల ప్రభాకర్, చేవెళ్ల మాజీ ఉపసర్పంచ్ గంగి యాదయ్య,టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్ తదితరులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సున్నపు వసంతం మాట్లాడుతూ... అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం కృషిచేసిన సామాజికవేత్త ,ఆర్థిక వేత్త, న్యాయ కోవిదుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అన్నారు. సమ సమాజ నిర్మాణ స్థాపన కోసం కుల వ్యవస్థ నిర్మూలన కోసం అవిశ్రాంతంగా పోరాడి స్వేచ్ఛ సమానత్వం, సౌభ్రాతృత్వం కలిగేలా రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడని కొనియాడారు. ప్రతి ఒక్కరు బాబాసాహెబ్ అంబేద్కర్ దారిలో నడిచి ఆయన కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ పాటి దామోదర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు కురువ పాండు, మాజీ వార్డ్ మెంబర్ మల్లారెడ్డి, గుడిపల్లి వెంకటరెడ్డి రాములు అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు సున్నపు ప్రవీణ్, బ్యాగరి శ్రీనివాస్, మద్దెల జంగయ్య, గజ్జల యాదగిరి, బండారు వెంకటరెడ్డి, కొజ్జెంకి ప్రసాద్, కోజ్జంకి సత్యనారాయణ, కందాడ మాణిక్యం , బొప్పే శ్రీనివాస్, సున్నపు మాణిక్య ప్రభు, తలారం మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ సేవలు చిరస్మరణీయం..

## -ప్రతీ ఇంట్లో అంబేద్కర్ ఫోటో ఉండాలి :జోగిపేట పట్టణ కౌన్సిలర్ చిట్టిబాబు

**అందోల్,ఎప్రిల్14 (ప్రజాజ్యోతి)**

అంబేద్కర్ భారతావనికి చేసిన సేవ ఎనలేనిదని వారు చూపిన మార్గం ఆచరనీయ–ంమైనదని ఆయన చేసిన కృషి ఫలితంగా నేటి సమాజంలో అసమానతలు చాలా వరకు తొలగిపోయాయని సమసమాజ స్థాపనలో ఆయన చేసిన కృషి




చిరస్మరణీయం అని కౌన్సిలర్ చిట్టిబాబు కొనియాడారు.

అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ సంఘ సభ్యులతో కలిసి జోగిపేట పట్టణ కౌన్సిలర్ ఆకుల సత్యనారాయణ (చిట్టిబాబు) అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. పట్టణంలోని ప్రధాన కూడలిలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పేదల పెన్నిధి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గారి 133 వ జయంతి సందర్బంగా వారిని స్మరించుకోవడం ఆనందదాయకమని అన్నారు. అంబేద్కర్ ఏ ఒక్క వర్గానికో, కులానికో చెందిన వాడు కాదని భారతీయులందరి



ఆదర్శ నాయకుడని, సమాజంలోని అసమానతలను తొలగించడానికి వారు ఎనలేని కృషి చేశారని భారత రాజ్యాంగాన్ని రూపొందించుటలో అంబేద్కర్ కీలక పాత్ర పోషించారని అన్నారు. సమ సమాజ స్థాపన కోసం ఎనలేని కృషి చేసిన అంబేద్కర్ మనందరికి ఆదర్శమూర్తి అని, అంబేద్కర్ ఫోటో ప్రతి ఇంట్లో ఉండాలని పేర్కొన్నారు. అంబేద్కర్ సూచించిన మార్గం నేటికీ ఆచరణీయమైనదని సమాజంలో ఇంకా నెలకొని ఉన్న అసమానతలను రూపుమాపడానికి వారు సూచించిన మార్గంలో అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం సభ్యులు, మోచి సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సురంగల్ లో ఘనంగా మల్లికార్జున స్వామి బోనాల ఊరేగింపు

**మొయినాబాద్, ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి):** మొయినాబాద్ మండలం సురంగల్ గ్రామంలో మల్లికార్జున స్వామి బోనాల ఊరేగింపు కార్యక్రమం ఆదివారం ఘనంగా జరిగింది. మల్లికార్జున స్వామి కల్యాణోత్సవంలో భాగంగా





బోనాల ఊరేగింపు అట్టహాసంగా జరుపుకున్నారు. మల్లికార్జున స్వామి కల్యాణోత్సవం బీర్లవారి ఒగ్గు కథలతో, మంత్రోచ్ఛరణలతో, డోలు వాయిద్యాల మధ్య ఎంతో వైభవంగా నిర్వహించారు. మహిళలు బోనమెత్తి ఎండను సైతం లెక్క చేయకుండా యువకుల నృత్యాల నడుమ ఊరేగింపు కన్నులపండువగా సాగింది. పోతురాజుల విన్యాసాలు, శివసత్తుల పూనకాలతో బోనాల ఊరేగింపు జరిగింది. ఉత్సవాల్లో గ్రామ మాజీ సర్పంచ్ లు ఆవుసుల లావణ్య, మేకల రామచంద్రయ్య, గడ్డం లావణ్య, మాజీ ఉప సర్పంచ్ లు గడ్డం అంజిరెడ్డి, యాలాల జైపాల్ రెడ్డి, యాదమ్మ, పలువురు మాజీ వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నేటి యువతరానికి ఆదర్శం బాబా సాహెబ్ అంబేద్కర్

**గాంధీ సంస్థల చైర్మన్ డాక్టర్ గున్న రాజేందర్ రెడ్డి**
**గాంధీయన్ కాలేజీలో అంబేద్కర్ జయంతి వేడుకలు**

**హైదరాబాద్, ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి) :** కుంట్లూర్ లోని గాంధీయన్ బిఇడి కళాశాలలో గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ, గాంధీ జ్ఞాన్ ప్రతిష్టాన్ సంస్థల ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ



సందర్భంగా గాంధీ జ్ఞాన్ ప్రతిష్టాన్, గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ చైర్మన్ డాక్టర్ గున్న రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ నీ కోసం జీవిస్తే.. నీలోనే జీవిస్తావు.. జనం కోసం జీవిస్తే జనంలో నిలిచిపోతావు అన్న ఆ మహనీయుని స్ఫూర్తి నేటి యువతరానికి ఆదర్శం అన్నారు. డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ సాంఘిక అసమానతలను, బాల్యవివాహాలు, మున్నగు విప్లవాత్మక మార్పులు జరగడానికి ఆద్యుడు, రాజ్యాంగ ఆవిష్కర్త బాబా సాహెబ్ అంబేద్కర్ అన్నారు. ఆ మహనీయుని జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలాలు వేసి ఘనంగా నివాళులర్పించారు.
ఈ కార్యక్రమంలో గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ జ్ఞాన్ ప్రతిష్టాన్ సంస్థల వైస్ ఛైర్మెన్ డాక్టర్ యానాల ప్రభాకర్ రెడ్డి, డాక్టర్ మైనేని వాణి, చైతన్య రెడ్డి, బుర్ర దశరథ గౌడ్, డాక్టర్ టి.సురేందర్, ఎం.బాల్ రాజ్, పి.సాయికుమార్, కే.శేఖర్, కోటగిరి సురేష్, శ్రావణి, హర్షవర్ధన్ పాల్గొన్నారు.

# హ్యాపీ బర్త్ డే అన్నుసాహా

## షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**కొత్తూరు ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి)** షాద్ నగర్ సీనియర్ జర్నలిస్ట్ కెపి మనవరాలు అన్నుసాహా పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. కంట్రీ సైడ్ క్లబ్ లో జరిగిన బర్త్డే




వేడుకలకు ముఖ్య అతిథులుగా స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి, కాంగ్రెస్ యువ నాయకుడు ఏపీ మిథున్ రెడ్డి, జెడ్పిటిసిలు తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి, వెంకటరామిరెడ్డి, కొత్తూరు ఎంపీపీ మధుసూదన్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి శ్యాంసుందర్ రెడ్డి, సీనియర్ నేత తాండ్ర కాశీనాథ్ రెడ్డి, మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, బీఆర్ఎస్ నేత నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందె బాబయ్య, మాజీ బార్ అసోసియేషన్ అధ్యక్షులు బి జగన్మోహన్ రెడ్డి, గబ్బర్ సింగ్ టీం సినీ నటులు రెంసన్ రాజ్, రమేష్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సయ్యద్ సాదిక్, మైనార్టీ నేత జమ్రుత్ ఖాన్, కృష్ణ మహేష్ ప్రజాసేన ఆల్ ఇండియా అధ్యక్షులు ఖాదర్ గోరీ, అదేవిధంగా పిసిసి సభ్యులు మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, మహబూబ్, మాజీ మున్సిపల్ చైర్మన్ అగనూరు విశ్వం, కాంగ్రెస్ సీనియర్ నేతలు చెంది తిరుపతి రెడ్డి, రఘు, ముబారక్, రఘుమా రెడ్డి, కాంగ్రెస్ మహిళా నాయకురాలు రమాదేవి శ్రీనివాస్ రెడ్డి దంపతులు, మండల పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజ్ గౌడ్, ఎంపీటీసీలు భార్గవ కుమార్ రెడ్డి, శ్రీశైలం, కౌన్సిలర్ వెంకటరామిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు గోటిక గోపాల్ రెడ్డి, టిఆర్ఎస్ మైనార్టీ నాయకులు రషీద్, రైతు కాలనీ అభివృద్ధి



కమిటీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి శుక్రవర్ధన్ రెడ్డి, చెరుకు శివ తదితరులు హాజరయ్యారు.
అదేవిధంగా సీనియర్ జర్నలిస్టులు మోహన్ రెడ్డి, రంగనాథ్, సంజీవ్ కుమార్, శరత్, లక్కకుల రమేష్ కుమార్, మారం చంద్రశేఖర్, ఈనాడు ప్రవీణ్, రాఘవేందర్ గౌడ్, బిగ్ టివి ఫయాజ్, జీటీవీ ఖాజాపాషా, శ్రీశైలం, సరాపు రమేష్, టీవీ9 శివ, వి6 రాజేష్, టీవీ5 భాను, అరుణ్ కుమార్, ధర్మ పాల్, దర్శనం శంకర్, సురేష్, కొత్తూరు జర్నలిస్టులు భవానీ వేణు, జనార్ధన్, రమేష్, నూర్, మధు, అనిల్, నిరంజన్ నందిగామ జర్నలిస్టులు ఆనంద్, రవి, సంతోష్, తదితర మండలాల జర్నలిస్టులతో పాటు టీఎన్జీవోస్ తాలూకా అధ్యక్షుడు వెంకట్ రెడ్డి, ప్రముఖ వైద్యులు డాక్టర్ ఆనంద్, రాజ్ కుమార్, రవికుమార్, గణేష్ పలువురు ప్రముఖులు హాజరయ్యారు. ఈ వేడుకల్లో మాధురి బృందం ఆలపించిన గీతాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కంట్రీ సైడ్ రిసార్ట్ నిర్వాహకులు ప్రవీణ్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.



అంబేద్కర్ జయంతి సందర్భంగా చేవెళ్ల అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. చేవెళ్ల కు చెందిన 42 మంది రక్తదానం చేశారు.
(ప్రజా జ్యోతి చేవెళ్ల)

## అందరికీ అందుబాటులో ఉంటా

**కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డి**
**చేవెళ్లలో ఎంపీ కార్యాలయాన్ని ప్రారంభించిన రంజిత్ రెడ్డి**

**చేవెళ్ల ఏప్రిల్ 14(ప్రజా జ్యోతి):** చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలందరికీ అందుబాటులో ఉంటానని కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి అన్నారు. చేవెళ్ల మండల కేంద్రంలోని షాబాద్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ ఎంపీ



కార్యాలయాన్ని స్థానిక నాయకులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పార్టీ శ్రేణులకు నాయకులకు అందుబాటులో ఉండేందుకే చేవెళ్ల ప్రాంతంలో పార్టీ కార్యాలయాన్ని ఏర్పాటు చేశానన్నారు. పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో నాయకులు సమన్వయంతో ముందుకు వెళ్లాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాలను ఇంటింటికి తీసుకెళ్లాలని కార్యకర్తలకు సూచించారు. మరోసారి అవకాశం ఇచ్చి నన్ను ఆశీర్వదించాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఇన్చార్జి భీమ్ భరత్, డిసిసి మాజీ అధ్యక్షుడు పడాల వెంకటస్వామి, సున్నపు వసంతం, పిఏసిఎస్ చైర్మన్ దేవర వెంకటరెడ్డి, గోనె ప్రతాప్ రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షుడు ఆగిరెడ్డి, తాజా మాజీ సర్పంచ్ శైలజ ఆగి రెడ్డి, ఎంపిటిసి గుండాల రాములు, సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, కృష్ణారెడ్డి, తాజా మాజీ ఉపసర్పంచ్ గంగి యాదయ్య, టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్, మండల అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి, డిసిసి కార్యదర్శి పెంటయ్య గౌడ్, మండల ఉపాధ్యక్షుడు పాండు యాదవ్, సాయి రెడ్డి, సూర్యాపేట శ్రీనివాస్ గౌడ్, మల్లారెడ్డి,మద్దెల జంగయ్య, చేవెళ్ల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అన్ని వర్గాల వారికి ఆదర్శమూర్తి...

పాపి రెడ్డి నగర్ కంటెస్టెంట్ అధ్యక్షుడు చిట్టి రెడ్డి శ్రీధర్ రెడ్డి..

**కూకట్ పల్లి, ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి) :**



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అన్ని వర్గాల వారికి ఆదర్శమూర్తి అని పాపి రెడ్డి నగర్ కంటెస్టెంట్ అధ్యక్షుడు చిట్టి రెడ్డి శ్రీధర్ రెడ్డి అన్నారు. భారత రాజ్యంగ నిర్మాత ,భారత రత్న డా. బి.ఆర్ అంబేద్కర్ 133 వ జయంతి సందర్భంగా 121 డివిజన్ పరిధిలోని పాపిరెడ్డి నగర్ బస్తీ దవాఖాన వద్ద గల డా. బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి కాలనీ నాయకులతో కలిసి పూలమల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా చిట్టి రెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ మహారాష్ట్రలోని ఒక చిన్న గ్రామంలో జన్మించి ఎన్నో కష్టాలు పడుతూ చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించి, ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని భారత రాజ్యాంగం నిర్మించాడు అంటే సామాన్యమైన వ్యక్తి కాదని అన్నారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన వ్యక్తి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ని గుర్తు చేశారు. కుల, మతాలు లేకుండా ఒకే తాటిపై నిలవాలన్న ఆయన నినాదాన్ని ప్రతి ఒక యువత ఆదర్శంగా తీసుకొని ఆయన ఆశలను కొనసాగించాలని తెలిపారు. ఈ కార్యక్రమములో మాయ రాజయ్య, దొడ్ల రామిరెడ్డి, గడ్డం రాజేశ్వర్ రెడ్డి, ఈ రెడ్డి దేవేందర్ రెడ్డి, వావిళ్ల బుగ్గయ్య, డాకూరి అక్కి రెడ్డి, వంగూరి శరత్ రెడ్డి, కర్ల తిరుపతి రెడ్డి, మాయ బాలనర్సయ్య, రాజ నర్సింహ రెడ్డి, జైపాల్ రెడ్డి, లక్ష్మణ్ మేస్త్రి, రాజు, రవీందర్ మరియు ఇతర నాయకులు పాల్గన్నారు.

## భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్క యువత ఆచరణలో పెట్టాలి..

**దళిత సంక్షేమ సంఘానికి 50వేలు అందించి తన ఆధ్వర్యంలో చాటుకున్న ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి...**

**బాలానగర్, ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి) :** భారత దేశంలోని ప్రతి ఒక్కరు భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశలను ప్రతి ఒక్క యువత ఆచరణలు పెట్టాలని ఏ బ్లాక్ ఉప అధ్యక్షులు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి అన్నారు. భారత రాజ్యంగ నిర్మాత, భారత రత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గం, బాలానగర్ డివిజన్(రాజీవ్ గాంధీ నగర్,బాలానగర్ బస్ స్టాప్,ఫిరోజ్ గూడ)లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం బాలానగర్ దళిత సంక్షేమ సంఘానికి తన వంతుగా కిందటి ఏడాది లాగే రూ. 50,000/- ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, మేడ్చల్ మల్కాజిగిరి డిస్ట్రిక్ట్ ఫిషేర్మన్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల నరేందర్, ఏ బ్లాక్ ఎస్ సి డిపార్ట్మెంట్ ప్రెసిడెంట్ బందీగా బాలనర్సింహ, డివిజన్ ఉపాధ్యక్షులు మాదరి శ్రీనివాస్, ముక్తర్,హేమంత్, ఎడ్ల అశోక్, ధనరాజ్ బాలానగర్ దళిత సంక్షేమ సంఘం సభ్యులు మరియు సీనియర్ నాయకులు,



మహిళా నాయకురాళ్లు, దళిత నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కౌకుంట్లలో అంబేద్కర్ జయంతి వేడుకలు

## అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో గ్రామంలో భారీ ర్యాలీ

**చేవెళ్ల ఏప్రిల్ 14(ప్రజా జ్యోతి):**
చేవెళ్ల మండలం కౌకుంట్ల గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా



నిర్వహించారు. గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం నాయకులు యువకులు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం బాబాసాహెబ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కళాకారులు అంబేద్కర్ పాటలు పాడుతూ ప్రజలను హోరెత్తించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ సంఘం నాయకులు మాట్లాడుతూ... అంబేద్కర్ ఆశయ సాధనలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలన్నారు. అంబేద్కర్ సంఘ నాయకులు ప్రతి ఒక్కరు ఆయన ఆలోచన విధానాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం నాయకులు గ్రామ ప్రజలు అన్ని యువజన సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## ఊరూరా రాజ్యాంగ నిర్మాతకు నీరాజనం

–జై భీమ్ నినాదాలు చేసిన సబండ వర్గాలు

**తాండూర్ ఏప్రిల్ 14 ప్రజా జ్యోతి:–**
భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని ఊరురా ఘన నివాళులు అర్పించారు. మండలంలోని చెంగోల్ కోటబస్పల్లి, మిట్టబస్పల్లి, అంతారం,





మల్కాపూర్, గ్రామలతోపాటు నియోజకవర్గంలోని ఆయా గ్రామాలలో రాజశేఖర్ నిర్మాత విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ భరత దేశానికి అతి పెద్ద లిఖితపూర్ ఒక రాజ్యాంగాన్ని అందించిన మహానీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని చెప్పారు. ఒక వర్గానికో ఒక కులానికో చెందినవాడు కాదని సబండ వర్గాలకు సమన్యాయం చేసిన మహనీయుడని కొనియాడారు. దాటి రచయంగా రూపకల్పయాలతోనే అగ్రకులు మొదలుకొని బలహీన వర్గాల వరకు ఉన్నత పదవులు చేపట్టే భాగ్యం లభించిందన్నారు. ఎంతో మంది ఎస్సీ ఎస్టీ మైనార్టీలకు చెందిన వారు చట్టసభల్లోకి సైతం వెళ్లే అవకాశం ఉందన్నారు. అంతటి గొప్ప మహానుభావుడిని కలిగిన మన దేశం గర్విస్తుందన్నారు. ఇట్టి కార్యక్రమంలో తాండూర్ జెడ్పీటిసి గౌడి మంజుల, బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి జి రాకేష్ గౌడ్,బీఆర్ఎస్ పార్టీ బిసి సెల్ అధ్యక్షుడు ఆర్ సి గౌడ్, మైనార్టీ నాయకుడు హసేన్ పటేల్,మల్కాపూర్ మాజీ సర్పంచ్ విజయలక్ష్మి, వివేకానంద యువజన సంఘం అధ్యక్షుడు గౌడి రాములు,మాజీ ఉపసర్పంచ్ గోవిందు, ప్రవీణ్ కుమార్ గౌడ్,వివిధ గ్రామాలకు చెందిన యువకులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన ఏకైక వ్యక్తి బాబా సాహెబ్ అంబేద్కర్...

## బాలా నగర్ లో ఘనంగా అంబేద్కర్ 133వ జయంతి వేడుకలు...

## హాజరై ఘనంగా నివాళులర్పించిన పలువురు నాయకులు..

**బాలానగర్, ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి) :**
భారతదేశంలో అంతరాణితనం నెలకొన్న నేపథ్యంలో బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి పాట పాడిన ఏకైక వ్యక్తి బాబాసాహెబ్ అంబేద్కర్ అని తెలంగాణ రాష్ట్ర దళిత సంఘం అధ్యక్షులు రాము అన్నారు. భారత రాజ్యాంగ రూపకర్త డా. బీఆర్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకలు బాలానగర్ అంబెడ్కర్ సెంటర్ వద్ద తెలంగాణ దళిత సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ఎమ్మెల్సీ నవీన్ కుమార్, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కూకట్ పల్లి కాంగ్రెస్ ఇంచార్జ్ బండి రమేష్, జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమాకుమార్, కార్పొరేటర్లు ఆవుల రవీందర్ రెడ్డి, పండాల సతీష్ గౌడ్, కే. మహేందర్, మాజీ కార్పొరేటర్ తూము శ్రవణ్ కుమార్, టీపీసీసీ ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం, బీజేపీ రాష్ట్ర సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు, అసెంబ్లీ ఇంచార్జ్ మాధవరం కాంత రావు, కాంగ్రెస్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర రావు, శేరి సతీష్ రెడ్డి, బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, నాగి రెడ్డి, బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి, కొప్పిశెట్టి దినేష్, గాలి బాలాజీ, బిఆర్ఎస్ నాయకులు గొట్టిముక్కల వెంగల్ రావు ఇతర ప్రజా ప్రతినిధులు, రాజకీయ పార్టీ నాయకులు, ప్రజా సంఘాల నేతలు, సంక్షేమ సంఘం సభ్యులు, యువకులు, మహిళామణులు పెద్ద ఎత్తున చేరుకొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే మాధవరం కృష్ణరావు అంబెడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించి అనంతరం మాట్లాడుతూ అంబెడ్కర్ కేవలం ఒక్క జాతికి సంబంధించిన వ్యక్తి కాదని, ఆయన అందరి మనిషని చెప్పారు. బడుగు బలహీన





వర్గాలు, దళిత గిరిజన వర్గాల కోసం ఏ కార్యక్రమం చేసినా, అవన్నీ అంబేద్కర్ ఆలోచన నుంచి వచ్చినవేనని పేర్కొన్నారు. వందకుపైగా దేశాల్లో అంబేద్కర్‌ను ఈ రోజునా గుర్తుచేసుకుంటారని తెలిపారు. తదుపరి కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత భారతీయుల గుండెల్లో చిరస్థాయిగా ఎప్పటికి నిలిచిపోయిన మహనీయుడు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ సంస్కరణలకు అధ్యుడని కొనియాడారు. అంబేద్కర్ బడుగు, బలహీనవర్గాలు, దళితుల సంక్షేమం కోసం పోరాడిన యోధుడని పేర్కొన్నారు. ఆయనలోని నాయకత్వ లక్షణాలను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. తదుపరి ముఖ్యసలహాదారు నల్ల విల్సన్ చేతుల మీదుగా అన్న వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దళిత సంక్షేమ సంఘం అధ్యక్షుడు అధిముల్లా రాము, ప్రధాన కార్యదర్శి గేడిమెట్ల రమేష్, కార్యనిర్వాహక అధ్యక్షురాలు సుంకే దీప్తి, గౌరవ అధ్యక్షుడు సుంకే రామన్, కన్వీనర్ మేడి అశోక్, మీడియా కార్యదర్శి రవి స్టీవెన్సన్, గౌడీ అమర్నాథ్ ఇతర సభ్యులు, శ్రేయోభిలాషులు, స్థానికులు పాల్గొన్నారు.

# అణగారిన వర్గాల గొంతుక బాబాసాహెబ్ అంబేడ్కర్

## కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి

## అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించిన రంజిత్ రెడ్డి

**చేవెళ్ల ఏప్రిల్ 14(ప్రజా జ్యోతి):**
అణగారిన వర్గాల ప్రజల అభివృద్ధి కోసం పోరాటం చేసిన మహనీయులు బాబాసాహెబ్ అంబేద్కర్ అని కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డి అన్నారు.



ఆదివారం అంబేద్కర్ జయంతి సందర్భంగా చేవెళ్ల మండల కేంద్రంలో చేవెళ్ల నియోజకవర్గ ఇన్చార్జి భీమ్ భరత్ తో కలిసి ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన మహోన్నత వ్యక్తి బాబాసాహెబ్ అంబేద్కర్ అని అన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ సమాజంలో బడుగు బలహీనవర్గాలు ఎదుర్కొంటున్న సామాజిక అసమానతలకు వ్యతిరేకంగా పోరాటం చేశారని గుర్తు చేశారు. నవభారత వికాసానికి బాటలు వేసిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అని కొనియాడారు. ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా రాజ్యాంగాన్ని రచించి దేశానికి అందించిన గొప్ప మేధావి అంబేద్కర్ అని అన్నారు. అంబేద్కర్ అడుగు జాడల్లో నడుస్తూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పోరాటం చేస్తానన్నారు. ప్రతి ఒక్కరూ ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయాలని ఆయన అడుగుజాడల్లో



నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ సభ్యుడు చింపుల సత్యనారాయణ, ప్రచార కమిటీ సభ్యులు సున్నపు వసంతం, చేవెళ్ల మాజీ సర్పంచ్ శైలజ ఆగిరెడ్డి, చేవెళ్ల పిఏసిఎస్ చైర్మన్ దేవర వెంకటరెడ్డి, డిసిసి ముడిమ్యాల మాజీ సర్పంచ్ పడాల ప్రభాకర్ డిసిసి ఉపాధ్యక్షుడు బండారి ఆగిరెడ్డి, సాయి రెడ్డి మండల అధ్యక్షులు వీరేందర్ రెడ్డి ఎంపిటిసి గుండాల రాములు,బురాన్ సురేష్, అశోక్, వనం లక్ష్మి కాంత్ రెడ్డి, మద్దెల జంగయ్య శ్యాం రాజ్, మాసన్న గారి మాణిక్యరెడ్డి, కుర్వ మల్లేష్, ఖదీర్, పొట్ట దయాకర్, తలారి శివ, ముడిమ్యాల జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**యాలాల్ ఏప్రిల్ 14 ప్రజా జ్యోతి**
అంబేద్కర్ జయంతి సందర్బంగా యాలాలలో జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ జెడ్పీటిసి సిద్రాల శ్రీనివాస్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి రాజ్యాంగ నిర్మాతకు ఘనంగా నివాళి అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..అంబేద్కర్ బోధించు, సమీకరించు, పోరాడు అనే స్ఫూర్తితోనే ముందుకు సాగుతున్నామన్నారు. అంబేద్కర్ కేవలం ఒక్క జాతికి సంబంధించిన వ్యక్తి కాదని, ఆయన అందరి మనిషని చెప్పారు. ఆరోజు మహాత్మ గాంధీతో పోల్చి చూడదగిన గొప్ప నాయకుడన్నారు. బడుగు బలహీన వర్గాలు, దళిత గిరిజన వర్గాల కోసం ఏ కార్యక్రమం చేసినా.. అవన్నీ అంబేద్కర్ ఆలోచన నుంచి వచ్చినవేనని పేర్కొన్నారు. వందకుపైగా దేశాల్లో అంబేద్కర్‌ను గుర్తుచేసుకుంటారని తెలిపారు. బ్రిటీష్ పాలకుల కబంధ హస్తాల నుంచి దేశమంతా స్వేచ్ఛావాయువుల కోసం తపిస్తోన్న స్వాతంత్ర్యోద్యమ కాలంలో బడుగు, బలహీన వర్గాల సామాజిక, రాజకీయ హక్కుల కోసం నిరంతర పోరాటం చేసిన ధీశాలి అంబేద్కర్ అన్నారు. మహాత్మాగాంధీ నేతృత్వంలో సాగిన భారతస్వాతంత్ర్య ఉద్యమానికి సమాంతరంగా, దేశంలో సామాజిక అణచివేతను సవాలు చేసిన వాళ్లలో అంబేద్కర్ ప్రముఖంగా వినిపిస్తారన్నారు. సామాజిక రంగంపై అంబేద్కర్ చూపిన బలమైన ముద్ర భారతదేశ రాజ్యాంగ రచనా సమయంలో పౌరులందరి సామాజిక, రాజకీయ సమానత్వం పట్ల విస్తృతమైన ఆమోదానికి వీలు కల్పించిందన్నారు. ఈ కార్యక్రమంలో. జిల్లా కెవిపిఎస్ అధ్యక్షులు మల్కయ్య వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బుగ్గప్ప నర్సింలు యాదప్ప రాజు తదితరులు పాల్గొన్నారు



# రైతులకు ఇచ్చిన హామీలపై సీఎం రేవంత్ రెడ్డిని ప్రశ్నిస్తూ పోస్ట్ కార్డు ఉద్యమం చేపట్టండి

-రైతు రుణమాఫీ, 500బోనస్ పై ప్రశ్నించండి

-లేఖలు రాయడంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు రైతులకు సహకరించండి

- రైతులు తక్కువ ధరకు పంటను అమ్మి నష్టపోవద్దు, మద్దతు ధరకే వరిపంటను అమ్మాలి

- ఈనెల16 న జహీరాబాద్, మెదక్ పార్లమెంట్ల అభ్యర్థుల గెలుపు కోసం బిఆర్ఎస్ పార్టీ భారీ బహిరంగ సభ

- రైతులు, మహిళలు, యువత పెద్ద ఎత్తున పాల్గొని సభను విజయవంతం చేయాలని పిలుపు

-మాజీ మంత్రి సిద్దిపేట ఎంఎల్ఎ హరీష్

**అందోల్, ఎప్రిల్ 14( జ్యోతిన్యూస్):** కాంగ్రెస్ పార్టీ రైతులకు ఇచ్చిన హామీలపై సీఎం రేవంత్ రెడ్డిని ప్రశ్నిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా పోస్ట్ కార్డు ఉద్యమం చేపట్టాలని మాజీ మంత్రి సిద్దిపేట ఎంఎల్ఎ



హరీష్ రావు పిలుపునిచ్చారు. పార్లమెంట్ శంఖారావంలో భాగంగా ఈనెల16 న జహీరాబాద్, మెదక్ పార్లమెంట్ల అభ్యర్థుల గెలుపు కోసం బిఆర్ఎస్ పార్టీ అందోల్ నియోజకవర్గ పరిధిలోని తాడ్దాన్ పల్లి చౌరస్తా వద్ద నిర్వహించే భారీ బహిరంగ సభ కోసం జరుగుతున్న ఏర్పాట్లను ఆదివారం పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హరీష్ మాట్లాడుతూ పార్లమెంట్ శంఖారావంలో భాగంగా ఈనెల16 న సాయంత్రం 5:30గంటలకు బిఆర్ఎస్ పార్టీ నిర్వహిస్తున్న భారీ బహిరంగసభను రైతులు, మహిళలు, యువకులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని హరీష్ రావు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు రైతు సమస్యలపై స్పందిస్తూ రైతులు ఎవరు తక్కువ ధరకు పంటను కల్లాలవద్ద అమ్ముకోవద్దని సూచించారు. ప్రస్తుతం 2,203 రూపాయల మద్దతు ధర ఉన్నదని, రైతులంతా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల వద్దనే తమ పంటను అమ్ముకోవాలని అన్నారు. మద్దతు ధరతో పాటు కాంగ్రెస్ ఇస్తానన్న 500రూ. బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేసారు. రైతులకు అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకోమని, అవసరమైతే సెక్రటేరియట్ ను ముట్టడించి మద్దతు ధర వచ్చేలా రైతులకు బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని, ఆరుగాలం కష్టపడ్డ రైతులకు మద్దతు ధర దక్కాల్సిందే అని అందుకోసం రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో మాత్రమే తమ పంట అమ్ముకొని మద్దతు ధర పొందాలని తొందరపడి తక్కువ ధరకు పంట నమ్మి నష్టపోవద్దని రైతులను కోరారు. టిఆర్ఎస్ పార్టీ తప్పకుండా రైతులకు అండగా ఉంటుందని రైతులు పోస్ట్ కార్డు ఉద్యమం చేపట్టి 100రోజుల్లో కాంగ్రెస్ అమలు చేస్తానన్న రైతు రుణమాఫీ గురించి, వరి మొక్కజొన్న శనగలకు 500రూ. బోనస్ పై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పశ్నించాలని పిలుపునిచ్చారు. పార్లమెంట్ ఎన్నికల్లోపు రైతులకు మద్దతుధరతో పాటు రుణ మాఫీ ఇవ్వాలని, లేదంటే పార్లమెంట్ ఎన్నికల్లో గుణపాఠం తప్పదని రేవంత్ రెడ్డిని హెచ్చరించారు. పార్లమెంట్ ఎన్నికలకు నెల రోజుల సమయం ఉంది ఈలోగా చేస్తానన్న రుణమాఫీ, ఇస్తానన్న 500రూ. బోనస్ ఎప్పుడు ఇస్తుందో నేరుగా ప్రభుత్వాన్ని ప్రశ్నించాలని, రైతుల చేత లేఖలు రాయించడంలో టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు రైతులకు సహకరించాలి అని సూచించారు. రైతులకు మేలు జరిగే విషయంలో టిఆర్ఎస్ ఎల్లప్పుడూ సహకరిస్తుంది ఎన్నికల కమిషన్ కు ఎప్పుడు కంప్లైంట్ చేయదు. కాంగ్రెస్ అమలు చేస్తానన్న గ్యారంటీలు 100 రోజులు పూర్తయినా చేయలేదు ఎన్నికలు కోడ్ కూడా అడ్డం రాలేదు. వంద రోజుల తర్వాతే ఎన్నికల కోడ్ వచ్చింది. అయినా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన రుణమాఫీ హామీ, 500 బోనస్ వంటి హామీలు నెరవేర్చలేదు. ప్రభుత్వం దిగివచ్చి రైతులకు మేలు చేస్తే సంతోషిస్తామన్నారు.

# అలంకార ప్రాయంగా మీడియా అక్రిడేషన్ కార్డులు

## సచివాలయంలో జర్నలిస్టులకు నో ఎంట్రీ: సీనియర్ జర్నలిస్ట్ కెవి.రమణారావు

## పాత్రికేయులు చేస్తున్న సేవలను గుర్తించాలని విజ్ఞప్తి

**హైదరాబాద్, ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి) :** ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిలా అహర్నిశలు పనిచేస్తూ ప్రజల బాగుకోరే జర్నలిస్టులు ఉన్నత భావాలతో ప్రజలతో మమేకమై ప్రజల సంక్షేమానికి ఎంతో కృషి చేస్తున్నారు. ప్రభుత్వ,రాజకీయ నాయకుల తప్పులను ఎండగడుతూ ఎప్పటి కప్పుడు ప్రజలకు తెలియజేసేలా రాత్రనకా పగలనకా తన కుటుంబాన్ని సైతం పక్కనపెట్టి వివిధ రాజకీయ, ప్రభుత్వాధికారుల ఒత్తిడులను తట్టుకొని ఎన్నో బాధలు పడుతూ కేవలం సమాజ శ్రేయస్సుకు జర్నలిస్టు కష్టపడతాడు అయినా ఫలితం మాత్రం శూన్యం, జీతాలు వుండవు వున్నా చాలా తక్కువ. 'పేరు గొప్ప ఊరు దిబ్బ' అన్న నానుడి జర్నలిస్టులకు సరిగ్గా సరిపోతుంది. ప్రతి రాజకీయ నాయకునికి తను ప్రజలకు చేస్తున్న వివిధ సంక్షేమ కార్యక్రమాలు, వివిధ ప్రజా కార్యక్రమాలు ప్రజలకు చేరాలంటే జర్నలిస్టు కావాలి వివిధ ప్రజా సంక్షేమ, ప్రభుత్వ కార్యక్రమాలు ప్రజలకు సక్రమంగా చేరాలంటే జర్నలిస్టుల పాత్ర అమోఘం, కొంతమంది నాయకులు,అధికారులు, అసాంఘీక కార్యకలాపాలు చేసేవారు డబ్బు వ్యామోహంతో అధికార దుర్వినియోగం చేస్తున్నారు వారి తప్పులను ఎత్తి చూపే ప్రయత్నం చేసినా ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసే వారి పేర్లను బయట పెట్టినా జర్నలిస్టులకు బెదిరింపులు దౌర్జన్యాలు, దాడులు తప్పవు. సరే అసలు విషయానికి వద్దాం... ప్రెస్ అంటే ఫోర్త్ ఎస్టేట్ అన్న విషయం అందరికి తెలిసిందే ముఖ్యమంత్రి, మంత్రులు, వివిధ విభాగాల ప్రజానాయకులు, వివిధ విభాగాల ప్రభుత్వాధికారులు, ప్రజల సంక్షేమానికి, అభివృద్ధికి, రక్షణకు, అత్యవసర పరిస్థితులలో చేపట్టే వివిధ రకాలైన ప్రజా సంక్షేమ పనులు వాటికి కేటాయించిన నిధులు దుర్వినియోగం కాకుండా, దుర్వినియోగం జరిగినా ప్రజలకు చేరవేసే బాధ్యత వివిధ పత్రికలు, ఛానల్లు వాటిలో పనిచేసే జర్నలిస్టులపై ఆధార పడివుంటుంది. ప్రభుత్వ నిధులు దుర్వినియోగం జరిగినా వివిధ అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు చేరవేసే భాధ్యత పాత్రికేయులదే. ప్రభుత్వం తరపున జర్నలిస్టులకు వారి విధులను ఎటువంటి ఆటంకం కలుగకుండా చేసుకోటానికి వీలుగా అక్రిడేషన్ కార్డుల పేరిట గుర్తింపు కార్డులను వివిధ పత్రికలలో ఛానళ్లలో పని చేసే వారికి ప్రభుత్వం ఇస్తుంది. ఈ కార్డును ఉపయోగిస్తూ వివిధ ప్రాంతాలలో వున్న ప్రభుత్వ కార్యాలయాలను సందర్శించి అక్కడ ప్రజలకు ఏమైనా నష్టం, ఇబ్బంది పెట్టే వార్తలను, ప్రజాధనం



వృధా జరిగే(జరిగిన) వార్తలను, పత్రికలు, ఛానెళ్ల ద్వారా ప్రజలకు తెలియజేయడం పాత్రికేయుల భాధ్యత. పాత్రికేయులకు అక్రైడేషన్ ఓ గుర్తింపు కార్డు అయినప్పటికీ గత ప్రభుత్వం సచివాలయంలోకి జర్నలిస్టులను అనుమతించలేదు, వెళ్ళాలంటే క్యూలో నిలబడి పాస్ తీసుకుని నడచుకుంటూ లోపలికి వెళ్ళాలి అంటే పాత్రికేయులకు గత ప్రభుత్వం ఇచ్చిన విలువ ఏమిటో తెలిసిపోతుంది. ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వమైనా జర్నలిస్టులను వారి ప్రాముఖ్యతను గుర్తిస్తూ తగు చర్యలు తీసుకొని క్రింది సమస్యలను సత్వరమే పరిష్కరించాలని మనవి. జర్నలిస్ట్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి, జర్నలిస్టులకు పెన్షన్ ఇవ్వాలి, అక్రీడేషన్ కలిగిన ప్రతి జర్నలిస్టును వారి వారి వాహనములతో పాటు సచివాలయంలోకి వెంటనే అనుమతించేలా చర్యలు తీసుకోవాలి, కొన్ని సంవత్సరాలుగా ఇంటి స్థలాలు కేటాయిస్తామని హామీలు తప్ప అమలు శూన్యం ఈ విషయంలో ప్రభుత్వం సత్వర చర్యలు తీసుకోవాలి, జర్నలిస్టులకు మెట్రో పాసులు ఇప్పించాలి, జర్నలిస్టు పిల్లలకు ఉచితంగా ప్రైవేటు స్కూళ్ళలో చదువుకునే అవకాశం కల్పించాలి, అసెంబ్లీ పాసులు ఇవ్వాలి, జర్నలిస్టులపై దాడులు చేస్తున్న వారిని, దుర్భాషలాడే వారిని కటినంగా శిక్షించాలి, చిన్న, పెద్ద అని తేడా లేకుండా ప్రతి పేపర్, ఛానల్ వారిని ప్రెస్ మీట్ కు అనుమతించాలి, అత్యవసర ఆరోగ్య సేవలు,వివిధ ఆరోగ్య పరీక్షలు ప్రభుత్వ, ప్రైవేటు హాస్పిటల్స్ లో అందేలా చూడాలి, దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలతో బాధపడేవారికి, ప్రమాద వశాత్తూ గాయపడ్డ వారికి ఆర్థిక సహాయం అందేలా చూడాలి, ప్రతి జర్నలిస్టుకు ఆరోగ్య, ప్రమాద, జీవిత భీమాలు ప్రభుత్వమే చేయించాలని కెవి.రమణారావు డిమాండ్ చేశారు.

## మానవత్వం చాటిన బీబీ పాటిల్

**అందోల్, ఎప్రిల్ 14 (ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా అందోల్ మండలం అల్మాయి గ్రామం వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. బైక్ పై వెళ్తున్న ఇద్దరు లింగాపూర్ వాస్తవ్యులు గాయాలతో రోడ్డు పై పడిపోయారు. అటుగా వెళు



్తున్న ఎంపీ బీబీ పాటిల్ గమనించి, ఘటన స్థలానికి హుటాహుటిన వెళ్లి పరిస్థితిని తెలుసుకుని వైద్యశాఖ సిబ్బందికి సమాచారం తెలియజేసి కొద్ది నిమిషాలల్లో మూడు అంబులెన్సులను రప్పించి క్షతగాత్రులను స్వయంగా ఆసుపత్రికి తరలించి తన మానవతా వాదాన్ని చాటుకున్నారు. ఈ విషయాన్ని పోలీసు శాఖ అధికారులకు తెలియజేసి ఈ ఘటనకు సంబంధించి విచారణ చేయాలనీ ఆదేశాలు జారీ చేశారు.



సంఘం రాష్ట్ర అధ్యక్షులు మల్కి భీమ్ రాజ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో షాబాద్ నర్సింలు పోచయ్య గౌడ్ చంద్రశేఖర్ రామచంద్రయ్య శ్రీనివాస్ గౌడ్ బాలస్వామి బుచ్చయ్య శివ పాల్గొన్నారు.

ప్రజా జ్యోతి చేవెళ్ల

## పులిమామిడి గ్రామం వద్ద ఒరిగిన మెయిన్ లైన్ విద్యుత్ స్తంభం

-ఒరిగిన స్తంభాలపై అధికారుల నిర్లక్ష్యం ఎందుకు...?

**నవాబుపేట్ ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి)** నవాబుపేట్ మండల పరిధిలోని ఫుల్ మామిడి గ్రామం వద్ద విద్యుత్ స్తంభాలు నేలకు ఒరగడానికి సిద్ధంగా ఉన్నాయని గ్రామ ప్రజలు తెలిపారు. గ్రామ ప్రజలు తెలిపిన వివరాల ప్రకారం పులిమామిడి గ్రామంలో లోపలికి విద్యుత్ సరఫరా ఈ స్తంభాల నుంచే ఉందని తెలిపారు. ఈ స్తంభాలు కొన్ని నెలలుగా ఒరిగిన



అధికారులు మాత్రం చోద్యం చూస్తున్నారని అంటున్నారు. ఈ స్తంభాలు నేలపడితే గ్రామంలోకి వచ్చే కరెంటు సరఫరా నిలిచిపోతుందని అంటున్నారు. సమస్య తలెత్తకముందే అధికారులు పరిష్కరించవలసింది పోయి ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని గ్రామస్తులు అన్నారు. ఈ సమస్య రాకుండా విద్యుత్ స్తంభాలని సరిచేసి గ్రామానికి వచ్చే విద్యుత్ సరఫరా అంతరాయం కలగకుండా చూడాలని గ్రామస్తులు అధికారులకు విజ్ఞప్తి చేశారు.

## గంజాయి పౌడర్ ను పట్టుకున్న సైబరాబాద్ ఎస్ఓటి పోలీసులు

**జగద్గిరిగుట్ట పోలీసులతో కలిసి మాదాపూర్ ఎస్ఓటి టీం పట్టుకున్నారు**

**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 14(ప్రజాజ్యోతి):** విశ్వసనీయ సమాచారం మేరకు ఎస్ఓటి మాదాపూర్ టీం, జగత్ గిరిగుట్ట పోలీసులు.. కలిసి జగత్ గిరిగుట్ట లోని రోడ్డు నెంబర్ 1 లో జయశ్రీ ట్రేడర్స్ కిరాణాదుకాణం లో సోదాలు నిర్వహించి దుకాణం లో అమ్ముతున్న160 ప్యాకెట్ల గంజాయి చాక్లెట్లు 26 కేజీలు, 4 కేజీల గంజాయి పొడిని స్వాధీనం చేసుకుని దుకాణ యజమాని మనోజ్ కుమార్ అగర్వాల్ ను అదుపులోకి తీసుకోవడం జరిగింది. విచారణలో గంజాయిచాక్లెట్స్, గంజాయి పొడిని కొలకత్తా కు చెందిన మోహన్ అనే వ్యాపారి కొలకత్తా నుండి రెగ్యులర్ గా సప్లయి చేస్తున్నట్లు తెలుసింది. ఒక ప్యాకెట్లో 40 చాక్లెట్లు. ఒక్కో ప్యాకెట్ ధర రూ. 1,000/-.ఒక్కో చాక్లెట్ ధర రూ. 40/-160 ప్యాకెట్ల లోని 6,400 చాక్లెట్లు ధర రూ. 2,56,000/-. 4 కేజీ ల గంజాయి పొడి ధర ఏ రూ 10,000/-.కేసును జగత్ గిరిగుట్ట పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



## శేరిలింగంపల్లి లో భారీ మెజారిటీతో గెలిచి కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం: వి.జగదీశ్వర్ గౌడ్

**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 14(ప్రజాజ్యోతి):** చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి శ్రీ.డాక్టర్.జి.రంజిత్ రెడ్డి గారికి సంపూర్ణ మద్దతుగా నిలుస్తున్న శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలు ముక్తకంఠంతో



కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థికి ఓటు వేసి గెలిపిస్తామని తెలిపారు. ఆదివారం శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని పాపిరెడ్డి కాలనీలో ఇంటింటికి ప్రచారంలో పాల్గొన్నారు శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్,ఎం.బి.సి డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ జేరిపేటి జైపాల్,ఎంపీ అభ్యర్థి డాక్టర్.జి.రంజిత్ రెడ్డి సతీమణి.సీత రంజిత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు,నాయకులు,కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు.పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు కోరారు,తెలంగాణ రాష్ట్రం మన సీఎం.ఏ.రేవంత్ రెడ్డి నాయకత్వంలో అభివృదే ప్రధాన ఎజెండాగా ముందుకు సాగుతున్నారని,చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థిని గెలిపిస్తే నియోజకవర్గన్ని మరింత అభివృద్ధి చేసుకునే అవకాశం ఉందని ప్రజలను కోరారు.

## నేటి నుండి వారం పాటు అగ్నిమాపక వారోత్సవాలు

-అగ్ని ప్రమాదాలు నివారణపై అవగాహన సదస్సులు
-భారత రాజ్యాంగ నిర్మాతకు ఘన నివాళులు
-స్టేషన్ ఇన్చార్జి ఏ గోపాల్

తాండూర్ ఏప్రిల్ 14 ప్రజా జ్యోతి:- నేటి నుండి వారం పాటు ఆజ్ఞాపక వారోత్సవాలు జరుగుతాయని అగ్నిమాపక కేంద్రం స్టేషన్ ఇంచార్జి ఏ గోపాల్ ఒక ప్రకటనలో వెల్లడించారు.నేటి నుండి ఈ నెల 20 వరకు వారోత్సవాలు జరుగుతాయని





చెప్పారు. ప్రస్తుతం వేసవిలో అగ్ని ప్రమాదాలు సంభవించిన సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన సదస్సులు నిర్వహిస్తామని అన్నారు. మొదటి రోజు ఆదివారమున అమరవీరుల జ్ఞాపకార్థం జెండాను ఆవిష్కరించడంతోపాటు వారి మరణం పట్ల మౌనం పాటించి నివాళులర్పించామని చెప్పారు. అగ్ని ప్రమాదాలు సంభవించిన సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఉపయోగించే వస్తు సామాగ్రిపై స్థానిక ప్రజలకు అవగాహన కల్పించామని పేర్కొన్నారు. ఇట్టి కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది అమర్నాథ్ రెడ్డి సునీల్ కుమార్,శ్రీనాథ్, నర్సిములు,రఘుపతి రెడ్డి,తుకారాం, మధుసూదన్ రెడ్డి,ఎండి వాజీద్ లు ఉన్నారు.

## అంబేద్కర్ ఆశయ సాధన కోసం పోరాడడమే ఆయనకు మనం అందించే నిజమైన నివాళి

### -అందోల్ మండల బిజెపి అధ్యక్షులు శివచందర్

**అందోల్, ఎప్రిల్ 14(ప్రజాజ్యోతి)**

అంబేద్కర్ చూపిన మార్గంలో మనమంతా నడుచుకుంటూ సమాజంలో మార్పు కోసం ప్రయత్నం చేయడమే ఆ మహనీయునికి మనం సమర్పించే నిజమైన నివాళి అని అందోల్ మండల బిజేపి పార్టీ అధ్యక్షులు శివచందర్ పాటిల్ పేర్కొన్నారు.

అంబేద్కర్ జయంతి సందర్భంగా అందోల్ మండలం రాంసాన్ పల్లి గ్రామ యువకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి జయజయ నినాదాల నడుమ అంబేద్కర్ జయంతి వేడుకను ఆదివారం గణంగా నిర్వహించారు. గ్రామంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద జరిపిన వేడుకల్లో పాల్గొన్న అందోల్ మండల బిజేపి పార్టీ అధ్యక్షులు శివచందర్ మాట్లాడుతూ 1891 ఎప్రిల్ 14 న మధ్యప్రదేశ్ లోని దళిత కుటుంబంలో జన్మించిన భీంరావ్ రాంజీ అంబేద్కర్ తన జీవితపు తొలినాల్లలో వివక్షకు గురయినాడని, అనేక అవమానాలను ఎదుర్కొంటూనే ఉన్నత చదువులు పూర్తిచేసాడని, ఆనాటి సమాజ స్థితిగతుల పట్ల సమాజంలోని అసమానతలను, సామాజిక రుగ్మతలను రూపుమాపడానికి పోరాడిన ఆ మహనీయుడు స్వతంత్ర భారతావనికి దిక్సూచి అయిన భారత రాజ్యాంగాన్ని రూపొందించిన వారిలో కీలకమైన వ్యక్తి అని అన్నారు. డ్రాఫ్టింగ్ కమిటీ చైర్మన్ గా భారత రాజ్యాంగం నిర్మాణ సమయంలో వివిధ సమావేశాల్లో ప్రసంగించి తన ఆలోచనలతో అందరినీ ప్రభావం చేసిన గొప్ప వ్యక్తి అంబేద్కర్ అని కొనియాడారు. అయితే నేటి సమాజంలో ఆ మహనీయుని జయంతులు, వర్ధంతులు తప్ప వారు సూచించిన మార్గంలో పయనించడంలేదని ఇది హేయమైన చర్య అని, భారతరత్న అంబేద్కర్ చూపిన బాటలో వారి ఆశయాల సదన కోసం మనమంతా కలసికట్టుగా



పోరాడినపుడు మాత్రమే ఆయనకు మనం అందించే నిజమైన నివాళి అని అన్నారు. కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘసభ్యులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 14 (ప్రజాజ్యోతి):** డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 133వ జయంతి పురస్కరించుకొని శేరిలింగంపల్లి డివిజన్ లోని గోపినగర్ దర్గా,రాజీవ్ గృహకల్ప వద్ద రాగం దంపతులచే తమ సొంత ఖర్చులతో నిర్మించినటువంటి



గోపినగర్ అంబేద్కర్ భవన్ యందు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా విచ్చేసి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా గోపినగర్ దర్గా వద్ద ఏర్పాటుచేసిన మెడికల్ క్యాంపు ను ప్రారంభించారు. ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించడం అభినందనీయమని అన్నారు. ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం గోపినగర్ అంబేద్కర్ భవన్ యందు అంబేద్కర్ జయంతి సందర్భంగా ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమమును కార్పొరేటర్ ప్రారంభించి స్వయంగా ప్రజలకు వడ్డించారు.

అంబేద్కర్ జయంతి సందర్భంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ.. వారిని స్మరించుకొని వారి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవటం ప్రతిఒక్కరి బాధ్యత అన్నారు. అంబేద్కర్ స్ఫూర్తితో గత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దళితుల సంక్షేమానికి ఎన్నో పథకాలను తీసుకువచ్చి దళితుల సాధికారతకు పాటుపడిందని,దళిత బంధుతో విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చిందని అన్నారు.అన్ని వర్గాల ప్రజలకు అభివృద్ధి ఫలాలు ఎలా అందాలో గొప్ప నిర్దేశం చేసిన వ్యక్తి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని అన్నారు.వారి కీర్తికి గుర్తింపుగా హైదరాబాద్ లో 125 అడుగుల విగ్రహాన్ని నిర్మించి గౌరవిస్తుందన్నారు. అంబేద్కర్ ఒక జాతికి చెందిన వ్యక్తి కాదని అన్ని వర్గాల ఆరాధ్య దైవమన్నరు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చూపిన స్ఫూర్తితో ప్రతిఒక్కరు వారి అడుగుజాడల్లో నడవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్,వార్డ్ మెంబర్ శ్రీకళ, ప్రొఫెసర్ పసునూరి రవీందర్,సీనియర్ పాత్రికేయులు వినయ్ గౌడ్,గోపినగర్ దర్గా: ముసలయ్య,హనుమంతురావు,దస్తగీర్, రామమూర్తి, జగదీష్, సుభాష్ రవి, శంకర్, రజాక్, ఖాజా,రియాజ్,ఇజాజ్, గఫూర్,అబ్దుల్ గని, ఇర్ఫాన్, ఇలియాస్,వెంకటేష్, ఏసు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**యాలాల్ ఏప్రిల్ 14 ప్రజా జ్యోతి**

అంబేద్కర్ జయంతి సందర్భంగా యాలాలలో జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ జెడ్పిటిసి సిద్ధాల శ్రీనివాస్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి రాజ్యాంగ నిర్మాతకు ఘనంగా నివాళి అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అంబేద్కర్ బోధించు, సమీకరించు, పోరాడు అనే స్ఫూర్తితోనే ముందుకు సాగుతున్నామన్నారు. అంబేద్కర్ కేవలం ఒక్క జాతికి సంబంధించిన వ్యక్తి కాదని, ఆయన అందరి మనిషని చెప్పారు. ఆరోజు మహాత్మ గాంధీతో పోల్చి చూడదగిన గొప్ప నాయకుడన్నారు. బడుగు బలహీన వర్గాలు, దళిత గిరిజన వర్గాల కోసం ఏ కార్యక్రమం చేసినా.. అవన్నీ అంబేద్కర్ ఆలోచన నుంచి వచ్చినవేనని పేర్కొన్నారు. వందకుపైగా దేశాల్లో అంబేద్కర్‌ను గుర్తుచేసుకుంటారని తెలిపారు.బ్రిటీష్ పాలకుల కబంధ హస్తాల నుంచి దేశమంతా స్వేచ్ఛావాయువుల కోసం తపిస్తోన్న స్వాతంత్ర్యోద్యమ కాలంలో బడుగు, బలహీన వర్గాల సామాజిక, రాజకీయ హక్కుల కోసం నిరంతర పోరాటం చేసిన ధీశాలి అంబేద్కర్ అన్నారు.



మహాత్మాగాంధీ నేతృత్వంలో సాగిన భారతస్వాతంత్ర్య ఉద్యమానికి సమాంతరంగా, దేశంలో సామాజిక అణచివేతను సవాలు చేసిన వాళ్లలో అంబేద్కర్ ప్రముఖంగా వినిపిస్తారన్నారు. సామాజిక రంగంపై అంబేద్కర్ చూపిన బలమైన ముద్ర భారతదేశ రాజ్యాంగ రచనా సమయంలో పౌరులందరి సామాజిక, రాజకీయ సమానత్వం పట్ల విస్తృతమైన ఆమోదానికి వీలు కల్పించిందన్నారు. ఈ కార్యక్రమంలో. జిల్లా కెవిపిఎస్ అధ్యక్షులు మల్కయ్య వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బుగ్గప్ప నర్సింలు యాదప్ప రాజు తదితరులు పాల్గొన్నారు

## డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్దాం

**ముడిమ్యాల పిఎసిఎస్ చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి**

**ఆల్ ఇండియ అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు**

**చేవెళ్లఏప్రిల్ 14(ప్రజా జ్యోతి):**

ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం



రంగారెడ్డి జిల్లా కోశాధికారి యంజాల వినోద్ ఆధ్వర్యంలో ముడిమ్యాల గ్రామంలోని అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ శేరి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ పడాల ప్రభాకర్, చేవెళ్ల మండలం మైనార్టీ సెల్ ఎండి వాజిద్,కాంగ్రెస్ పార్టీ బిసి సెల్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, చేవెళ్ల మార్కెట్ కమిటీ డైరెక్టర్ గోనె కరుణాకర్ రెడ్డి, ముడిమ్యల పిఎసిఎస్ డైరెక్టర్ పడాల రాములు,బిఆర్ఎస్ నాయకులుశేరి రాజు, వంగ శ్రీధర్ రెడ్డి, వార్డు సభ్యులు రవీందర్, ఊరడి వెంకటేష్, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి మహేష్, జిల్లా అధ్యక్షులు బేగరి ప్రభాకర్, జిల్లా ఉపాధ్యక్షులు బుడ్డనోళ్ల కృష్ణ ప్రసాద్, చేవెళ్ల నియోజవర్గ అధ్యక్షులు ఏర్పుల యాదగిరి, చేవెళ్ల మండలాధ్యక్షులు మల్లెపల్లి శ్రీనివాస్, గ్రామ ప్రజలు ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘము నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నవాబుపేట్ మండల కేంద్రంలో ప్రశాంతంగా ముగిసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133 జయంతి

**నవాబుపేట్ ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి)** మండల కేంద్రంలోని ఆయా గ్రామాలలో ఆదివారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఘనంగా నిర్వహించడం జరిగింది. మండల కేంద్రంలో అంబేద్కర్ సంఘం అధ్యక్షులు ఆనందం ఉ పాధ్యక్షులు దళితరత్న అవార్డు గ్రహీత బి శివరాజ్ ఆధ్వర్యంలో పూలమాలతో నివాళులర్పించారు. లింగంపల్లి గ్రామంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు %జ% కిష్టయ్య మాదిగ ఆధ్వర్యంలో అంబేద్కర్ నివాళులర్పించారు. పుల్లపల్లి గ్రామపంచాయతీ పరిధిలో అంబేద్కర్ యువజన సంఘం మరియు మాజీ సర్పంచి నరసింహ రెడ్డి ఆధ్వర్యంలో అంబేద్కర్ కు పూలమాలతో నివాళులర్పించడం జరిగింది. ఈ విధంగా మండల పరిధిలో ఆయా గ్రామాలలో ప్రశాంతంగా అంబేద్కర్ జయంతిని జరుపుకోవడం జరిగిందని





ఆయా గ్రామాల ప్రజలు తెలిపారు. ఈ సందర్భంగా దళిత రత్న అవార్డు గ్రహీత నవాబుపేట్ అంబేద్కర్ సంఘం ఉ పాధ్యక్షులు బి శివరాజ్ మాట్లాడుతూ నారే గూడ గ్రామంలో భీమ్ దీక్ష 31 రోజు పాటు కొనసాగించి నేడు పూర్తయిందని తెలిపారు. ఈ దీక్షలో భాగంగా వస్త్రాలంకరణ ముఖ్యమని కాదు కానీ అంబేద్కర్ ఆశయాలను ఆయన భావజాలాలను ఆయన చేసిన త్యాగాలను ఒక్కొక్క రోజు బీమ్ దీక్షలో వివరించడం జరిగిందని తెలిపారు. కోట్ల మంది గుండెల్లో స్థానం సంపాదించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని జరుపుకోవడం చాలా అదృష్టం అన్నారు. బడుగు బలహీన వర్గాల కోసం భారతదేశ అభివృద్ధి కోసం ఆయన చేసిన త్యాగము మరువలేనిది అన్నారు. ఈరోజు మనము ఈ స్వేచ్ఛ స్వాతంత్రాన్ని సమానత్వాన్ని మన హక్కులని అనుభవిస్తున్నామంటే ఆయన రాజ్యాంగము ద్వారా మనకు అందించిన గొప్ప త్యాగమూర్తి అని కొనియాడారు. ఆయన ఆశయాలను నెరవేర్చవలసిన బాధ్యత మనపైనే ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పరమయ్య, శివ కుమార్, కృష్ణ, సదానంద్, జాన్, చంద్రశేఖర్, రత్నం పూలపల్లి గ్రామంలో మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి ,క్రాంతి యువజన సంఘం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వై మహేందర్రెడ్డి ,రాజిరెడ్డి, కృష్ణారెడ్డి, పాండురంగారెడ్డి మరియు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

## దుర్గంచెరువులోఘనంగాఅంబేద్కర్ జయంతి వేడుకలు

**మోమిన్ పేట్ ఏప్రిల్ 14(ప్రజా జ్యోతి)**



మోమిన్ పేట్ మండల పరిధిలో వలుగ్రామాలలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఎంతో సంతోషంగా జరుపుకున్నారు. దుర్గం చెరువు గ్రామంలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు అధ్యక్షులు కే శంకర్ సెక్రెటరీ ఎం మహేందర్. అంబేద్కర్ యూత్ సభ్యులు మాజీ సర్పంచులు పట్లోళ్ల హరి శంకర్ . మాజీ సర్పంచ్.వేమారెడ్డి వివిధ పార్టీ నాయకులు సత్యనారాయణ గౌడ్ గొల్ల శ్రీనివాస్ వార్డ్ మెంబర్ మాజీ దేవాలయ చైర్మన్ శివకుమార్. ఫీల్డ్ అసిస్టెంట్ జనార్ధన్. పల్లె ఆనందం. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేసి ఒకరికి ఒకరుప్రేమసంబరాలుజరుపుకున్నరు గ్రామంలో ఉన్న వివిధ యూత్ సభ్యుల కార్యకర్తలుప్రతి ఒక్కరూఈకార్యక్రమంలో పాల్గొన్నారు అంబేద్కర్ జయంతి విజయవంతం చేశారు

## బీబీ పాటిల్ ను భారీ మెజారిటీతో గెలిపించి మోదీ కి బహుమతిగా ఇద్దాం

### -బిఆర్ఎస్, కాంగ్రెస్ దొందూ దొందే -ప్రజల ఆకాంక్షల మేరకే మోడీ సంకల్ప పత్రం
### -పేదల సంక్షేమం కోసం మోదీ కృషి
### -బూత్ స్థాయి కార్యకర్తల సమావేశంలో రాజ్యసభ సభ్యులు లక్ష్మణ్

**అందోల్, ఎప్రిల్14 (ప్రజాజ్యోతి) :**
జహీరాబాద్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి బీబీ పాటిల్ ను భారీ మెజారిటీతో గెలిపించి మోదీ కి బహుమతిగా ఇద్దామని రాజ్యసభ సభ్యులు, ఓబీసీ మోర్చా



జాతీయ అధ్యక్షులు లక్ష్మణ్ అన్నారు. ఆదివారం సాయంత్రం అందోల్ నియోజకవర్గ పరిధిలోని టేక్మాల్ మండలంలో జహీరాబాద్ పార్లమెంట్ బూత్ స్థాయి కార్యకర్తల సమావేశం విజయవంతం జరిగింది. ఈ సమావేశం బూత్ స్థాయి కార్యకర్తల్లో నూతన ఉత్తేజాన్ని నింపింది. ఈ సమావేశం కు రాజ్యసభ సభ్యులు లక్ష్మణ్, జహీరాబాద్ బిజెపి ఎంపీ అభ్యర్థి బీబీ పాటిల్, ఎమ్మెల్యే రమణారెడ్డి, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రేమేందర్ రెడ్డి, పార్లమెంట్ ప్రభారీ గంగారెడ్డి, బిజెపిసంగారెడ్డి జిల్లా అధ్యక్షులు గోదావరి అంజిరెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రేమేందర్ రెడ్డి, కామారెడ్డి జిల్లా అధ్యక్షులు అరుణ తార ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ.. బీబీ పాటిల్ తన జీవితాన్ని ప్రజా సేవకే అంకితం చేశారని, ఈ పదేళ్లలో పాటిల్ జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంను అభివృద్ధి పథంలో నడిపించారని అన్నారు. ఈరోజు ప్రధాన మంత్రి సంకల్ప పత్రం విడుదల చేశారని, మోడీ నాయకత్వంలో దేశం బాగా అభివృద్ధి చెందిందని ఈ పదేళ్లు అద్భుతాలు చేశామని, పేదల సంక్షేమం కోసం నిర్విరామంగా కృషి చేసినట్లు తెలిపారు. చట్ట సభల్లో 33 శాతం మహిళలకు రిజర్వేషన్లు కల్పించామని, నల్ల ధనాన్ని వెలికి తీసి, ఉగ్రవాదం, తీవ్రవాదంపై ఉక్కుపాదం మోపుతామని ఆయన స్పష్టం చేశారు. యూనిఫామ్ సివిల్ కోడ్ ను అమలు చేస్తామని, మోడీ సంకల్ప పత్రం ప్రజల అకాంక్షల మేరకే రూపొందించామని వెల్లడించారు. మోదీ ప్రభుత్వంలో 34 లక్షల కోట్లు పేదల బ్యాంక్ ఖాతాల్లోకి వచ్చాయఅని తెలిపారు. మోడీ ప్రభుత్వం అంటే అవినీతి రహిత ప్రభుత్వం అని అన్నారు. 4 కోట్ల మంది పేదలకు ఇండ్లు కట్టించారు. యూపీలో యోగి నాయకత్వంలో జనరంజక పాలన కొనసాగుతోంది అని తెలిపారు. లక్ష ఇండ్లు హైదరాబాద్ లో కట్టిస్థానని కెసిఆర్ మోసం చేశారని కెసిఆర్ కోట శ్రీనివాస్ ను మించి హాస్యాన్ని పండిస్తారని ఎద్దేవా చేసారు. కెసిఆర్ మాయల పకీర్ అని పేర్కొన్నారు. బిఆర్ఎస్, కాంగ్రెస్ దొందూ దొందేనని రేవంత్ రెడ్డి ఆరు గ్యారెంటీ లు అట్టర్ ఫ్లాప్ అయ్యాయి అని వెల్లడించారు. బీబీ పాటిల్ వెనుక మోడీ ఉన్నారని, బీబీ పాటిల్ మరోసారి ఎంపీ అయ్యాక జహీరాబాద్ ను మరింత అభివృద్ధి చేస్తారని బిబిపాటిల్ గెలుపు కోసం కార్యకర్తలు, నాయకులు అలసట లేకుండా పనిచేసి పాటిల్ ను గెలిపించి మోడి గారికి బహుమతిగా పంపుదామని కార్యకర్తలతో అన్నారు.

# దేవుడు పేరుతో రాజకీయాలు

### మహబూబ్నగర్ ఎంపీ మన్నె శ్రీనివాస్ రెడ్డి
### కొత్తూరు ఉమ్మడి మండలల బిఆర్ఎస్ కార్యకర్తల సమావేశం.
### పాల్గొన్న మాజీ మంత్రులు శ్రీనివాస్ గౌడ్, లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్.
### ఫ్లెక్సీలో స్థానిక ప్రజాప్రతినిధుల ఫోటోలెక్కడా?

**కొత్తూరు ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి)**
దేశంలో ఒకరు దేవుడి పేరు చెప్పుకొని రాజకీయాల చేస్తుంటే మరొకరు విదేశీ మహిళ పేరు చెప్పుకొని రాజకీయాలు చేస్తున్నారని మహబూబ్నగర్ ఎంపీ మన్నె



జ(శ్రీనివాస్ రెడ్డి విమర్శించారు. మహబూబ్నగర్ పార్లమెంటు ఎన్నికల సన్నాహక సమావేశం ఆదివారం ఉమ్మడి కొత్తూరు మండల బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తలు సమావేశం నిర్వహించారు.షాద్నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మహబూబ్నగర్ ఎంపీ మన్నె శ్రీనివాస్ రెడ్డి, మాజీ మంత్రులు శ్రీనివాస్ గౌడ్, లక్ష్మారెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గత పది సంవత్సరాలలో బిఆర్ఎస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధిపై మాట్లాడలేక అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చిందని అన్నారు. అవినీతి జరిగిందని చెప్పిందే చెప్పి చెప్పి ప్రజలను నమ్మించి మోసం చేశారని చెప్పారు. ఆరు గ్యారంటీలు సాధ్యం కాదని కాంగ్రెస్ పార్టీకి ఇప్పటికే అర్థమయిపోయిందని అన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే ఆరు గారెంటీలను అమలు చేస్తామని చెప్పడం సిగ్గుచేటని అన్నారు. ఆరు గారెంటీలను అమలు చేస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ ఏ ఒక్కటి అమలు చేయలేక పోయిందని అన్నారు. రెండు లక్షల రూపాయల బ్యాంకు రుణాలను మాఫీ చేస్తామని చెప్పిన ప్రభుత్వం రైతులను మోసం చేసిందని పేర్కొన్నారు. బిఆర్ఎస్ పార్టీలో నికార్సైన కార్యకర్తలు ఉన్నారని మరొక్కసారి మహబూబ్నగర్ గడ్డపై గులాబీ జెండా ఎగరడం ఖాయమని తెలిపారు. ఎంపీగా అవకాశం ఇస్తే ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు.



**ఫ్లెక్సీలో స్థానిక ప్రజాప్రతినిధుల ఫోటోలెక్కడ?**
కొత్తూరు మున్సిపాలిటీ, ఉమ్మడి మండలల బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం ఆదివారం కొత్తూరు లో నిర్వహించారు. ఈ సందర్భంగా స్టేజ్ పై ఏర్పాటుచేసిన ఫ్లెక్సీలో స్థానిక ప్రజా ప్రతినిధుల ఫోటోలు ఎక్కడ కనిపించలేదు. కష్టకాలంలో పార్టీకి అండగా ఉంటూ పార్టీని కాపాడుతున్న స్థానిక ప్రజా ప్రతినిధుల ఫోటోలు ఫ్లెక్సీలో లేకపోవడం ఎంతవరకు సమంజసమని కార్యకర్తలు గుసగుసలాడుతూ కనిపించారు. ఇదే విషయమై బిఆర్ఎస్ యువజన విభాగం మండల అధ్యక్షులు కడల శ్రీశైలం మాట్లాడుతూ.. స్థానిక ప్రజా ప్రతినిధులు జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఈటా గణేష్, కొత్తూరు జడ్పిటిసి ఎమ్మె శ్రీలత సత్యనారాయణ, కొత్తూరు మున్సిపల్ చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్ ల ఫోటోలు ఫ్లెక్సీలో పెడితే బాగుండేదని అన్నారు. మరొక్కసారి ఇలాంటి పొరపాటు జరగకుండా చూసుకోవాలని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఈట గణేష్, కొత్తూరు జడ్పిటిసి ఎమ్మె శ్రీ లతా సత్యనారాయణ, కొత్తూరు మున్సిపల్ చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్, నాయకులు వంకాయల నారాయణరెడ్డి, రాజ్యలక్ష్మి, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మెండే కృష్ణ యాదవ్, పద్మా రెడ్డి, మాజీ సర్పంచులు అజయ్ నాయక్, బి సత్తయ్య, కాట్న రాజు, నాయకులు వడ్డే బాలయ్య, రాంబాల్ నాయక్, లక్ష్మణ్ నాయక్, గోపాల్ నాయక్, జంగిలి కుమార్,మధుసూదన్ రావు,జంగ గళ్ళ శివకుమార్, బ్యాగరి రాజు, జైపాల్,దేశాల భీమయ్య, తదితరులు పాల్గొన్నారు.

## నూతనంగా నిర్మిస్తున్న అయ్యప్ప టెంపుల్ కు 51,000 వెయ్యి రూపాయలు విరాళంగా అందజేసిన శాంతి బాయి దయానంద్

**బషీరాబాద్ ఏప్రిల్ 14 ప్రజా జ్యోతి**

బషీరాబాద్ మండలంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప దేవాలయానికి బషీరాబాద్ గ్రామానికి చెందిన శాంతి భాయి దయానంద్, వారు తాండూర్ ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి సమక్షంలో 51,000 వెయ్యి రూపాయలు, ఆలయ కమిటీ వారికి అందజేయడం జరిగింది, ఈ సందర్భంలో ఆలయ కమిటీ వారు మాట్లాడుతూ



శాంతిబాయి దయానంద్ వారికి స్వామి దీవెనలు ఆయురారోగ్యాలతో కుటుంబ సభ్యులు సుఖ సంతోషాలతో ఉండాలని భగవంతుని కోరుకుంటున్నాం. ఈ కార్యక్రమంలోరోహిత్ మహారాజ్, మాజీ జడ్పిటిసి రాకేష్ మహారాజ్, సాయిలు గౌడ్, పవన్ ఠాకూర్, ఎంపీటీసీ శ్రీనివాస్, జడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ సంపత్ కుమార్, అయ్యప్ప భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ముస్లీం వెల్ఫేర్ యూత్ ఆధ్వర్యంలో శీతల పానీయాలు జ్యూస్ పంపిణీ

**యువకులను అభినందించిన తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి.**

**పెద్దేముల్ మండలం (ప్రజా జ్యోతి) ఏప్రిల్ 14:.** డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలను పురస్కరించుకొని పెద్దేముల్ మండల కేంద్రంలో పెద్దేముల్ గ్రామానికి చెందిన ముస్లిం వెల్ఫేర్ యూత్ ఆధ్వర్యంలో ఆదివారం అంబేద్కర్ యువజన సంఘం ర్యాలీనీ నిర్వహించిన యువకులకు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి చేతుల



మీదుగా వారికి శీతల పానీయాలు జ్యూస్ పంపించేశారు. ఈ సందర్భంగా తాండూర్ నియోజకవర్గ శాసనసభ్యులు బియ్యాన్ని మనోహర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాలలో ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు గ్రామాల్లో అందరు కలిసి కట్టుగా ఒకరి పండగల్లో ఒకరు పాల్గొని దేశ ఐక్యతను చాటి చెప్పాలని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ముస్లిం వెల్ఫర్ యూత్ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో టీపిసిసి రాష్ట్ర మైనారిటీ కన్వీనర్ రియాజ్, నాయకులు మహిపాల్ రెడ్డి, ప్రవీణ్ కుమార్, ధీవై నర్సింలు, ఉప్పరీ మల్లేశం, జితేందర్ రెడ్డి, బాబర్ అజీజ్, మరియు ముస్లిమ్ యువకులు పాల్గోన్నారు

## అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి

**బషీరాబాద్ ఏప్రిల్ 14 ప్రజా జ్యోతి**

బషీరాబాద్ మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న అయ్యప్ప స్వామి దేవాలయంలో ఆదివారం రోజు శ్రీ ధర్మశాస్త్ర



అయ్యప్ప స్వామి జన్మదిన సందర్భంగా దేవాలయంలో మహా పడి పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి పాల్గొనడం జరిగింది. ఆలయంలో అయ్యప్ప భక్తులు స్వామియే శరణం అని ఆట పాటలతో ఆ ప్రాంతమంతా మారుమొగడం జరిగింది జరిగింది,ఆలయ కమిటీ వారు ప్రసాదాన్ని,భోజనం ఏర్పాటు చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిసి రాకేష్ మహారాజ్, రోహిత్ మహారాజ్, సాయిలు గౌడ్, పవన్ ఠాకూర్, జడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ సంపత్, రాజన్న, శంకర్ రెడ్డి, సిద్దు, ధన్ సింగ్,రాజన్న, అయ్యప్ప భక్తులుతదితరులు పాల్గొన్నారు.

# మోడీ అంటే పువ్వు గుర్తు... పువ్వు గుర్తుంటే మోడీ...

### నియోజకవర్గ అభివృద్ధి బిజెపితో మాత్రమే సాధ్యం

### ఆయుష్మాన్ భారత్ పథకం పదాలు తెలంగాణలో అందడం లేదు

### ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకానికి తెలంగాణలో తిలోదకాలు

### డబుల్ ఇంజన్ సర్కార్ ఉన్న రాష్ట్రాల్లో అభివృద్ధి

### ..... చేవెళ్లే బిజెపి ఎంపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి

**యాలాల్ ఏప్రిల్ 14 ప్రజా జ్యోతి**

లికొండా విశ్వేశ్వర రెడ్డి, చేవెళ్ల బీజేపీ ఎంపీ అభ్యర్థి యాలాల ప్రజా ఆశీర్వాద సభలిలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. యాగాలలో బిజెపి పార్టీకి వస్తున్న






ఆదరణ చూస్తే చేవెళ్ల నియోజకవర్గం లో బిజెపి కింద ఎగరడం ఖాయమనిపిస్తుందన్నారు. ఇక్కడ 3వేల కుర్చీలు వేస్తే 6 వేల మందికి పైగా వచ్చారన్నారు. నిజంగా యాలాల మండలంలో బీజేపీ సత్తా కనపడుతోందన్నారు. ప్రజలందరూ మనసులో ఎప్పుడో మోడీని ప్రధానమంత్రిగా నిర్ణయించుకున్నారన్నారు. కేంద్రంలో 400 పైసలుకు సీట్లు సాధించడం బిజెపి ఏకైక లక్షమన్నారు. చేవెళ్ల నియోజకవర్గం సమగ్ర అభివృద్ధి చెందాలంటే చేవెళ్లలో బిజెపి విజయం అనివార్యం అన్నారు. కేంద్రం నుండి నిధులు సమకూర్చాలంటే ఇక్కడ బిజెపి ఎంపీ అభ్యర్థి ఉండడం ఎంతో అవసరమన్నారు. యాలాలలో ఉన్న మొత్తం ఓట్లలో 12 శాతం ఇక్కడే ఉన్నాయన్నారు. ఇవేవో కేసీఆర్, కేటీఆర్, ఉత్తమ్ కుమార్ రెడ్డి, రేవంత్ రెడ్డి ఎన్నికలు కావు.. ఇవి మోదీ ఎన్నికలు. ఆయనకు ఎవరూ అడ్డులేరు. ఆయనకు పోటీ ఎవరూ లేరన్నారు. యావత్ భారతదేశం చెబుతోంది.. వచ్చే ఎన్నికల్లోనూ ప్రధానమంత్రి మోదీయేనని అన్నారు. కాంగ్రెస్ వాళ్లను అడిగినా కూడా వచ్చే ప్రధాని మోదీయేనని చెబుతారన్నారు. బీఆర్ఎస్ వాళ్లను అడిగినా అదే మాట చెబుతారన్నారు. దేశమంతా ఎందుకు మోదీ మోదీ అంటోంది అంటే.. ఆయన మీద ఉన్న నమ్మకం ఈ మాట చెప్పిందన్నారు. అటు దేశాన్ని పాకిస్థాన్, చైనాల నుంచి రక్షిస్తున్నారన్నారు. పేదలకు బియ్యం ఇస్తున్నారన్నారు. గుడి కట్టి ధర్మాన్ని రక్షిస్తున్న యుగపురుషుడు మోడీ అన్నారు. తెల్లవారుజామున 4 గంటలకు లేచి రాత్రి 12 గంటల వరకు దేశం కోసమే పనిచేస్తారన్నారు. మోదీ ఏమీ చేయట్లేదు, ఇవ్వట్లేదని కాంగ్రెస్, బీఆర్ఎస్ అంటున్నాయన్నారు. కానీ రూపాయి బియ్యం ఇచ్చిందెవరు, రైతులకు మద్దతు ధర ఇచ్చేదెవరు, యూరియా, ఎరువు బస్తాలు ఇచ్చేది, గ్రామాల్లో అభివృద్ధి చేస్తున్నది, లైటు బుగ్గలు ఇస్తున్నది అన్నీ మోదీయే నున్నారు. ధనిక రాష్ట్రం అంటూనే ఇంతకుముందు పాలకుడు దీన్ని అప్పులపాలు చేశారన్నారు. కొత్త పాలకుడు చిప్ప పట్టుకుని దిల్లీకి పోయారన్నారు. అక్కడ పెద్దన్న మోదీ కనికరించి 9వేల కోట్లు ఇస్తేనే తప్ప ఇప్పటివరకు కరెంటుకు, జీతాలకు, పింఛన్లకు పైసలు లేకుండేవి కాదన్నారు. మోదీ రాకముందు ధనవంతులకే బ్యాంకు ఎకౌంట్లు ఉండేవి. ఇప్పుడు ప్రతి ఒక్క పేదవాడికీ బ్యాంకు ఎకౌంట్లు ఉన్నాయి. వాళ్లు చేసుకునే ఉపాధి హామీ పని డబ్బులు ఒక్క రూపాయి లంచం లేకుండా నేరుగా వాటిలో పడుతున్నాయన్నారు. బియ్యం ఇస్తున్నాను ఓట్లేయమని గానీ, అవిస్తున్నా, ఇవిస్తున్నా ఓట్లేయమని మోదీ ఏనాడూ అడగలేదన్నారు.

# బషీరాబాద్ మండలంలో ఘనంగా133వ అంబేద్కర్ జయంతి వేడుకలు

### ప్రపంచం మెచ్చిన మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్,

### తాండూర్ ఎమ్మెల్యే బుయ్యాన్ని మనోహర్ రెడ్డి,

**బషీరాబాద్ ఏప్రిల్ 14 ప్రజా జ్యోతి**

బషీరాబాద్ మండలంలో ఆదివారం రోజు జీవన్గి, దామర్ చెడ్, కాశీంపూర్, పలు గ్రామాలలో133వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు బషీరాబాద్ మండల



కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి తాండూరు ఎమ్మెల్యే బియ్యాన్ని మనోహర్ రెడ్డి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రపంచం మెచ్చిన మేధావి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని అన్నారు, బషీరాబాద్ మండల కేంద్రంలో అంబేద్కర్ భవనానికి నిధులు మంజూరు చేయిస్తా అన్నారు.అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచి నందువలన తెలంగాణ రాష్ట్రం ఇవ్వడం జరిగింది పేర్కొన్నారు,భారత రాజ్యాంగ శిల్పి విద్యావేత్త, మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రి దళిత బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన మహానేత భారతరత్న అంబేద్కర్, అంటరానితనం వివక్షలపై అలుపెరుగని పోరాటం చేసిన మహనీయుడు, భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ



అసోసియేషన్ అధ్యక్షుడు ప్రభాకర్, వికారాబాద్ జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు శంకరప్ప, సత్యం సార్, జడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, రోహిత్ మహారాజ్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నర్సింలు, డాక్టర్ సంపత్, మాధవరెడ్డి శంకర్ రెడ్డి, రాములు, కృష్ణ, కిష్టప్ప, శ్రావణ్ కుమార్,రాము నాయక్, సిద్దు,ఆర్ఎంపీ డాక్టర్ చంద్రశేఖర్, శ్రీనివాస్ రెడ్డి, సంగారెడ్డి, శంకు పటేల్, భీమప్ప, నర్సింలు, అంజిలప్ప, పాండు సౌకర్, రాములు,ఈరప్ప, రవి, రాజు, నరేష్, పరుశురాం, యువకులు, చిన్నారులు, వివిధ గ్రామాల నుండి వచ్చిన అంబేద్కర్ సంఘం నాయకులు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకలు

**పెద్దేముల్ మండలం (ప్రజా జ్యోతి ) ఏప్రిల్ 14:.** .రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకలు పెద్దేముల్ కేంద్రంతో పాటు గ్రామాలలో ఘనంగా నిర్వహించారు . అంబేద్కర్ యువజన సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని ఆయన సేవలను గుర్తుచేసుకున్నారు. బడుగు బలహీన వర్గాల ప్రజల హక్కుల కోసం పోరాడి ప్రపంచానికి ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. రాజ్యాంగ నిర్మాతగా దేశ భవిష్యత్తును ముందుగానే ఊహించి భావి తరాలకు స్ఫూర్తిగా నిలిచిన గొప్ప దార్శనికుడు. అంబేద్కర్ అని కొనియాడారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు గ్రామాల అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు నాయకులు తదితరులు పాల్గొన్నారు



## ఘనంగా శ్రీ మల్లికార్జున స్వామి జాతర ఉత్సవాలు

**యాలాల్ ఏప్రిల్ 14 ప్రజా జ్యోతి**
యాలాల మండలం ఎన్కేపల్లి గ్రామంలో కోరిన కోరికలు తీర్చే కొంగుబంగారంగా పేరొందిన శ్రీ మల్లికార్జున స్వామి జాతర ఉత్సవాలు ఆదివారం ఘనంగా ముగి సాయి. జాతర చివరి రోజు ఉత్సవాల్లో భాగంగా స్వామివారి రథోత్సవ



కార్యక్రమం కనుల పండుగ సాగింది. యాలాల మండలం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం రథోత్సవాన్ని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ దేవస్థాన వ్యవస్థాపకులు పూజారి కిష్టప్ప ఆధ్వర్యంలో ఈ జాతర ఉత్సవాలు ఘనంగా నిర్వహించుకోవడం జరిగిందన్నారు. ఈ ఉత్సవాలకు ఎన్కేపల్లి, పెర్కంపల్లి, పెర్కంపల్లి తాండ గ్రామ ప్రజలే కాకుండా చుట్టుపక్కల ప్రాంతాల నుండి వేలమంది జాతర ఉత్సవాల్లో ప్రతి సంవత్సరం పాల్గొంటారన్నారు. శని, ఆదివారాలు ఈ ఉత్సవ కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. ఉత్సవాల్లో భాగంగా పల్లకి సేవ,నవగ్రహ పూజ రుద్రాభిషేకం బిల్వార్చన శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లికార్జున స్వామి కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా జరిగిందన్నారు. ఈ ఉత్సవాల్లో పాల్గొన్న భక్తులందరికీ శ్రీ మల్లికార్జున స్వామి కృపాకటాక్షాలు ఎల్లవేళలా ఉండాలని భగవంతుని సందర్భంగా ప్రార్థించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వెంకట్ రెడ్డి, యాదగిరి, రాములు తదితరులు పాల్గొన్నారు.

### మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన కేఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ శరత్ కుమార్ రెడ్డి

**దోమ ఏప్రిల్ 14 ( ప్రజా జ్యోతి ) :** మండల పరిధిలోని రాకొండ తండా లో నిరుపేద కుటుంబానికి చెందిన వడిత్య రాములు ఆదివారం మరణించడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న కేఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ శరత్ కుమార్ రెడ్డి



తాను అందుబాటులో లేని కారణంగా తన అనుచరుల ద్వారా మృతుడి కుటుంబానికి అంత్యక్రియల కోసం ఆర్థిక సహాయం అందించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మణికంఠ,రమేష్,బండి శ్రీను,వెంకటయ్య,మంగ్య నాయక్,కుటుంబసభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు

**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి,ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి):** డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 133వ జయంతిని పురస్కరించుకొని నారాయణపేట జిల్లా మక్తల్ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో



భారతరత్న, రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 133 వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి పూజా కార్యక్రమం నిర్వహించి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం పలువురు వక్తలు అంబేద్కర్ జీవిత విశేషాలను కొనియాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు అనిల్ గౌడ్, ఉపాధ్యాయులు భీమ్ రెడ్డి రవీందర్, నరసింహులు, రాంగోపాల్, బాలప్ప, రవీందర్ రెడ్డి, నాగరాజు, రాజగోపాల్, వెంకట్ రాములు, జగదీష్,సురేష్, ఓపెన్ స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

# బైక్ ర్యాలితో కదం తొక్కిన కాంగ్రెస్ శ్రేణులు...

పుడూర్ మండలం రాకంచెర్ల గ్రామం నుండి పరిగి మీదుగా మిట్టకోడూర్ వరకు సాగిన బైక్ ర్యాలీ..

- కాంగ్రెస్ పార్టీ తోనే ప్రజలకు న్యాయం..
- ఆ నమ్మకంతో కాంగ్రెస్ పార్టీ లో చేరాను-రంజిత్ రెడ్డి..
- రంజిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించి చుపెడుతాం -ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి..

**పరిగి, ఏప్రిల్ 14 : (ప్రజా జ్యోతి)**
పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం కాంగ్రెస్ పార్టీ పార్లెమెంట్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే డిసిసి అధ్యక్షులు డాక్టర్ టి





రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో పుడూర్ మండలం రాకంచెర్ల గ్రామం నుండి పరిగి పట్టణం మీదుగా మిట్టకోడూర్ గ్రామం వరకు వేలాది బైక్ లతో ర్యాలి నిర్వహించారు. ఈ సందర్భంగా రాకంచెర్ల గుడిలో పూజలో నిర్వహించిన అనంతరం బైక్ ర్యాలీగా పరిగి లో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించిన అనంతరం మిట్టకోడూరు గ్రామంలో నిర్వహంచిన సమావేశంలో ఎంపీ రంజిత్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తోనే ప్రజలకు న్యాయం చేకూరుతుందనే నమ్మకం తో కాంగ్రెస్ పార్టీ లో చేరానని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అభివృద్ధి సాధ్యం అవుతుందని నమ్మి కాంగ్రెస్ పార్టీ లో చేరానని మీరు అందరూ ఆశీర్వదించి నన్ను గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ కచ్చితంగా 6 హామీలు నెరవేరుస్తుందని ఈ సందర్భంగా తెలిపారు.కొండ విశ్వేశ్వర్ రెడ్డి బీజేపీ అభ్యర్థిగా పోటీ చేస్తూ ఏమి అభివృద్ధి చేసావు గతంలో ఎంపీ గా ఉండి ఇప్పుడు ఏం ముఖం పెట్టుకొని ఓట్లు అడుగుతున్నావు అని ప్రశ్నించారు. అపాయింట్మెంట్ లేకుండా ప్రజలను కలవని బీజేపీ అభ్యర్థికి రిటైర్మెంట్ ఇవ్వాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి కి రాబోయే రోజుల్లో కచ్చితంగా మంత్రి పదవి వస్తుందని తెలిపారు.
ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ శనివారం చేవెళ్ల పార్లమెంట్ బిఆర్ఎస్ సభలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మాట్లాడుతూ రంజిత్ రెడ్డి పలు పార్టీలు మారరాని విమర్శించారని కేసీఆర్ కాంగ్రెస్ పార్టీలో రాజకీయం ప్రారంభించి టిడిపి నుండి టీఆర్ఎస్ పార్టీ పెట్టిన కేసీఆర్, అదేవిధంగా కాసాని జ్ఞానేశ్వర్ ఎన్ని పార్టీలు మారి ఇప్పుడు మీ అభ్యర్థి అయ్యాడో మీరు చెప్పాలని తెలిపారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టులను కట్టకుండా అన్యాయం చేసి ఉమ్మడి రంగారెడ్డి జిల్లా చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గాన్నికి సాగునీరు ఇయ్యకుండా ఎడారి ప్రాంతంగా మార్చిన ఘనత కేసీఆర్ ది అని మండిపడ్డారు.. తట్టెడు మట్టి కూడా వేయకుండా ప్రాజెక్టులు కట్టకుండా ఈరోజు విమర్శించడం తగదని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ హయాంలో ఖచ్చితంగా ప్రాజెక్టులు నిర్మించి ఇచ్చి, ఆరు గ్యారెంటీలను పూర్తి చేసి రాబోయే ఎన్నికల్లో రంజిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించి చూపెడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా మండల యువజన కాంగ్రెస్ నాయకులు ప్రజాప్రతిని పాల్గొన్నారు.

# చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికలలో తెర పైకి మీర్ మహమూద్ అలీ..

**బీఎస్పీ నుండి పోటీ చేసే అవకాశం..**
**- మీర్ మహమూద్ అలీ ఉమ్మడి జిల్లాలో మాజీ జడ్పీ కో-ఆప్షన్ గా మంచి గుర్తింపు..**
**- ఉమ్మడి జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో పలుకుబడి..**
**- త్వరలో బీఆర్ఎస్ కు రాజీనామ చేసి బీఎస్పీలో చెరె అవకాశం..**
**- చతుర్ముఖ పోటిగా మారనున్న చెవేళ్ళ పార్లమెంట్ ఎన్నిక..**

**పరిగి, ఏప్రిల్ 14 : (ప్రజా జ్యోతి)**
పార్లమెంట్ ఎన్నికల్లో చేవెళ్ల పార్లమెంట్ నుండి బీఎస్పీ కూడ పోటీ చేసే అవకాశం ఉందని జోరుగా ప్రచారం జరుగుతుంది. అయితే పార్లమెంట్ ఎన్నికలలో పరిగిలో రాజకీయ పరిణామాలు మారుతున్నాయి. చెవేళ్ళ పార్లమెంట్ స్థానానికి ఇప్పటికే కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ అభ్యర్థుల ఎంపిక పూర్తి కావడంతో మూడు పార్టీల అభ్యర్థులు ప్రచారం కూడ ప్రారంభించారు. చేవెళ్ల నుండి త్రిముఖ పోటీ ఉంటుందని ఇప్పటి వరకు అందరు అనుకున్నారు. బహుజనుల రాజ్యాధికారమే లక్ష్యంగా పని చేస్తున్న బీఎస్పీ నుండి కూడ అభ్యర్థిని బరిలో దించాలన్న ఆలోచనలో ఆ పార్టీ ఉన్నట్లు రాజకీయ వర్గాలలో చర్చ జరుగుతుంది. ఇదే క్రమంలో ఏ వర్గం నుండి అభ్యర్థిని ఎంపిక చేయాలన్న శోధన లో పార్టీ ఉన్నట్లు సమాచారం. కాంగ్రెస్, బీజేపీల నుండి రెడ్డి సామాజిక వర్గానికి చెందిన అభ్యర్థులు పోటీలో వుండగా బీఆర్ఎస్ నుండి ఓబీసీ సామాజిక వర్గానికి చెందిన అభ్యర్థి పోటీలు దించింది. బీఎస్పీ నుండి పరిగికి చెందిన మైనార్టీ



నాయకుడు మీర్ మహమూద్ అలీని బరిలో ఉంటారనే ప్రచారం జోరుగా సాగుతుంది. మీర్ మహమూద్ అలీ గతంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా జడ్పీ కో-ఆప్షన్ సభ్యుడిగా వున్నారు. బీఆర్ఎస్ లో జిల్లా మైనార్టీ నాయకులుగా మంచి గుర్తింపు పొందారు. ఉమ్మడి జిల్లాలో వివిధ పదవులు చేపట్టిన ఆయనకు పార్లమెంట్ పరిధిలోని అన్ని నియోజకవర్గాల్లో మంచి పరిచయాలు ఉన్నాయి. అంతే కాకుండా చేవెళ్ల పార్లమెంట్ పరిదిలో మూడు లక్షలకు పైగ మైనార్టీ ఓటర్లు ఉన్నాయని దీంతో పేరున్న మీర్ మహమూద్ అలీని బీఎస్పీ నుండి బరిలో దింపాలనే అలోచనలో పార్టీ ఉన్నట్లు పరిగిలో చర్చ జరుగుతుంది. ఇందుకు మీర్ మహమూద్ అలీ కూడ పోటీ చేసేందుకు సానుకూలంగా ఉన్నట్లు తెలుస్తుంది. ప్రస్తుతం బీఆర్ఎస్ పార్టీలో కొనసాగుతున్న ఆయన త్వరలో పార్టీకి రాజీనామ చేసి బీఎస్పీలో చేరబోతున్నారనే ప్రచారం నియోజకవర్గంలో జోరుగా సాగుతుంది. ఏది ఏమైన వేచి చూడాలని ఉత్కంఠ సాగుతుంది.

# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**యాలాల్ ఏప్రిల్ 14 ప్రజా జ్యోతి**
డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకలను యాలాల మండల కేంద్రంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ చేవెళ్ల కాంగ్రెస్ గడ్డం రంజిత్ రెడ్డి కుమారుడు ఆర్యన్ రెడ్డి బుయ్యని శివారెడ్డి కౌశిక్ రెడ్డి కాంగ్రెస్ సీనియర్ నాయకులు కో ఆప్షన్ సభ్యుడు అక్బర్ బాబా మాట్లాడుతూ.... ప్రపంచ మేధావి భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, ఈ సమాజానికి చేసిన సేవలను కొని ఆడుతూ ఆయన ఆశయాల కోసం ప్రతి ఒక్కరూ పనిచేయాలన్నారు. రాజ్యాంగం మనకు ఇచ్చిన హక్కుల వలనే దేశంలోని ప్రతి పౌరుడు స్వేచ్ఛగా తిరగ గలుగుతున్నామనీ ఈ రాజ్యాంగమే లేకపోతే మన బతుకులు మారేవి కావన్నారు. సింబల్ ఆఫ్ ఈక్వాలిటీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందుకే ప్రపంచంలో ఏ ఒక్కరికి దక్కని గౌరవం అంబేద్కర్ సొంతమని అందుకే ఆయన అందరివాడు అయ్యాడని అన్నారు. రాజ్యాంగం పరిరక్షణ కోసం పని చేయాలని దీనికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. అంతేకాకుండా జీవితం సుదీర్ఘంగా ఉండేదానికంటే గొప్పగా ఉండటమే మేలంటూ అంబేద్కర్ చెప్పిన మాటను గుర్తు చేసుకున్నారు. భవిష్యత్ తరాల కోసం, బడుగు జీవుల రక్షణ కోసం అంబేద్కర్ రచించిన రాజ్యాంగం పూర్తి స్థాయిలో అమలు జరిపేలా వ్యవస్థలు, ప్రభుత్వాలు పని చెయ్యాలన్నారు. వ్యవస్థలపై దాడులు



జరుగుతుంటే మళ్లీ వాటిని రక్షించేది కూడా అంబేద్కర్ ఇచ్చిన రాజ్యాంగమేననని తెలిపారు. ఈ కార్యక్రమంలో. గురు రాజ్ జోషి. మహిపాల్ రాపోల్ నాగయ్య అశోక్ నాయి రాజు తదితరులు పాల్గొన్నారు

## రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు

**దోమ ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి) :**
మండల పరిధిలోని మోత్కూర్ గ్రామంలో ఏప్రిల్ 14 ఆదివారం నాడు రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి గ్రామస్తులు ఘనంగా జయంతి వేడుకలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా కార్యక్రమం లో



పాల్గొన్న వికారాబాద్ జిల్లా బి సి ఉద్యోగ సంఘాల అధ్యక్షుడు రామకృష్ణ ధనేశ్వర్ మాట్లాడుతూ ఈరోజు మనం అనుభవిస్తున్న హక్కులు గానీ,పదవులు గానీ,రిజర్వేషన్ లు గానీ అది అంబేద్కర్ లాంటి మహానుభావులు రచించిన రాజ్యాంగ ఫలితమే,దీన్ని మన భారతదేశంలో ని ప్రజలు అందరూ సక్రమంగా ఉపయోగించుకోవాలని,అదేవిధంగా రాజకీయ నాయకులు కూడా నిస్వార్థంతో దేశ అభ్యున్నతికి కోసం పనిచేయాలని,రాజకీయలకు అతీతంగా మన గ్రామంలో ని నాయకులు గానీ, యువకులు గానీ గ్రామ అభివృద్ధి కై కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు గ్రామ అధ్యక్షుడు కొత్తపేట ఆనంద్ కుమార్,షబ్బీర్,రాఘవేందర్ రెడ్డి,చంద్రకాంత్,ఈడ్గి రాంచంద్రయ్య,గుర్రప్ప, అంజనేయులు,నర్సింలు, మొగులయ్య,రిపోర్టర్లు సురేష్,క్రిష్ణ,విజయ్,గ్రామస్తులు రమేష్,వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## ముస్తాపేట లో ఘనంగా అంబేద్కర్ జయంతి ఉత్సవాలు

**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి ఏప్రిల్14:**
నారాయణపేట జిల్లా దామరిగిద్ద మండల పరిధిలోని ముస్తపేట గ్రామంలో పాఠశాల ఆవరణలో మరియు



గ్రామపంచాయతీ దగ్గర అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా గ్రామ పెద్దలు యువకులు ఎంపీటీసీ బుగ్గమ్మ రోశలప్ప, మాజీ సర్పంచు లాలప్ప మాజీ ఎంపిటిసి అంజిలయ్య గౌడ్ మాట్లాడుతూ అంబేద్కర్ పెద్ద పెద్ద చదువులు చదివి ఎన్నో డిగ్రీలు పొంది వారు ఎంతో ఉన్నతంగా జీవించే అవకాశాలు ఉన్నప్పటికి తన కుటుంబం తన స్వార్థం లేకుండా భారతదేశంలో ఉన్న పేదలు బడుగులు బలహీన వర్గాల అభివృద్ధి కోసం అహర్నిశలు కష్టపడి రాజ్యాంగాన్ని మనకు అందించారన్నారు.పవిత్ర గ్రంథాలైన భగవద్గీత ఖురాన్ బైబిల్ ఆయా మతాలకు ఎంత పవిత్రమో భారత దేశ పౌరులకు ఒక ఆయుపట్టు లాంటి రాజ్యాంగం మతాలకు కులాలకు అతీతంగా రచించి భారత సమాజానికి అందించారని కొనియాడారు.ఈ దేశంలో కుల నిర్మూలన జరగాలంటే ఆర్థిక సమానత్వం రావాలని రిజర్వేషన్లు తీసుకొచ్చిన ఘనత అంబేద్కర్ గారిది అన్నారు అంబేద్కర్ ఆశయ సాధన కావాలంటే వారు రాసిన రాజ్యాంగాన్ని పటిష్టంగా అమలు చేయాలని కోరారు పాలక పార్టీలు రాజ్యాంగాన్ని సవరించి పౌరుల యొక్క హక్కులను హరించాలని చూస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు మనమందరం కూడా అంబేద్కర్ చూపిన మార్గంలో వెళ్తూ అంబేద్కర్ ఆశయ సాధన కొరకు కట్టుబడి ఉండాలని అన్నారు కార్యక్రమంలో బి లాలప్ప,గోవిందు,రాజు, కేశవులు,గ్రామపంచాయతీ కార్యదర్శి భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

## జై భీమ్ ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 133వ జయంతి ఉత్సవాలు

**కొడంగల్ ఏప్రిల్ 14 ప్రజా జ్యోతి న్యూస్ ::**
కొడంగల్ నియోజకవర్గ కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలో జై భీమ్ ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 133వ జన్మదిన ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీపీ ముద్దప్ప దేశ్ముఖ , మున్సిపల్ చైర్మన్ ఆర్ జగదీశ్వర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి కృష్ణంరాజు , మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నందారం ప్రశాంత్ గుప్తా , అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు యు రమేష్ బాబు ఇతరులు పాల్గొని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల కేక్ కట్ చేసి జన్మదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు . అనంతరం వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ గారు కేవలం ఎస్సీ ఎస్టీ వర్గాలకు మాత్రమే చెందినవాడు కాదు ఆయన అందరివాడని, ఆయన్ను ఒక్క కులానికో ఆర్గానిక్ పరిమితం చేసే కుట్ర కొంతకాలంగా జరుగుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.బి

అంబేద్కర్ గారి వల్లే మనమందరము పదవులలో మన గలుగుతున్నామని అయన పేర్కొన్నారు.బి

దేశదేశాలు పర్యటించి వారివారి రాజ్యాంగాలను పరిశోధించి ప్రపంచంలోనే అత్యున్నతమైన రాజ్యాంగాన్ని డాక్టర్.బి.ఆర్.అంబేద్కర్ మనకు అందించారని, దళితులకు రిజర్వేషన్ కల్పన వంటి విప్లవాత్మక అంశాన్ని రాజ్యాంగంలో పొందుపరిచారు,ఇది కేవలం సమాజంలో ఉన్న అసమానతలను దూరం చేయడానికి అని ఆయన చెప్పుకొచ్చారు.బి భారత రాజ్యాంగం ద్వారా ప్రభుత్వం, గ్రామాల్లో, పల్లెలో జరుగుతున్న అత్యాచార నివారణకు 1955లోనే పరిరక్షణ చట్టాన్ని కల్పించారని ఈ చట్టంలో ఉద్దేశించిన హక్కుల నీటిని దళితులకు అందేలా చూడాలని అదేవిధంగా, 1989లో అత్యాచార నివారణ చట్టాన్ని కూడా చేసి దళితులపై జరుగుతున్న అత్యాచారాలను నివారించడానికి పకడ్బందీ చర్యలు



చేపట్టిందని ఆయన తెలిపారు.బి ప్రతి గుడిసెకు ప్రతి దళితుడికీ, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిన నాడే అంబేద్కర్ గారి కల సాకారమవుతుందని ఆయన పేర్కొన్నారు కొడంగల్ అంబేద్కర్ యువజన సంఘం కే చంద్రశేఖర్ , బుస చంద్రయ్య , అంబేద్కర్ అంగం సభ్యులు , యువజన సంఘం సభ్యులు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు .

## వైభవంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకలు

### అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో కులాంతరాలు లేని సమాజం కోసం సామూహిక సహంపక్తి భోజనాలు

**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి):** డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 133 వ జయంతిని పురస్కరించుకొని నారాయణపేట జిల్లా మఖ్తల్ మండల కేంద్రంలోని అంబేద్కర్ భవన్ దగ్గర అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో



అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు కె.కుర్మయ్య అధ్యక్షతన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు.

అంబేద్కర్ జయంతి సందర్భంగా సమాజంలో కులాలుగా వర్గాలుగా విడిపోయిన సమాజం అంతరాలు లేకుండా ఉండాలని సామూహిక సహంపక్తి భోజనాలు ఏర్పాటు చేశారు. అంబేద్కర్ జయంతి ఉత్సవాలలో పాల్గొన్న ప్రముఖులు మాట్లాడుతూ ప్రజలందరికీ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 133వ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాజ్యాంగం నిర్మాణం చేసి ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా బ్రతికే విధంగా స్వతంత్ర భారతదేశంలో హక్కును కల్పించడం జరిగిందన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఒక జాతికి సంబంధించిన వ్యక్తి కాదు అని,అన్ని వర్గాల,అన్ని మతాల,అన్ని కులాలకు సంబంధించిన వ్యక్తి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని పేర్కొన్నారు. బడుగు వర్గాల అభ్యున్నతి కోసం,జాతి నిర్మాణం కోసం అంబేద్కర్ చేసిన సేవలు హాజరామరంగా నిలిచి ఉంటాయని అన్నారు. రిజర్వేషన్లు,భారత రాజ్యాంగం పునాదులపైనే ప్రజాస్వామ్య దేశంగా మనం నిలబడడం జరిగిందన్నారు. అంబేద్కర్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. సామాజిక న్యాయం సూత్రంతో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించి దేశ ప్రజల గుండెల్లో కొలువై ఉన్నారని,ఆయన ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని కోరారు.

అంబేద్కర్ దళిత,పీడిత ప్రజానీకంకు నిత్యా చైతన్య స్ఫూర్తి అని అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు కుర్మయ్య పేర్కొన్నారు.

అనంతరం అంబేద్కర్ యువజన సంఘం ఈ సామూహిక సహంపక్తి భోజనాలు



చేయడం సమాజ మార్పుకు బీజాలు పడుతూ మార్పు ను తీసుకెళుతుంది అంబేద్కర్ యువజన సంఘాన్ని హాజరైన రాజకీయ ప్రతినిధులు అభిప్రాయపడ్డారు. అంబేద్కర్ గ్రామీణ స్థాయికి తీసుకెళ్ళి సమాజం చైతన్యం కొరకు కృషి చేయాలని అంబేద్కర్ కొన్ని వర్గాల ప్రజలుగా చిత్రీకరణకు గురిచేయకుండా అందరివాడిగా చూడాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు బి.కొండయ్య,మక్తల్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు నర్సింహ గౌడ్,రాజేష్ గౌడ్,బాబు జగ్జీవన్ రామ్ సంఘం అధ్యక్షుడు జుట్ల శంకర్,అంబేద్కర్ యువజన సంఘం మాజీ అధ్యక్షుడు జె.నర్సిములు,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మహిపాల్ రెడ్డి,సీనియర్ నాయకులు శ్రీనివాస్ గుప్తా,బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ చిన్న హనుమంతు, తెలుగుదేశం పార్టీ జిల్లా నాయకులు మధుసూదన్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు కావాలి హరి, మాజీ ఎంపీటీసీ లక్ష్మణ్, ఇండిపెండెంట్ అభ్యర్థి రామలింగం,సీపీఐ జిల్లా నాయకులు కొండన్న,బిజెపి జిల్లా భాద్యులు కర్ని స్వామి,కల్లూరి నాగప్ప,కాంగ్రెస్ పార్టీ నాయకులు బిల్డర్ తాయప్ప,వాకిటి శ్యామ్,మాజీ వార్డు మెంబెర్ గొల్లపల్లి సూర్యప్రకాష్,అంబేద్కర్ యువజన సంఘం ఉపాధ్యక్షులు ఆచప్ప,రామనందా,సహాయ కార్యదర్శి దినేష్,డోగి గణేష్, ఎలిగండ్ల బాలప్ప, జుట్లఆనంద్, కోశాధికారి,విబిషన్,కార్యవర్గ సభ్యులు, ఎమ్మార్పీఎస్ జిల్లా మాజీ అధ్యక్షుడు జీర్గల్ నాగేష్,స్ఫూర్తి ఒకేషనల్ కళాశాల ప్రిన్సిపాల్ సూదర్శన్, బిఆర్ఎస్ నాయకులు జె.సాగర్,నవీన్,జగ్గాలి తాయప్ప,కేవిపిఎస్ నాయకులు లింగన్న,తదితరులు పాల్గొన్నారు.

## డా. బి ఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం

**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి ఏప్రిల్14:**
డాక్టర్ బీహార్ అంబేద్కర్ ఆశ యాలను కొనసాగించాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు.డా.బిఆర్ అంబేద్కర్ 133 వ జయంతి సందర్భంగా ఆదివారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా షెడ్యూలు కులాల అభివృద్ధి జిల్లా అధికారిని కన్యా కుమారి మాట్లాడుతూ.. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం దేశ భవిష్యత్తుకు దిక్సూచిలా మారిందని తెలిపారు. దేశం కోసం అంబేద్కర్ ఎనలేని కృషి చేశారన్నారు.అనంతరం జిల్లా కలెక్టరేట్ లోని ప్రజావాణి హాల్ లో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ ఈ.డీ.హరినాథ్ రెడ్డి, ఏటిఓ యాదగిరి, కార్మిక శాఖ అధికారి రాజ్ కుమార్, ఎస్సీ వసతి గృహాల వార్డెన్లు, అంబేద్కర్ సంఘం సభ్యులు తదితరులు శరణప్ప, సూర్య కాంత్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## మఖ్తల్ శ్రీ అయ్యప్ప స్వామి సన్నిధిలో అద్భుతం

వెలుగుతున్న హారతిలో రామబంటు రూపం

**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి):** నారాయణపేట జిల్లా మఖ్తల్ పట్టణంలోని శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామి సన్నిధానంలో హరిహర పుత్ర అయ్యప్ప స్వామి వారి విషు పూజ కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. హరిహర పుత్ర అయ్యప్ప స్వామి వారి విషు పూజ సందర్భంగా అయ్యప్ప స్వామి



దేవాలయంలో ధ్వజారోహణ, సుప్రభాత సేవ,స్వామివారికి అభిషేకం,మరియు అయ్యప్ప స్వామి భజన,పుష్పార్చన మహా పడిపూజ కార్యక్రమాలు దిగ్విజయంగా పూర్తి చేసి అయ్యప్ప స్వామి వారికి ఆలయ అర్చకులు మహా మంగళహారతి నిర్వహిస్తున్న సందర్భంలో అక్కడే ఉన్న కొందరు తమ చరవాణిలో ఫోటోలు తీస్తున్న సమయంలో వెలుగుతున్న హారతిలో ఒక్కసారిగా రామ బంటు అయిన హనుమంతుడి రూపం దర్శనం ఇవ్వడంతో భక్తులు జైశ్రీరామ్ జైశ్రీరామ్ అంటూ ఆనంద పర్వంలో మునిగిపోయారు. రాబోయే శ్రీరామ నవమిని పురస్కరించుకుని ఈరోజు మండుతున్న హారతిలో ఆంజనేయ స్వామి వారి రూపం దర్శనం ఇవ్వడం తమ అదృష్టంగా భావిస్తున్నామన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి గారి పర్యటనకు భారీ బందోబస్తు ఏర్పాట్లు:జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపిఎస్

**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి ఏప్రిల్14:** పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా నారాయణపేట జిల్లాకు సిఎం రేవంత్ రెడ్డి సోమవారం రానున్న సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ ఏలిప్యడ్ స్థలాన్ని పరిశీలించి రౌండ్





సర్కిల్లో భారీ కేడ్స్ ఏర్పాటు చేయాలని సూచించారు.అనంతరం మినీ స్టేడియం గ్రౌండ్లో ఏర్పాటు చేయబోయే బహిరంగ సభ స్థలాన్ని పరిశీలించి,వీఐపీ గ్యాలరి, పబ్లిక్ గ్యాలరీ, మీడియా గ్యాలరీ, బ్యారికెట్స్ ఏర్పాటు చేయాలని సూచించారు, పార్కింగ్ బందోబస్తు, విఐపి కాన్వాయ్ కు బందోబస్తు, పార్కింగ్ డైవర్షన్ మొదలగు విషయాలపై పోలీసు అధికారులకు భద్రత పరమైన సూచనలు ఇవ్వడం జరిగింది. ఎస్పీ గారితో పాటు డిఎస్పీ ఎన్ లింగయ్య, సీఐలు శివ శంకర్, రామ్ లాల్, కాంగ్రెస్ నాయకులు కుంభం శివకుమార్ రెడ్డి, ఎస్ఐ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ సారధ్యంలో 50 ఏళ్ల ముందుకు పోయింది

– కలెక్టర్ గా అధిరించారు ఎంపీగా ఆశీర్వదించాలి

– ఎంపీ అభ్యర్థి, మాజీ కలెక్టర్, ఎమ్మెల్సీ పి వెంకట్రామరెడ్డి

**జగదేవపూర్, ఏప్రిల్14(ప్రజాజ్యోతి):** కలెక్టర్ గా ఇక్కడికి వంద సార్లు వచ్చానని, నేడు ఎంపీ అభ్యర్థిగా మీ ముందుకు వొస్తున్నానని ఆశీర్వదించాలని ఎంపీ అభ్యర్థి, మాజీ కలెక్టర్, ఎమ్మెల్సీ పి



వెంకట్రామరెడ్డి కోరారు. జగదేవ పూర్ లో జరిగిన జగదేవ పూర్, మర్కుక్ మండల బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్సీ డా వంటేరు యాదవ రెడ్డి, మాజీ ఎఫ్డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి తో కలిసి మాట్లాడారు. కలెక్టర్ గా జగదేవ పూర్, మర్కుక్ కు వందల సార్లు వచ్చానని మాజీ సీఎం కేసీఆర్ గారి అదేశాలతో మీ సహకారంతో అభివృద్ధి లో భాగస్వామ్యం అయ్యానన్నారు. తెలంగాణ రాక ముందు మన తెలంగాణ, గజ్వేల్, జగదేవ పూర్, మర్కుక్ ఎలా ఉండేదని, నేడు ఎంత అభివృద్ధి జరిగిందో మీకు తెలుసన్నారు. గజ్వేల్ అభివృద్ధి లో 50 ఏళ్ల ముందుకు వెళ్లిందన్నారు.

అబద్దపు హామీలు, మాయ మాటలు చెప్పాల్సిన అవసరం నాకు లేదన్నారు. తనకున్న పరిపాలనా అనుభవం తో కేసీఆర్, హరీశ్ రావుల సహకారంతో మెదక్ నియోజకవర్గంను దేశంలోనే ఆదర్శంగా తీర్చి దిద్దుతానాన్నారు. అందరూ రికార్డ్ చేసుకోవాలని, గెలిచిన నెల రోజుల్లో 100 కోట్లతో పీవీఆర్ ట్రస్టు ఏర్పాటు చేస్తానన్నారు. మాజీ కలెక్టర్ వెంకట్రామరెడ్డి కి ఓటు వేస్తే ట్రస్టు ఏర్పాటు చేసి ఆదుకుంటాడని గ్రామ గ్రామాన, గడప గడప కు చాటి చెప్పాలన్నారు. ట్రస్టు ద్వారా నిరుద్యోగ యువతీ, యువకులకు కోచింగ్, వృత్తి నైపుణ్య కేంద్రాలను ఏర్పాట్లు చేసి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. ట్రస్టు సేవలను పారదర్శకంగా ఉండటానికి ఆన్లైన్ లో ఉంచడం జరుగుతుందన్నారు. కలెక్టర్ గా ఉన్నప్పుడు పేద విద్యార్థులు పడే బాధను కళ్లారా చూసి కలత చెందడం జరిగిందని, ఆనాటి ఆకాంక్ష నే నేటి ట్రస్టు ఏర్పాటు కు నాంది పలకడం జరిగిందన్నారు. నైపుణ్యం లేకపోవడంతో యువకులకు ఉ



పాధి మార్గాలు కరువయ్యాయని, వృత్తి శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేసి, వారికి శిక్షణ అందించి, జాబ్ మేళా ఏర్పాటు చేసి ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. ప్రతి నియోజకవర్గంలో ఫంక్షన్ హాల్ నిర్మించి బీఆర్ఎస్ శ్రేణులకు, నిరుపేదలకు ఉచితంగా అందిస్తామన్నారు.

**వెంకట్రామరెడ్డి కి ఘన విజయం అంధించాలి**

కలెక్టర్ గా మనకు సూపరిచితుడైన మాజీ కలెక్టర్ పి వెంకట్రామరెడ్డి కి ఎంపీ ఎన్నికల్లో ఘన విజయం అందించాలని మాజీ ఎఫ్డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి పిలుపునిచ్చారు. గజ్వేల్ అంటేనే కేసీఆర్ అడ్డా అని, బీఆర్ఎస్ శ్రేణులు తమ సత్తా చాటాలన్నారు. గ్రామ గ్రామాన బీఆర్ఎస్ శ్రేణులు వెంకట్రామరెడ్డి గురుంచి వివరించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని, భయ పడేది లేదన్నారు. కాంగ్రెస్ బోగస్ హామీలను , రఘునందన్ రావు మాయ మాటలనుప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు.

కార్యక్రమంలో ఎమ్మెల్సీ డా వంటేరు యాదవ రెడ్డి, ఎంపిపి పాండుగౌడ్, జెడ్పీటీసీలు సుధాకర్ రెడ్డి, మంగమ్మ రాంచంద్రం, పీఏసీఎస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి, బిఆర్ఎస్ మండలాధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, కరుణకర్ రెడ్డి, ఎంపిటిసిలు కవిత శ్రీనివాస్ రెడ్డి, కిరణ్ గౌడ్, నాయకులు రంగారెడ్డి, నరేష్, చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి కార్యాలయంలో బొమ్మ నిరసన దీక్ష

**హుస్నాబాద్, ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి):** హుస్నాబాద్ బిజెపి పార్టీ కార్యాలయంలో అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి చేపట్టిన నిరసన దీక్షలో మనోహర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ



రాష్ట్రంలో ప్రజలు కోరుకున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం కాదన్నారు. బిఆర్ఎస్ పార్టీ పదేళ్ల పాలనలో అమలు చేయని హామీల కంటే మోసపూరితమైన హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందన్నారు. బిఆర్ఎస్ పై వ్యతిరేకంతో ప్రజలు బిజెపికి వేద్దామనుకున్నా ఓట్లు పొరపాటున కాంగ్రెస్ కు పడి అధికారంలోకి వచ్చారన్న విషయాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు గుర్తుంచుకోవాలన్నారు. కేంద్రంలో మూడవసారి అధికారంలోకి వచ్చేది ప్రధాని మోడీ నేనని, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే తెలంగాణకు ఎలాంటి ప్రయోజనం చేయకూరదన్నారు. కాంగ్రెస్ పాలనలో దేశంలో స్కీములు, స్కాములు తప్ప చేసిందేమీ లేదన్నారు. గత 10 ఏళ్ల కాలంలో ప్రధాని మోడీ దేశాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పరిచారన్నారు. ప్రపంచ దేశాలలో 11వ స్థానంలో ఉన్న దేశ ఆర్థిక వ్యవస్థను 5వ స్థానానికి తీసుకువచ్చిన ఘనత ప్రధాని మోడిదేనన్నారు. ఎంపీ బండి సంజయ్ ని విమర్శించే నైతిక హక్కు మంత్రి పొన్నం ప్రభాకర్ కు లేదని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా పాలనపై దృష్టి పెట్టి ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.

## ఘనంగా డాక్టర్ బాబాసాహెబ్ జయంతి వేడుకలు

**చిన్నకోడూర్, ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి):** మండల పరిధి రామునిపట్ల గ్రామంలో గ్రామపంచాయతీ వద్ద మాజీ సర్పంచ్ జేరిపోతుల శ్రీనివాస్ , దళిత బహుజన ఫ్రంట్ జిల్లా ఉపాధ్యక్షులు పోతరాజు



శంకర్, అంబేద్కర్ సంఘం కట్కూరి గోపాల్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్. పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఆయన అడుగుజాడ లోనే అందరూ నడవాలని అన్నారు. ఆయన సేవలు ఎన్నటికీ మరువలేమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ బొల్లం కుమార్, మాజీ వార్డు సభ్యులుకే. శ్రీనివాస్, అంబేద్కర్ యువజన సంఘం మాజీ అధ్యక్షులు నలువల బాబు,యు ఎన్ ఎస్ ఐ క్రె. మధు, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు రమేష్, శ్రీనివాస్ ,కిషన్, నరేష్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి :** భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా ఆదివారం సిద్దిపేట జిల్లా కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్బంగా ఎమ్మార్పీఎస్ మెదక్ పార్లమెంట్ ఇంచార్జి లింగంపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ భారతదేశంలో భారత రాజ్యాంగం అమలు జరిగి సంవత్సరాలు గడుస్తున్నా



అసమానతలు పూర్తిస్థాయిలో తొలగిపోలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నాము దీనికి ప్రధాన కారణం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలుగా హెచ్చరిస్తూ ప్రజాస్వామిక భారత దేశంలో.. జనాభా దామాషా ప్రకారం రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా, రిజర్వేషన్ల ప్రక్రియ జరగాలని డిమాండ్ చేశారు. కార్యక్రమం లో మల్లిగారి యాదగిరి మాదిగ పరశురాములు మాదిగ సామ్రాట్ ప్రకాష్ మాదిగ మొక్కపల్లి రాజు మాదిగ సంచు రమేష్ తదితరులు పాల్గొన్నారు

## ఆర్డీవో కార్యాలయంలో ఘనంగా అంబేద్కర్ జయంతి

### రెవెన్యూ డివిజనల్ అధికారి రామ్మూర్తి

**హుస్నాబాద్, ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి):** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి పురస్కరించుకొని ఆదివారంపట్టణంలోని లోని అంబేద్కర్ విగ్రహానికి, ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డీఓ రామ్మూర్తి అంబేద్కర్





చిత్రపటానికి పూలమాలలు వేసి అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాజ్యాంగం రచించిన రోజులలోని పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని భారత దేశముకు రాజ్యాంగాన్ని రచించవలసినదిగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను కోరడం జరిగిందని తెలిపారు. తద్వారా అంబేద్కర్ ప్రపంచంలోకెల్లా అతి ప్రధానమైన రాజ్యాంగాన్ని లిఖించి నేటి తరానికి కూడా స్ఫూర్తిదాయకంగా నిలిచారని అన్నారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ తాసిల్దార్ రవీందర్ రెడ్డి, ఆర్డీఓ కార్యాలయం సిబ్బంది, వివిధ కార్యాలయంలో సిబ్బంది పాల్గొన్నారు.

## పంతులు బాగున్నారా

**హరి పంతులును పరామర్శించిన ఎంపీ అభ్యర్థి పి వెంకట్రామరెడ్డి**

**మర్కుక్ ఏప్రిల్ 14(ప్రజాజ్యోతి)** పంతులు బాగున్నారా ఆరోగ్యం



ఎలా ఉంది అని పాములపర్తి కి చెందిన సీనియర్ బీఆర్ఎస్ నాయకులు హరి పంతులును ఎంపీ అభ్యర్థి పి వెంకట్రామరెడ్డి ఆత్మీయంగా పరామర్శించారు..అనారోగ్యంతో బాధ పడుతున్న విషయం తెలుసుకొని ఎమ్మెల్సీ డా వంటేరు యాదవ రెడ్డి తో కలిసి ఆయన స్వ గృహంలో పరామర్శించారు..ఆయన ఆరోగ్య పరిస్థితి ని అడిగి తెలుసుకున్నారు.. వారి వెంట మండల పార్టీ అధ్యక్షుడు మొర్సు కర్ణాకర్ రెడ్డి, ఎంపీపీ పాండు గౌడ్, జడ్పీటీసీ మంగమ్మ రామచంద్రం, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్తాం

### ఫార్మర్ ఫస్ట్ ఫౌండేషన్ చైర్మన్ చక్రధర్ గౌడ్

**సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి :**
డా. బి.ఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆదివారం సిద్దిపేట జిల్లా కేంద్రం లోని ఫార్మర్ ఫస్ట్ ఫౌండేషన్ కార్యాలయం లో అంబేద్కర్ ఫోటో కి పూలమాల వేసి నివాళులు అర్పించిన ఫార్మర్ ఫస్ట్ ఫౌండేషన్ చైర్మన్ చక్రధర్ గౌడ్ ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్తాం అన్నారు.



## అంబేద్కర్ ఆశయ సాధనకై ప్రతి ఒక్కరం కృషి చేద్దాం

### సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గడిపె మల్లేశ్

**హుస్నాబాద్, ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి):** భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధనకై ప్రతి ఒక్కరూ



కృషి చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గడిపె మల్లేశ్ అన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 133 జయంతి సందర్భంగా ఆదివారం హుస్నాబాద్ పట్టణంలోని అనభేరి సింగిరెడ్డి అమరుల భవన్ లో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం గడిపె మల్లేశ్ మాట్లాడుతూ సమాజంలో అత్యున్నత స్థాయికి ఎదగాలంటే చదువు ఒక్కటే ఏకైక మార్గమని ప్రతి ఒక్కరూ చదువు విజ్ఞానంపై దృష్టి పెట్టాలని తెలిపారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ నిమ్నకులంలో జన్మించినప్పటికీ అత్యున్నత చదువులు చదివి ప్రపంచ మేధావిగా ఎదిగారని అన్నారు. ఐక్యరాజ్యసమితి సహితం బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతోత్సవాలు జరుపుతున్నాయంటే ఎంతటి మహానుభావుడు అర్థం చేసుకోవాలని అన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రచించి ఈ దేశంలో ప్రజలందరూ సమానమేనని ఎస్సీ, ఎస్టీ బీసీ మైనారిటీలు పేదల కోసం అనేక హక్కులను కల్పించిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. నేడు దేశంలో బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి భారత రాజ్యాంగం ప్రమాదంలో పడిందని పెట్టుబడిదారులు దేశ సంపదను దోపిడీ చేస్తున్నారని ఎన్ని చట్టాలు వచ్చినా తప్పించుకొని తమకు అనుకూలమైన విధానాలు తీసుకురావడం దుర్మార్గమైన ఆలోచన చేస్తున్నారని తెలిపారు.
నేటికీ ఇంకా అసమానతలు కొనసాగుతున్నాయని అసమానతలు లేని సమాజం కొరకు పోరాడుదామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ కొయ్యడ కొమురయ్య, అయిలేని సంజీవరెడ్డి, భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు గూడ పద్మ, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం హుస్నాబాద్ పట్టణ అధ్యక్షులు కాల్వల ఎల్లయ్య, ఎఐవైఎఫ్ మండల నాయకులు దొంతరవేని రజిత, పెట్టుగడి గణేష్, మహిళా సమాఖ్య నాయకులు దొంతరవేని రాజవ్వ, కొమ్ముల జమున, సత్యవతి, పోన్నాల రేణుకా, నాయకులు బాలరాజు, రవిందర్ తదితరులు పాల్గొన్నారు.

## దేశ భవిష్యత్తుకు రాజ్యాంగం దిక్సూచి

### రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

**హుస్నాబాద్, ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి):** దేశ భవిష్యత్తుకు రాజ్యాంగం దిక్సూచి, మార్గదర్శి లాంటిదని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. రాజ్యాంగ నిర్మాత భారత రత్నా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి పురస్కరించుకొని ఆదివారం పట్టణంలోని చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ఓటు హక్కు ద్వారా ఎన్నికలు జరుపుకోవాలని రాజ్యాంగంలో చేర్చిన వ్యక్తి బాబా సాహెబ్ అంబేద్కర్ అన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రభుత్వాలు మార్చుకునే శక్తితో పాటు వెనుకబడిన వర్గాలకు న్యాయం జరగాలని, పోటి ప్రపంచంలో సమూచిత న్యాయం దక్కాలంటే రిజర్వేషన్ల ప్రక్రియ ఉండాలని ఓటు తో పాటు సమాన న్యాయం ఉండాలని బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం రూపొందించారని తెలిపారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో మొత్తం భారతదేశంలోనే రాజ్యాంగాన్ని రక్షించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రజాస్వామ్యంలో నియంతృత్వనికి పెద్ద పీట వేస్తూ అప్రజా స్వామికంగా వ్యవహరిస్తున్న సందర్భంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడడానికి, ప్రతిపక్షాల గొంతు నొక్కకుండా ఉండడానికి, ప్రతిపక్షాలు ప్రభుత్వాన్ని విమర్శించే ఒక హక్కు ఉండే విధంగా నాడు రాసిన రాజ్యాంగంను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా భారత రాజ్యాంగాన్ని ప్రజాస్వామ్యాన్ని కాపాడడానికి ప్రతినాభుని అఖండ భారత దేశాన్ని కాపాడుకోవడానికి మనవంతు బాధ్యతగా రక్షణకు




కట్టుబడాలన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ సూచించిన మార్గంలో బడుగు బలహీన వర్గాల బిడ్డగా భవిష్యత్తులో రాష్ట్ర మంత్రిగా శాసనసభ్యుడుగా నియోజకవర్గంలో తప్పకుండా నా బాధ్యత నెరవేరుస్తా అన్నారు. ప్రపంచ దేశాల్లో బాబా సాహెబ్ అంబేద్కర్ అనే పేరుందని తెలిపారు.

## తాటి ఈతవనాలను పరిశీలించిన మంత్రి పొన్నం ప్రభాకర్

### ఉపాధి కోల్పోయిన గీత కార్మికులకు అండగా ఉంటాం

### ప్రభుత్వం తరపున సహకారం అందేలా చూస్తా

**హుస్నాబాద్, ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి):** హుస్నాబాద్ శివారు లో ఇటీవల అగ్నిప్రమాదానికి గురైన తాటి ఈత వనాలను రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పరిశీలించారు.



అనంతరం ప్రమాదం జరిగిన ఘటన కారణాలపై గీతా కార్మికులతో మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ఈత, తాటి వనాలు కాలిపోవడంతో ఉపాధి కోల్పోయిన గీతా కార్మికులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అది ప్రమాదవశాత్త లేక కుట్రాపురితమా అని ఎక్సైజ్, పోలీస్ అధికారుల దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. వృత్తిని నమ్ముకుని జీవనం సాగిస్తున్న గీతా కార్మికులకు ఉపాధి కోల్పోయి నష్టం జరిగిందన్నారు. ఎక్సైజ్, పోలీస్, ఫైర్ అధికారులకు రాష్ట్ర వ్యాప్తంగా ఇది ప్రకృతి సంపద ఎక్కడ కూడా అగ్నికి గురి కాకుండా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఇలాంటి అగ్నిప్రమాద ఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.
ఈత, తాటి వనాలు గీతా కార్మికుల ఉపాధికి కి పెట్టుబడి అన్నారు. భవిష్యత్ లో ఈత, తాటి వనాల మొక్కల పెంపకంపై ఎక్సైజ్ అధికారులతో మాట్లాడి వాటికి ఉపాధి హామీ కింద చెట్లు పెట్టే కార్యక్రమం, నీళ్లు పోసే కార్యక్రమం చేపడుతామన్నారు. ఎక్కువగా వృక్ష సంపద పెంచె ప్రయత్నం చేస్తాం అన్నారు. ప్రకృతి ద్వారా లభ్యమయ్యే దీనిని ఎక్కడ కూడా కల్తీ లేకుండా ఇచ్చినట్లయితే అందరికి ఆరోగ్యానికి కూడా మంచిదన్నారు. వృత్తిని కాపాడుకుంటూ వృత్తిలో పుట్టిన బిడ్డగా అగ్ని ప్రమాదానికి సంబంధించి ప్రభుత్వంతో మాట్లాడతానని



కాలిపోయిన చెట్ల గురించి అధికారులతో మాట్లాడి ప్రభుత్వంతొ సహకారం అందెలా చూస్తానని హామీ ఇచ్చారు. మంత్రి పొన్నం ప్రభాకర్ వెంట హుస్నాబాద్ గీత పారిశ్రామిక సహకార సంఘం ( సొసైటీ) అధ్యక్షులు పూదరి వరప్రసాద్ గౌడ్, ఉపాధ్యక్షులు తాళ్లపెల్లి శ్రీనివాస్ గౌడ్, డైరెక్టర్లు పశ్చిమట్ల రాజయ్య గౌడ్, పెరుమాండ్ల నర్సాగౌడ్, తాళ్లపెల్లి మల్లెశం గౌడ్, పూదరి సత్యనారాయణ గౌడ్, ఇల్లందుల తిరుపతి గౌడ్, బోడిగే వెంకటేష్ గౌడ్, పశ్చిమట్ల రాంబాబు గౌడ్, గౌడ సంఘం నాయకులు పచ్చిమట్ల అంజయ్య గౌడ్, తాళ్లపల్లి లక్ష్మణ్ గౌడ్, కోహెడ శ్రీనివాస్ గౌడ్, పాకల సమ్మయ్య గౌడ్ , పూదరి రవి గౌడ్, పూదరి కుమార్ స్వామి గౌడ్ , పచ్చిమట్ల ఎల్లయ్య గౌడ్ , పచ్చిమట్ల శ్రీకాంత్ గౌడ్, మార్క అనిల్ గౌడ్, పచ్చిమట్ల రవీందర్ గౌడ్, పూదరి హరీష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక సేవలో 'ఉగాది జాతీయ పురస్కారం'

### పుష్కరిణి స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు సంఘ్ శ్రీధర్

**హుస్నాబాద్, ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి):** తెలుగు వెలుగు ఉగాది జాతీయ పురస్కారాల ప్రధానోత్సవ



కార్యక్రమంలో భాగంగా శ్రీ త్యాగరాయ గానసభ కళా వెంకట దీక్షితులు కళావేదిక చిక్కడపల్లి హైదరాబాదులో సామాజిక సేవలో ఉగాది జాతీయ పురస్కారం సంఘ శ్రీధర్ కు ప్రధానం చేశారు. జస్టిస్ బెజరం చంద్రకుమార్, హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి మానేపల్లి సుబ్రహ్మణ్యం, పూర్వ ఐఏఎస్ ఆఫీసర్ జాతీయ సచివాలయం న్యూఢిల్లీ డాక్టర్ గౌరీ శంకర్, పూర్వ సభ్యులు రాష్ట్ర ప్రభుత్వ అధికార భాషా సంఘం తెలంగాణ డాక్టర్ దైవజ్ఞ శర్మ, సరస్వతి మాత ఉపాసకులు హైదరాబాద్ డాక్టర్ వంగాల శాంతి కృష్ణ ఆచార్య గిన్నిస్ వరల్డ్ రికార్డ్ గ్రహీత చేతుల మీదుగా ఉగాది జాతీయ పురస్కారం అందుకోవడం జరిగిందని వెల్లడించారు. ఈ సందర్భంగా సంఘ శ్రీధర్ మాట్లాడుతూ అంబేద్కర్ జయంతి రోజు అవార్డు రావడం చాలా సంతోషంగా ఉందని మునుముందు ఇంకా సామాజిక సేవలో ముందుంటానని అన్నారు. తెలుగు వెలుగు స్వచ్ఛంద సంస్థకు ధన్యవాదాలు తెలిపారు.

## గురుకుల పాఠశాలలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**కోహెడ, ఏప్రిల్ 14(ప్రజా జ్యోతి)** మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ కే.వి చలపతి ఆధ్వర్యంలో అంబేద్కర్ 133వ జయంతి పురస్కరించుకొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి



నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. బడుగు, బలహీన వర్గాల కోసం అన్ని రకాల హక్కులను కల్పించిన ఘనత అంబేద్కర్ కు దక్కుతుందని, అంబేద్కర్ జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని అన్నారు.అన్ని వర్గాలకు హక్కులను రాజ్యాంగంలో అంబేద్కర్ పొందుపర్చారన్నారు. రాజ్యాంగ పరిరక్షణే ఆయనకు మనమిచ్చే నిజమైన నివాళి అని అన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న అధ్యాపక బృందం లైబ్రేరియన్ దేవయ్య సార్, సంతోష్ సర్, సువర్ధన్, స్వామి, అశోక్, జయేందర్,హెచ్ఎస్ ఉషా కిరణ్ మరియు విద్యార్థులు పాల్గొని జయంతోత్సవాలను విజయవంతం చేశారు.

## పిడుగుపాటుకు పాడి గేదే మృతి

**కోహెడ, ఏప్రిల్ 14(ప్రజా జ్యోతి)** మండలంలోని గుండారెడ్డి పల్లి గ్రామంలో శనివారం తెల్లవారుజామున ఉరుములు, మెరుపులతో కూడిన వర్షానికి పిడుగు పడి మండల పరిధిలోని గుండారెడ్డి పల్లి గ్రామానికి చెందిన రైతు తుళ్ళ సంతోష్ కి చెందిన పాడి గేదె మృతి చెందింది. గేదె మృతితో రూ.50 వేల రూపాయల నష్టం వాటిల్లిందని బాధిత రైతు తెలిపాడు. రైతు సంతోష్ ప్రభుత్వం ఆదుకోవాని మాజీ సర్పంచ్ అశోక్ రెడ్డి కోరారు.



# కెసిఆర్ దత్తత గ్రామంలో బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లోకి భారీ చేరికలు

### నర్సన్నపేట గ్రామంలో భారీగా కాంగ్రెస్ పార్టీలో చేరిక.
### సాధరంగా కాంగ్రెస్ పార్టీ లోకి ఆహ్వానించిన మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డీ
### మండల్ అధ్యక్షులు కనకయ్య గౌడ్

**మర్కూక్ ఏప్రిల్ 14(ప్రజాజ్యోతి )** మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ దత్తత గ్రామం అయిన నర్సన్నపేట లో బీఆర్ఎస్ నుండి భారీ ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరారు.కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు వూడెం తిరుపతి రెడ్డీ ఆధ్వర్యంలో ఈ చేరికలు పెద్ద ఎత్తున జరిగాయి. డీసీసీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి బీఆర్ఎస్ కార్యకర్తలను పార్టీ లోకి సాధరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి మాట్లాడుతూ ఎంపీ ఎన్నికల్లో ఈ సారి కాంగ్రెస్ పార్టీ విజయకేతనం ఎగరడం ఖాయం అని తెలిపారు.ఇక బీఆర్ఎస్ పార్టీ కేవలం ఫామ్ హౌస్ కె పరిమితం కానుందని జోస్యం చెప్పాడు. నర్సన్నపేట గ్రామాన్ని అభివృద్ధి పథంలో దూసుకెళ్ళేలా శాయాశక్తుల కృషి చేస్తానని ఈ సందర్భంగా గ్రామస్తులకు తెలిపారు. బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లోకి భీమ్ రెడ్డీ,రామ్ రెడ్డి, వుడెం రామ్ రెడ్డి, శివారెడ్డి,పరమేశ్వర్ రెడ్డి వెంకటేష్,గణేష్, రాజిరెడ్డి,ఎల్లారెడ్డి, ప్రభాకర్ రెడ్డి, బిక్షపతి,నర్సింలు,కృష్ణ,లింగం, సుధాకర్ రెడ్డి,ముత్యం రెడ్డి,సాయిబాబా, సాయికుమార్,శ్రావణ్ కుమార్, వెంకటేష్, తిరుపతిలు తదితరులు చేరిన వారిలో ఉన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు



వంటేరు నరేందర్ రెడ్డీ, మర్కుక్ మండల పార్టీ అధ్యక్షులు కనకయ్య గౌడ్,ఉపాధ్యక్షులు యాదగిరి, మరియు గ్రామ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న మండల ప్రజా ప్రతినిదులు

**మర్కుక్ ఏప్రిల్ 14(ప్రజాజ్యోతి )** భారత రాజ్యంగ రూపకర్త, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారత రాజ్యాంగ నిర్మాత, బాబాసాహెబ్ డాక్టర్ బిఆర్.అంబేద్కర్ 133 వ జయంతి సందర్భంగా మర్కుక్ మండలం చేబర్తి గ్రామంలోని అంబేద్కర్, బాబుజగ్జీవన్ రామ్ విగ్రహానికి మండల ప్రజా ప్రతినిధులు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మర్కుక్ ఎంపీపీ పాండుగౌడ్ మాట్లాడుతూ యావత్ భారత దేశం ఆ మహనీయుని సేవలు స్మరించుకుంటూ ఆయన స్ఫూర్తి తో మహనీయుని స్మరించుకుంటూ ముందుకు సాగాలని అన్నారు. అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరు ఆచరించాలని అన్నారు. ఆయన కల్పించిన ఓటు హక్కు విలువలను ప్రభుత్వ అధికారులు ప్రజలకు వివరంగా విన్నపించాలని అన్నారు. భారత రాజ్యాంగం పై దేశ ప్రజలకు అవగాహన కల్పించవలసిన పూర్తి బాధ్యత ప్రభుత్వ అధికారుల ది అని అన్నారు. రాజ్యాంగబద్ధంగా ఉద్యోగాల్లో ఉన్న ప్రతి ఒక్క ఉద్యోగి అంబేద్కర్ జయంతి ఉత్సవాలు జరుపుకోవాలని అన్నారు.అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ఫలితంగా రిజర్వేషన్ ఫలాలు అందరికీ దక్కాయని వారు కొనియాడారు. నేటితరం యువత అంబేద్కర్ లాంటి మహనీయున్ని ఆదర్శంగా తీసుకోవాలని వారు సూచించారు.

ఈ కార్యక్రమంలో జడ్పీటీసి యెంబరి మంగమ్మ రామచంద్రం, వైస్ యంపీపీ మంద బాల్ రెడ్డి, బీఅర్ ఎస్ మండల అధ్యక్షులు కర్ణాకర్ రెడ్డి, వంటిమామిడి మర్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ బబ్బూరి రాందాస్ గౌడ్ మర్కుక్ మండల బీజేపీ



అధ్యక్షుడు సాయిరెడ్డి రాంరెడ్డి, మాజి అధ్యక్షులు రమేష్ గుప్త, గ్రామ మాజీ ఉపసర్పంచ్ గుర్రాల స్వామి తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలకు విరుద్ధంగా గ్యాస్ విక్రయాలు

**రాయపోల్ ఏప్రిల్ 14 ప్రజా జ్యోతి** నిబంధనలకు విరుద్ధంగా గ్యాస్ రీఫీలింగ్ చేస్తూ డొమెస్టిక్ గ్యాస్ సిలిండలను కమర్షియల్ గ్యాస్ సిలిండర్లుగా మారుస్తూ హైదరాబాద్ లోని వివిధ హోటల్లు, రెస్టారెంట్ లకు తరలిస్తూ అక్రమ వ్యాపారానికి పాల్పడుతున్న అభివర్షన్ భారత్ గ్యాస్ గోదాంలో రాయపోల్ మండల కేంద్రంలో చోటుచేసుకుంది. విశ్వసనీయ



సమాచారం మేరకు గత కొద్ది రోజులుగా రాయపోల్ మండల కేంద్రంలో భారత్ గ్యాస్ గోదాంలో అక్రమ వ్యాపారానికి పాల్పడుతు గోదాం యజమానులు 14.2 కిలోలు ఉండే డొమెస్టిక్ సిలిండరల నుంచి 19 కిలోల కమర్షియల్ సిలిండర్లలో నిబంధనలకు విరుద్ధంగా ఎలాంటి అనుమతులు లేకుండానే గ్యాస్ రెఫీలింగ్ చేస్తున్నారు. డొమెస్టిక్ సిలిండరలను వారికి ఉన్న పరిమితిలోనే గ్యాస్ సిలిండర్లను విక్రయించుకోవాలి. కమర్షియల్ సిలిండర్లను ఎలాంటి అనుమతులు లేకుండా హైదరాబాదులో ప్రైవేట్ హోటల్, రెస్టారెంట్లుకు నిబంధనలకు విరుద్ధంగా తరలిస్తూ విక్రయాలు జరిపి అధిక మొత్తంలో డబ్బులు సొమ్ము చేసుకుంటున్నారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు అభి వర్షన్ గ్యాస్ గోదాంలో తనిఖీలు చేపట్టి విచారణ చేపడుతున్నారు.

## కీర్తి శేషులు తాండా మల్లయ్య గౌడ్ జ్ఞాపకార్థం చలివేంద్రం ప్రారంభం

**మర్కూక్ ఏప్రిల్ 14(ప్రజాజ్యోతి )** సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం పాములపర్తి గ్రామంలో ఆదివారం సామాజిక కార్యకర్త తండా బాలకృష్ణ





గౌడ్ జన్మదినం పురస్కరించుకొని బాలకృష్ణ గౌడ్ మాతృమూర్తి తండా బుచ్చమ్మ తో కలిసి ఏర్పాటు చేసిన చలివేంద్రం ఎంపీపీ పాండు గౌడ్ , జెడ్పీటీసీ మంగమ్మ రామచంద్రం వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డి,తాజా మాజీ సర్పంచ్ తిరుమల రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అద్యక్షుడు కనకయ్య గౌడ్ చేతుల మీదుగా ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలకృష్ణ గౌడ్ సమాజ సేవలో తనవంతు పాత్ర పోషిస్తూ వారి జన్మదినం సందర్భంగా బాలకృష్ణ తండ్రి తాండ మల్లయ్య గౌడ్ జ్ఞాపకార్థం చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయం అని అన్నారు అలాగే బాలకృష్ణ గౌడ్ మాట్లాడుతూ సేవ చేయడం లో తృప్తి ఉంటుందని నా జన్మదినం సందర్భంగా మా తండ్రి కీర్తి శేషులు మల్లయ్య జ్ఞాపకార్థం చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో తండా బాలకృష్ణ గౌడ్ కుటుంబ సభ్యులు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి పార్టీ నూతన మండల ఉపాధ్యక్షులుగా సుంచనకోట నరేష్ గౌడ్

## మండల ఎస్సీ మహిళా మోర్చా అధ్యక్షురాలుగా పంగ సాయమ్మ ఎన్నిక

## రాయపోల్ మండల బిజెపి పార్టీ మండల అధ్యక్షులు రాజు గారి రాజా గౌడ్

**రాయపోల్ ఏప్రిల్ 14 ప్రజా జ్యోతి**

బిజెపి పార్టీ నూతన మండల ఉపాధ్యక్షులుగా కొత్తపల్లి గ్రామానికి చెందిన చుంచునకోట నరేష్ గౌడ్, ఎస్సీ మహిళా మోర్చా మండల అధ్యక్షులుగా పంగ సాయమ్మ లను నియమిస్తున్నట్లు బిజెపి మండల అధ్యక్షులు రాజాగారి రాజా గౌడ్ పేర్కొన్నారు. ఆదివారం రాయపోల్ మడల కేంద్రంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించి వారికి నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీజేపీ పార్టీలో కష్టపడి పని చేసిన కార్యకర్తలకు గుర్తింపు ఉంటుందని, ప్రతి కార్యకర్త నిస్వార్థంగా పనిచేయాలన్నారు. నరేష్ గౌడ్ పార్టీ బలోపేతం కోసం కష్టపడి పని చేస్తాడని అతని సేవలు మరింత అవసరమని రాయపోల్ మండల ఉపాధ్యక్షులుగా నియమించడం జరిగిందన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో మెదక్ నియోజకవర్గం నుంచి బిజెపి పార్టీ ఎంపీ అభ్యర్థిగా మాధవనేని రఘునందన్ రావు పోటీ చేయడం జరుగుతుందని మెదక్ నియోజకవర్గంను గెలిచి నరేంద్ర మోడీకి బహుమతిగా ఇవ్వడానికి బిజెపి కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా పని చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం నరేష్ గౌడ్ మాట్లాడుతూ రాయపోల్ మండల ఉపాధ్యక్షులుగా ఎంపిక చేసినందుకు మాజీ ఎమ్మెల్యే రఘునందన్ రావుకి, బిజెపి మండల అధ్యక్షులు రాజా గౌడ్,



ఎన్నికకు సహకరించిన ఇతర నాయకులందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. నాకు ఇచ్చిన బాధ్యతను నెరవేరుస్తూ పార్టీ కోసం ఎల్లవేళలా అందుబాటులో ఉండి పనిచేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు నీలా స్వామి, కృష్ణ గౌడ్, ప్రభాకర్ రెడ్డి, రాజు గౌడ్,వెంకట్ గౌడ్,సుఖేందర్ రెడ్డి, ఆర్మీ చంద్రం,శ్రీను, మాజీ సర్పంచ్ స్వామి, శ్యామ్, కనకయ్య, ,షాదుల్,మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# భిన్నత్వంలో ఏకత్వంలా.., మన దేశం నిలబడిందంటే అది మన రాజ్యాంగం గొప్పతనం.

## -ఎంపీపీ కొక్కుల కీర్తిసురేష్ -డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించిన ఉత్సవ కమిటీ

**కోహెడ, ఏప్రిల్ 14(ప్రజా జ్యోతి)**

భిన్నత్వంలో ఏకత్వంలా.., మన దేశం నిలబడిందంటే అది



మన రాజ్యాంగం గొప్పతనం అని ఎంపీపీ కొక్కుల కీర్తిసురేష్ అన్నారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆదివారం కోహెడ మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఉత్సవ కమిటీ చైర్మన్ రాగుల శ్రీనివాస్ అధ్యక్షతన అంబేద్కర్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మండలంలోని పలువురు ముఖ్య నేతలు హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ చైర్మన్ రాగుల శ్రీనివాస్ మాట్లాడుతూ.. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడిన గొప్ప మనిషి అంబేద్కర్ అని కొనియాడారు. ముఖ్యఅతిథిలుగా హాజరైన ఎంపీపీ కొక్కుల కీర్తి సురేష్,టిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి కర్ర శ్రీహరి, ఫ్యాక్స్ చైర్మన్ పేర్యాల దేవేందర్ రావు మాట్లాడుతూ..ఊరూరా అంబేద్కర్ విగ్రహం.. ప్రతి హృదయంలో ఆయన స్థానం పదిలం. ఆయన రచించిన రాజ్యాంగం ద్వారానే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా పురుడు పోసుకున్నది. కులం పునాదుల మీద ఒక నీతిని, జాతిని నిర్మించలేమని కుండబద్దలు కొట్టిన మహనీయుడు. అస్పృశ్యత, అంటరానితనం, అమానవీయ ఘటనలపై ఆయన చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుంది. నోరులేని మేకలనే బలిస్తారని, సింహాలను కాదని.. అందుకే ప్రతి ఒక్కరూ సింహం మాదిరిగా బతుకాలన్నారంటే సమాజాన్ని ఆయన ఎంత సునిశితంగా పరిశీలించారో అర్థమవుతుంది. అభివృద్ధి అంటే అద్దాల మేడలు, రంగుల గోడలు కాదని, పౌరుల నైతికాభివృద్ధే నిజమైన దేశాభివృద్ధి అని ఆయన ఘంటాపథంగా చెప్పారు. నీ కోసం జీవిస్తే నీలోనే జీవిస్తావు.. జనం కోసం జీవిస్తే జాతి హృదయంలో నిలిచిపోతావని గొప్పగా చెప్పారు. మీ బానిసత్వాన్ని మీరు పోగొట్టుకోవాలని.. దేవుడు, మహానుభావుల మీద ఆధార పడవద్దని సొంతకాళ్ల మీద నిలబడి పోరాడాలనే ప్రతి మనిషిలో ధైర్యాన్ని నింపాడు. ఇలా చెప్పుకుంటూ పోతే అంబేద్కర్ గురించి ఎంత చెప్పినా తక్కువే. భారతదేశమే కాకుండా ఈ ప్రపంచంపై ప్రభావం చూపిన అతిగొప్ప మంది వ్యక్తుల్లో అగ్రగణ్యులు అంబేద్కర్. ఉన్నత చదువు కొందరికే పరిమితమైన రోజుల్లో.. అంటరానితనం, అస్పృశ్యత, అనాగరికం రాజ్యమేలుతున్న రోజుల్లో ఆయన అవమానాలను దాటుకొని చదివారు. ఉన్నత చదువులు చదివారు. లెక్కలేనన్ని డిగ్రీలు సాధించారు. అపార జ్ఞానాన్ని సంపాదించారు. మహా మేధావిగా ఈ ప్రపంచంలో పేరుగాంచినన్నారు. ఎంపీటీసీ ఖమ్మం స్వరూపవెంకటేశం,మంద రాజయ్య,మాజీ జడ్పిటిసి రాజమౌళి, వేల్పుల జాన్,వేల్పుల లక్ష్మీనారాయణ, గూడ స్వామి, వేల్పుల నారాయణ,మహేష్ బాబు, ర్యాగటి బాబు,









పొన్నాల లక్ష్మణ్, వేల్పుల వెంకటస్వామి, గవ్వ వంశిధర్ రెడ్డి,బందెల బాలకిషన్,తలారి నరసయ్య,బందేల పొన్నాల కవిత,గాలిపల్లి బాబు, వివిధ పార్టీలా రాజకీయ నాయకులు, ప్రజలు హాజరై ఘనంగా నివాళులర్పించారు.

# ఈ-చలాన్ల పేరిట సైబర్ మోసం

రోజుకో కొత్త మోసానికి తెరతీస్తున్నారు సైబర్ నేర గాళ్లు. ప్రజల్లో అవగాహన పెరిగిన మోసాలు కాకుండా సైబర్ నేరగాళ్లు ఎప్పటికప్పుడు సరికొత్త పంథాలో వల వేస్తున్నారు. తాజాగా వాహన దారులను ఈ-చలాన్ల పేరిట నకిలీ ఎస్ఎంఎస్‌లు పంపుతూ మోసాలకు పాల్పడుతున్నట్లు సైబర్ భద్రత నిపుణు లు తెలిపారు. పోలీసుల నుంచే వచ్చినట్లుగా అనిపించే నకిలీ వెబ్‌సైట్ లింకులను పంపుతున్నారు. వాటిపై క్లిక్ చేసిన తర్వాత ఆన్‌లైన్ పేమెంట్ పేరిట బ్యాంకు ఖాతా, వ్యక్తిగత వివరాలు సేకరించి అందినకాడికి సొమ్ము కొల్లగొడుతున్నారు. తాజాగా ముంబైలో ఈ తరహా కేసు ఒకటి నమోదైనట్లు సైబర్ నిపుణులు చెబుతున్నారు. ముంబైలోని పెద్దార్‌రోడ్ ప్రాంతానికి చెందిన ఓ వాహనదారుడికి ఇలా నకిలీ మెసేజ్ పంపి పలు దఫాల్లో



రూ.3 లక్షలు కొట్టేసినట్లు వెల్లడించారు. 'వాహన్‌పరివాహన్. ఏపీకే )అనే మొబైల్ యాప్ పేరిట ఈ లింక్ పంపినట్లు తెలిపారు. ఈ-చలాన్ చెల్లించాలంటే ఈ యాప్ ను డౌన్‌లోడ్ చేసుకోవాలంటూ సాధారణ మెసేజ్‌ల తోపాటు వాట్సాప్ సందేశాలను వారు పంపుతున్నట్లు తెలిపారు. ఇలాంటి సరికొత్త సైబర్ మోసాలపై ఎప్పటిక ప్పుడు అవగాహన కలిగి ఉండటంతోపాటు అప్రమత్తంగాను ఉండాలని సైబర్ నిపుణులు సూచిస్తున్నారు.